RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

తెలంగాణ తల్లి

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి : 17 సంచిక : 99 శుక్రవారం , జూలై 25 , 2025 , పేజీలు -20 వెల : 5/-



## దేశానికి దిశ చూపేలా తెలంగాణ
# కులగణన

- రాహుల్ హామీ మేరకు పకడ్బందీగ సర్వే
- రాహుల్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కుటగణనకు సర్కార్ నిర్ణయం
- బిసికోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం
- మీరు పార్లమెంట్‌లో జంతర్‌మంతర్ వద్దమా పోరాటం
- తెలంగాణ కులగణనపై సిఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మోడీ ఒరిజినలో బీసి కాదు...కన్వర్టెడ్ అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రక టించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితో నేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కుల గణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. మిగతా 2లో...

## ఇందిరమ్మ ఇంటి కలలు
# నిజం అవుతున్నాయి

- వాడవాడలో. గ్రామ గ్రామాన సంబరాలు ప్రజల ముఖాల్లో చిరునవ్వులు



తెలంగాణ ప్రజల కలలకి రూపమిస్తూ పేదలకు గృహహక్కులు ఇచ్చే పునాది పల్లెల దాకా గట్టిగా వినిపిస్తోంది. వివరాలు 2లో

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా
# తెలంగాణ

- దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా
- ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్నప్రభుత్వం
- ఈ లక్ష్యసాధనలో పెట్టుబడులు పెట్టండి
- ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లో

ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో మిగతా 2లో...

## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య
# ఒప్పందం



- ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రుల సంతకాలు
- బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కిస్తుందన్న మోడీ

**లండన్,తెలంగాణ పత్రిక :** భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్ప ందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. భార త ప్రధాని నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరు దేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా. ఒప్పందం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో విజన్-2035 లక్ష్యంగా మిగతా 2లో...

## కులగణన సర్వే నిర్వహించడం
# అంత తేలిక కాదు



- తెలంగాణలో రేవంత్ అంచనాలకు మించి రాణించారు
- సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** కులగణన సర్వే నిర్వహించడం అంత తేలిక కాదని తెలంగాణలో రేవంత్ రెడ్డి విజయవంతంగా కులగణన చేపట్టారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు అంచనాలకు మించి రాణించారని ప్రశంసించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై ఢిల్లీలో ప్రజెంటేషన్ నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుటుంబ సర్వేపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ మిగతా 2లో...

## తెలంగాణ భవన్‌లో
# కేక్ కట్ చేసిన కెటిఆర్



- కెటిఆర్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు
- ఎక్స్ వేదికగా రేవంత్, కవితల విషెస్

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** బిఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈమేరకు తెలంగాణ సీఎంవో అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు. అలాగే కేటీఆర్‌కు మిగతా 2లో...

## పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

బీహార్‌లోని ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ఎస్ఐఆర్ పై చర్చను నిర్వహించాలని ప్రతిపక్షాలు గత నాలుగు రోజులుగా డిమాండ్ వివరాలు 2లో

## బిసి ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటే దేశవ్యాప్త ఉద్యమం

- రాహుల్‌కు విషయాలన్నీ వివరించామం
: మహేశ్ కుమార్ గౌడ్ వివరాలు 2లో



## ప్రజాప్రతినిధుల కోర్టుకు సీతక్క హాజరు

- గతంలో ధర్నా చేసిన సందర్భంగా కేసు నమోదు

2లో

## ఆ ఒక్క పథకంతో విప్లవాత్మకమార్పు

- మహాలక్ష్మిపై సిఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్



## భారత టెక్కీలను
# దూరం పెట్టండి



- అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి
- గూటుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన

**వాషింగ్టన్,తెలంగాణ పత్రిక :** గూగుల్, మైక్రో సాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫ్యాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు- చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు- తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు-బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి మిగతా 2లో...

## ఫోన్ ట్యాపింగ్
# చేసిందే మీరు

- తప్పులను కప్పిపుచుకునేందుకు సిఎంపై నిందలా
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ఆది శ్రీనివాస్



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి నేతలు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని.. ఆ అవసరం తమ నాయకుడు, సీఎం రేవంత్‌రెడ్డికి లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బిఆర్ఎస్ తాము చేసిన పనులు ఇతరులు చేస్తారని భ్రమిస్తున్నారని మండిపడ్డారు. మిగతా 2లో...

## రాష్ట్రవ్యాప్తంగా
# భారీ వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు
- ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సిఎం రేవంత్ సమీక్ష



వివరాలు 2లో



## తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం
# 2.0 ఉద్యమం

- దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే
- రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు
- రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం
- ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లి కార్జున ఖర్గే

తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. వివరాలు 2లో

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



(మొదటి పేజీ తరువాయి)

# కులగణన సర్వే నిర్వహించడం

గాంధీ పాల్గొన్నారు. ఒబిసి రిజర్వేషన్ల వ్యవహారం, రాష్ట్రం ఆమోదించి పంపించిన బిల్లుపై ఈ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆఫీసు రూముల్లో కూర్చొని కులగణన చేస్తే మంచి ఫలితాలు రావు. తెలంగాణ కులగణనలో దాదాపు 56 ప్రశ్నలు అడిగారు. దేశంలో నిర్వహించే కులగణనకు ఇది మార్గదర్శిగా నిలుస్తుంది. సరైన డేటా చేతిలో ఉంటేనే ఏదైనా చేయగలం. ఇప్పుడు తెలంగాణ చేతిలో సరైన డేటా ఉంది. వీధిస్థాయి వరకూ డేటా ఇప్పుడు సిద్ధంగా ఉంది. ఇండియాలో తెలంగాణకు ఉన్న స్థాయిలో డేటా మరే రాష్ట్రంలోనూ లేదు. ధనం, భూమి ఎవరి చేతుల్లో ఉన్నాయో తెలిపే డేటా తెలంగాణలో ఉంది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయాల్సిన అవసరం ఉంది. అది పూర్తిగా బిజెపి భావజాలం. కులగణనను సరైన రీతిలో బిజెపి సర్కారు చేయదు. దేశ అసలైన వాస్తవ చిత్రాన్ని బహిర్గతం చేయడానికి బిజెపి ఇష్టపడదని రాహుల్ అన్నారు. సమాజాన్ని వేగంగా డెవలప్ చేసే శక్తి ఒక్క విద్యకే ఉందన్నారు రాహుల్ గాంధీ. దేశానికి ఇంగ్లీషు విద్య ఇప్పుడుచాలా అవసరం.. దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లీషులో చదవాల్సిన టైం వచ్చిందన్నారు. ఇంగ్లీషు తోపాటు ప్రాంతీయ భాషలు కూడా ముఖ్యమే అన్నారు రాహుల్ గాంధీ. బీజేపీ నేతలు ఇంగ్లీషు వద్దంటున్నారు.. వారి పిల్లలు ఏం మీడియంలో చదువుతున్నారో నిలదీయాలన్నారు రాహుల్ గాంధీ. వెనకబడిన వర్గాల పిల్లలు ఇంగ్లీషు చదవకూడదా అని ప్రశ్నించారు రాహుల్ గాంధీ. తెలంగాణలో కులగణన చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు. దేశంలో సామాజిక న్యాయానికి ఇదో మైలురాయి అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిన అవసరం ఉంది.. కుల గణన నిర్వహణకు ఓ మార్గదర్శకం అన్నారు. కులగణన సక్సెస్ లో నిపుణుల కమిటీ- పాత్ర అద్భుతం అన్నారు. సరైన డేటా మన చేతిలో ఉంటే ఏదైనా చేయగలం.. ఇప్పుడు తెలంగాణ చేతిలో సంపూర్ణమైన డేటా ఉంది..తెలంగాణ అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందన్నారు రాహుల్. కులగణన నిర్వహించడం బీజేపీ సర్కర్ ఇష్టపడదు.. దేశ ముఖచిత్రాన్ని ప్రదర్శించేందుకు బీజేపీ ఇష్టపడదన్నారు.

## భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

సాగుతున్నాం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ- వంటి అంశాల్లో కలిసి సాగు తాం. బ్రిటన్, భారత్ భాగస్వామ్యం కొత్త పుంత లు తొక్కనుంది. ఆరు బ్రిటన్ యూనివర్సిటీ-లు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు- చేస్తున్నాయి. పహల్గాం ఘటనను ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు. ఉగ్రవాదం విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశమే లేదు.ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠిన ంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రప ంచదేశాల మధ్య శాంతి నెలకొల్పే విషయంలో భారత్-బ్రిటన్‌లు కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణవాదానికి కాలం కాదు.. ఇది శాం తికి సమయం. అహ్మదాబాద్ విమాన దుర్ఘటన మృతుల్లో బ్రిటన్‌లోని ఎన్నారైలు ఉన్నారు. మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఎన్నారైలు భారత సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్నారు. క్రికెట్ అంటే ఓ ఆట కాదు... ఆదో పాషన్. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దీర్ఘకాల భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు. స్టార్మర్ భారత్‌కు రావాలని ఆహ్వానిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఇదిలావుంటే బ్రిటన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఎఫ్‌టీ-ఏపై సంతకాల అనంతరం ఇరుదేశాల నేతల ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆసక్తికర పరిణామం చోటు-చేసుకుంది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆంగ్లంలో ప్రసంగిస్తుండగా.. దాన్ని అనువదిస్తున్న హిందీ ట్రాన్స్‌లేటర్ కాస్త ఇబ్బంది పడ్డారు. దీన్ని గుర్తించిన ప్రధాని మోదీ.. ఇబ్బంది పడకండి. అక్కడక్కడ ఇంగ్లీష్ పదాలను ఉపయోగించొచ్చు. దాని గురించి చింతించకండి అని పేర్కొన్నారు. జరిగిన దానికి అనువాదకురాలు క్షమాపణలు చెప్పగా.. పర్లేదరటూ పరిస్థితిని చక్కదిద్దారు. ఇదంతా గమనించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్ చిరునవ్వులు చిందించారు. 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం' పేరుతో చేసుకున్న ఒప్పందంపై ఇరుదేశాల వాణిజ్యశాఖ మంత్రులు సంతకాలు చేశారు. దీని ద్వారా భారత్- బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతోపాటు- ఇరుదేశాల మధ్య ఏటా 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా.

## పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

**న్యూఢిల్లీ,జూలై24:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నాలుగో రోజుకి చేరుకున్నారు. బీహార్‌లోని ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ఎస్‌ఐఆర్ పై చర్చను నిర్వహించాలని ప్రతిపక్షాలు గత నాలుగు రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ప్లకార్డులు ప్రదర్శించంతో పాటు- వెల్‌లోకి దూసుకువెళ్లి నినాదాలు చేపట్టారు. దీంతో స్పీకర్ ఓంబిర్లా సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. రాజ్యసభ సైతం మధ్యాహ్నానికి వాయిదా పడింది. దీంతో వరుసగా నాలుగో రోజు కూడా ఎలాంటి కార్యక్రమాలు సాగలేదు.

## భారత టెక్కీలను దూరం పెట్టండి

ఉద్యోగులను నియమిం చుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మిం చడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయా యని అన్నారు. తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయినట్టేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొద టి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి, జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం వరకు రాడికల్ గ్లోబలి జాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ఎ÷-లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్రదేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు.

## కెటిఆర్‌కు సిఎం జన్మదిన శుభాకాంక్షలు

ఆయన చెల్లెలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు. 'అన్నయ్య.. కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇదిలా వుంటే కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కలిశారు.

## ఫోన్ ట్యాపింగ్ చేసిందే మీరు

తమ హయాంలో చేసిన ఫోన్ ట్యాపింగ్‌పై సమాధానం చెప్పాలన్నారు. వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కొత్త డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. సిఎం రేవంత్ సమర్థుడని చెప్పారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజాస్వామ్యం ఉన్న పార్టీ మాది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వం. మా మంచి పాలనను ఓర్వలేక విష ప్రచారం చేస్తున్నారు. ప్రతిపక్ష పాత్ర కూడా కేసీఆర్ సరిగా నిర్వహించలేక పోతున్నారు. ఇప్పటికే భారాసకు ప్రజలు బుద్ధి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే జరుగుతుంది. ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతూ విమర్శించడం సరికాదు. మీలా ట్యాపింగ్‌తో రాజకీయాలు చేయాల్సిన అవసరం మా ముఖ్యమంత్రికి లేదు. మాకు మా నాయకుల మీద నమ్మకం, విశ్వాసం ఉంది. గత ప్రభుత్వంలో భార్యాభర్తలు, సినీతారలు, జడ్జిలు మాట్లాడిన కాల్స్ ట్యాప్ చేశారని ఆది శ్రీనివాస్ అన్నారు. ఇవన్నీ త్వరలోనే బట్టబయలు అవుతాయన్నారు. వీటికి సమాధానం చెప్పాలన్నారు.

## దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా
ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు. తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు. కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకుముందు తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా
విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు- వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటి కలలు నిజం అవుతున్నాయి

### వాడవాడలో. గ్రామ గ్రామాన సంబరాలు
### ప్రజల ముఖాల్లో చిరునవ్వులు

**తెలంగాణ పత్రిక హైదరాబాద్, జూలై 23:** తెలంగాణ ప్రజల కలలకి రూపమిస్తూ పేదలకు గృహహక్కులు ఇచ్చే పునాది పల్లెల దాకా గట్టిగా వినిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ు ఈసారి కేవలం లెక్కలకే కాదులక్షల హృదయాలకు తాకేలా మారింది.వాడవాడలో, తాటిపాకల నుంచి తుంగతుర్తి దాకాఇంటింటా ఆనంద సందడి
కొన్ని దశాబ్దాలుగా ఇల్లు కలగానే మిగిలిపోయిన గిరిజనులకు, పట్టణ పేదలకు ఇప్పుడు జీవన గౌరవం లభిస్తోంది.ఇది కేవలం ఓ ఇల్లు కాదు... మా పిల్లల భవిష్యత్తుకు బలమైన భద్రత" అని



చెబుతున్నారు లబ్ధిదారులు.ఇప్పటి వరకూ చేసిన ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాని పనికాంగ్రెస్ చేసింది!" అనే అభిప్రాయం ప్రజల నుంచి వెల్లువెత్తుతోంది.ప్రజా పాలనకు నిక్షిప్తం ఇందిరమ్మ పథకంఈ పథకం కేవలం గృహనిర్మాణ పథకం కాదు ఇది నవ తెలంగాణ నిర్మాణానికి పునాది రాయి.అధికారంలోకి వచ్చి 18 నెలల్లోనే ఇన్నాళ్ళు వేచి చూసిన లక్షల మందికి భరోసా ఇచ్చిన ఈ పాలన ప్రజల అవసరాలకే ప్రతిబింబం.ఇది సంక్షేమ పథకం కాదు సమాజ శ్రమకు ప్రశంసాపురస్కారం!ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన కాంగ్రెస్ పాలన, ఇకనైనా మిగతా రాష్ట్రాలకు కూడా మార్గదర్శిగా నిలుస్తుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇందిరమ్మ పథకం ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతుంటే... తెలంగాణలో ప్రజాస్వామ్యం మరోసారి గెలిచిందన్న భావన ప్రజల్లో పుట్టిస్తోంది.

## ప్రజాప్రతినిధుల కోర్టుకు సీతక్క హాజరు

### గతంలో ధర్నా చేసిన సందర్భంగా కేసు నమోదు



**హైదరాబాద్,జూలై24(ఆర్ఎన్ఎ):** మంత్రి సీతక్క నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజర య్యారు. కొవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలంటూ 2021లో ఇందిరా పార్క్ వద్ద సీతక్క దీక్ష చేపట్టారు. దీంతో అప్పటి ప్రభుత్వం సీతక్కతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌పైనా కేసు నమోదు చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా ఆమె ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. తదుపరి విచారణను న్యాయస్థానం ఆగస్టు 13కి వాయిదా వేసింది. గత విచారణలో హాజరుకాలేక పోవడంతో మంత్రి సీతక్క గురువారం కోర్టుకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రెండు షూరిటీలు ఒక్కొక్కటి రూ.10,000 చొప్పున సమర్పించారు. దీంతో కోర్టు ఎన్‌బిడబ్ల్యూను రీకాల్ చేసింది. 2021లో కరోనా మహమ్మారి తీవ్ర స్థాయిలో విస్తరించిన సమయంలో పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యశ్రీలో కరోనా చికిత్సను కలపాలని డిమాండ్ చేస్తూ సీతక్క నాయకత్వంలో నిరసన కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. అయితే, ఈ నిరసనపై ప్రభుత్వం కరోనా వ్యాప్తికి కారణమయ్యారనే ఆరోపణలతో కేసు నమోదు చేసింది. కోర్టులో హాజరైన అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. కరోనా పీక్స్ -టైమ్‌లో పేదల్ని కాపాడాలని, ఆరోగ్యశ్రీలో చికిత్స కలపాలని డిమాండ్ చేశాం. కానీ, అదే కారణంగా మాపై తిరిగి కేసులు పెట్టారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో లక్షల్లో బిల్లులు వసూలు చేసినా, బడుగుల ప్రజలు ప్రాణాలతో పోరాడినా ప్రభుత్వం స్పందించలేదు. ఇక మేము మాట్లాడితే మాత్రం ఆరోపణలు, కేసులు. ఇది బాధాకరం అని అన్నారు. న్యాయవ్యవస్థపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. కోర్టు తీర్పులను గౌరవిస్తాం అంటూ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు ఆగస్ట్ 13కు వాయిదా వేసింది.

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

### అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు - ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సిఎం రేవంత్ సమీక్ష

**న్యూఢిల్లీ,జూలై24:** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్య మంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. దిల్లీ నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు- ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెర్వులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు.

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను శ్రీధర్ బాబు కోరారు. గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్' సమ్మిట్‌లోమాట్లాడారు. అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024-25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు-(7.6శాతం) కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది అందుకే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 టిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని శ్రీధర్‌బాబు అన్నారు.రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్-జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ - 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికా భివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ-.. ఫిన్టెక్, క్లైమేట్‌టె-క్, స్మార్ట్ మొబిలిటీ- ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది.

## ఆ ఒక్క పథకంతో విప్లవాత్మకమార్పు

### మహాలక్ష్మిపై సిఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్

**హైదరాబాద్,జూలై24:** ఒక సంక్షేమ పథకం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచిందని పేర్కొన్నారు. ఒక్క పథకం వల్ల ఆర్టీసీ సంస్థ అప్పుల నుంచి గట్టెక్కిందని తెలిపారు. 200 కోట్ల జీరో టికెట్లతో సరికొత్త రికార్డుకు చేరుకుందని వివరించారు. ఆర్టీసీకి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ యాజమాన్యానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు. ఈ ఒక్క పథకం వల్ల ఆర్టీసీలో ఆడబిడ్డల ఆక్యుపెన్సీ 35 నుంచి 60 శాతానికి పెరిగింది. ప్రజాపాలన ప్రారంభమయ్యే నాటికి ..ఇక ఆర్టీసీ కథ కంచికే అన్నట్లు-గా పరిస్థితి ఉండేది. పేదవాడి ప్రగతి రథ చక్రం ఇక చరిత్ర పుటల్లోకి జారి పోతుందనే విధంగా ఉండేది. అక్కడ నుంచి మొదలైన ప్రయాణం నేడు 200 కోట్ల జీరో టికెట్లతో ఆడబిడ్డలకు సాయం చేసిందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## బిసి ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటే దేశవ్యాప్త ఉద్యమం

### రాహుల్‌కు విషయాలన్నీ వివరించామం: మహేశ్ కుమార్ గౌడ్

**న్యూఢిల్లీ,జూలై24:** బీసీ బిల్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సి అనివార్యతను కాంగ్రెస్ పెద్దలకు సీఎం రేవంత్ బృందం వివరించింది. ఈ సందర్భంగా ముఖ్యంగా కులగణన తీరుతెన్నులపై రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. ఏయే కులాలు ఎంత శాతం ఉన్నాయో అడిగారు. ఎస్సీ, ఎస్టీ జనాభా ఎంత ఉందో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కులగణన విధానంపై పూర్తిగా సమాచారం తీసుకున్నారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన బీసీ బిల్లు ఆర్డినెన్స్ ను కేంద్రం ఒప్పుకోకపోతే దేశ వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బీసీ బిల్లుపై బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని అన్నారు. అసెంబ్లీలో ఓటేసిన బీజేపీ.. ఇప్పుడు మెలిక పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రాంచందర్ రావు స్టేట్ మెంట్.. బీసీలకు వ్యతిరేకం అని చెప్పకనే చెబుతోందని అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ కూడా బీసీలకు అన్యాం చేసిందని అన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

**దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే**
**రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు**
**రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం**
**రాహుల్, ఖర్గేలతో సిఎం రేవంత, భట్టి తదితరుల భేటీ**
**ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లి కార్జున ఖర్గే**

**న్యూఢిల్లీ,జూలై24:** తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడిం చారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ఖర్గే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్



గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా... కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొన సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని... కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. దశాబ్దాలుగా అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు. దేశ జనాభాలో మెజారిటీ-గా ఉన్నా.. కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యా సంస్థల్లో వివక్ష కొనసాగుతోందన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లోనూ అన్యాయం జరుగుతోందన్నారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
Epaper.Telanganapatrika.in
శుక్రవారం,
జూలై 25, 2025
కరీంనగర్



# సంగారెడ్డి డిప్యూటీ తహసిల్దార్ గా విజయ్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు



తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 24: సంగారెడ్డి డిప్యూటీ తహసిల్దార్ గా విజయ్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు.. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన డిప్యూటీ తహసిల్దార్ నరేష్ రాయికోడ్ కు బదిలీ అయ్యారు

## శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి శాస్త్రోక్తంగా రుద్రాభిషేకం



వేములవాడ జూలై 24 తెలంగాణ దినపత్రిక :మాస శివరాత్రి సందర్భంగా బుధవారం రాత్రి శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతల ఆరాధన వంటి పూజా కార్యక్రమాలు అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేయడంతో, ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడిన దృశ్యం కనిపించింది. శివనామస్మరణతో మారుమోగిన ఆలయం, ఆధ్యాత్మికతతో నిండి భక్తులను మంత్ర ముగ్ధులను చేసింది. కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈవో రాధా బాయి పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి, ప్రతినిధి జూలై 24 ( తెలంగాణ పత్రిక ) :సీజనల్ వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షపెద్దపల్లి పట్టణంలో ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆయుష్ ఆసుపత్రిని పరిశీలించి,నూతనంగా నిర్మాణం జరుగుతున్న 100 పడకల ఆసుపత్రి పనులు ,నిర్మాణం పూర్తి చేసుకున్న తాత్కాలిక క్యాజువాలిటి ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఆసుపత్రి వెనుక ఉన్న చిన్న సందు విస్తరించి అక్కడి నుంచి పేషెంట్ తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలన్నారు. ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్,నర్సింగ్ సూపర్డెంట్ జమున సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన

- లక్ష్మీదేవి పెల్లి మండల అధ్యక్షులు. కొట్టి వెంకటేశ్వరరావు
- యువజన నాయకులు, తరాల మహేష్ యాదవ్



కొత్తగూడెం ఆర్ సి జూలై 24 (తెలంగాణ పత్రిక ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. టిఆర్ఎస్ మండల కార్యాలయంలో. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు. వర్కింగ్ ప్రెసిడెంట్. కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన పురస్కరించుకొని. కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుకున్న. లక్ష్మీదేవి పల్లి కార్యకర్తలు మండల నాయకులు. పాల్గొని. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో. టిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పెల్లి మండల అధ్యక్షులు. కొట్టి వెంకటేశ్వరరావు. యువజన నాయకులు తరాల మహేష్ యాదవ్. మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా. తదితరులు పాల్గొన్నారు.ం

# ఘనంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు





సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జులై 24 :సారంగాపూర్ మండలం కేంద్రంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయం లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కటింగ్ తో శుభాకాంక్షలు తెలియజేసిన సారంగాపూర్ మండలం నాయకులు మండల అధ్యక్షుడు తేలు రాజు మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి సీనియర్ నాయకులు సత్యంరావు గంగాధర్ భాస్కర్ నరేష్ జగన్ లింగారెడ్డి వెంకటేష్ మధుకర్ రావు యూత్ అధ్యక్షులు మదన్ వేణు లైశెట్టి పాల్గొన్నారు..

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



తెలంగాణ పత్రిక రేగోడు జులై 24) మండల : కేంద్రం మైన రేగోడులో గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను రేగోడు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకె రమేష్, బిఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు మోయిజుద్దీన్, నాయకులు గోపాలకృష్ణ, వినోద్ కుమార్, వీరారెడ్డి, గుర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ జన్మదిన సందర్భంగా సుజాతనగర్ సెంటర్ లో భారీ ర్యాలీ భారీ కేక్ కటింగ్ జరిపిన

- బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, బత్తుల వీరయ్య లావుడియా సత్యనారాయణ





కొత్తగూడెం ఆర్ సి జూలై 24 (తెలంగాణ పత్రిక ) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల సెంటర్ లో మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు, ఆదేశాల మేరకు , బిఆర్ఎస్, పార్టీ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు గౌరవనీయులైన శ్రీ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) కి జన్మదిన సందర్భంగ కేకు కట్ చేసి సుజాతనగర్ సెంటర్ లో భారీ ప్రదర్శనలు చేసి జన్మదినశుభాకాంక్షలు. జరిగిన సభలో మాట్లాడిన నాయకులుతెలంగాణ అభివృద్ధికి అంకితంగా సేవలందించి ప్రజల హృదయాల్లో చెరిగిపోని ముద్ర వేసుకుని, యువతకు ఆదర్శంగా నిలుస్తున్న నాయకుడు కేటీఆర్ .మీ దూరదృష్టి, నాయకత్వ నైపుణ్యం, మరియు సమర్థతతో రాష్ట్ర అభివృద్ధికి మీరు అందించిన తోడ్పాటు అమూల్యం.

మీ నాయకత్వంలో తెలంగాణ ఐటి, పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాల్లో అద్భుతమైన పురోగతి సాధించగలిగింది.

మీ మాటల్లో నిజాయితీ ఉంది, పనిలో నిబద్ధత ఉంది, ప్రజల పట్ల మీ ప్రేమే మీ శక్తి. నీ ప్రేమే నీ శక్తి రేపు రాబోయే కాలంలో మీరు తెలంగాణకి కాబోయే ముఖ్యమంత్రి అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, బి ఆర్ఎస్ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు పెద్దమల్ల నరేంద్ర ప్రసాద్, శివాలయం గుడి చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, మండల నాయకులు నున్న వెంకన్న, కనుకుంట్ల నిర్మల ,మాలోత్ రాందాస్, చంద్రగిరి కొండలు, కసనబోయిన నరసింహారావు, ఎం కుమార్, గరిక వెంకటనారాయణ, పీట్ల భాస్కర్, గాజుల కృష్ణ, అలవాల కార్తీక్ మా చిన్ని శ్రీకాంత్, పురేటి నవీన్, గొలుసుల నరసింహారావు, బానోత్ బాలాజీ, నాయక్, దొడ్డి రమేష్, గూగులలోతు. సత్యనారాయణ, గూని శ్రీనివాస రావు,శేషాద్రి కిషోర్, కత్తి బాలకృష్ణ,మావిడాల సాంబ శివరావు,చిట్లూరి సుధీర్, కుమార్ చెల్లి రవి,ఇర్ఫాన్,చల్ల నాగేశ్వరరావు ,రామారావు, ఉబ్బెనపల్లి నరేందర్, ముక్తేశ్వరరావు,సంగాపు ఎస్ఎన్ రావు, మండే పూర్ణచంద్రరావు, చింతల వీరయ్య,కసనబోయిన నరసింహారావు,ఒర్సు ఉపేందర్, మక్కాలా నరసింహారావు రాము, ఎస్.కె అహ్మద్,తదితరులు పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకను నిర్వహించినారు.

# సొంత ఊరిపై మమకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కశీరబోయిన లింగయ్య యాదవ్





తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 24 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో.సొంత ఊరుపై మమకారంతో గ్రామాభివృద్ధిలో పాల్పంచుకుంటున్నారు, మండలంలోని అరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆరూరు గ్రామం యాదవ సంఘం అధ్యక్షులు, శ్రీ మత్స్యగిరి గుట్ట మాజీ ధర్మకర్త కశీరబోయిన లింగయ్యయాదవును గ్రామ ప్రజలు అభినందించారు,అనంతరం కీర్తిశేషులు మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా లింగయ్య యాదవ్ మాట్లాడుతూ, గత 30 సంవత్సరాల నుండి మాజీ మంత్రివర్యులు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డినీ నమ్ముకొని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తుమ్మల నరసయ్య ను ఆదర్శంగా తీసుకొని సొంత నిధులు వెచ్చించి గ్రామంతో పాటు మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు, 1998లో హెల్త్ క్యాంపు పెట్టి వృద్ధులకు స్టాండ్లు కర్రలు ఏర్పాటు చేశారు, 2004లో గ్రామంలో ఎల్ఈడీ లైట్లు 50 ఏర్పాటు చేయించారు ,గ్రామంలో కొన్ని వీధులలో లైట్లు ఏర్పాటు చేయాలని సెక్రెటరీ సోమవారం అడగడంతో 25 ఎల్ఈడి లైట్లు గురువారం రోజున ఇప్పించినారు, గణేష్ దుర్గమ్మ విగ్రహాలకు విరాళం అందజేయడం జరిగిందని అన్నారు, గత 20 సంవత్సరాల నుండి చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద వచ్చిన భక్తులకు చలివేంద్రం కంటిన్యూగా ఏర్పాటు చేస్తున్నానని,ఒక్కసారి అన్నదానం ఏర్పాటు చేశానని తెలిపారు, బీహార్ వలస కూలీలకు కరోనా సమయంలో సైకిళ్లు నిత్యవసర వస్తువులు అన్నదానం ఏర్పాటు చేశానని.గత 23 సంవత్సరాల క్రితం అమ్మానాన్న ఆశ్రమంలో అన్నదానం ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలు చేశానని,అరూరు గ్రామంలో మల్లన్న గుడివద్దకు వచ్చిన భక్తులకు ఒక్క సంవత్సరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినానని తెలిపారు, ప్రతి సంవత్సరం వలిగొండ అరూరుచౌరస్తా దగ్గర,ఆరూరు గ్రామం స్టేజ్ దగ్గర 13 సంవత్సరాల నుండి కంటిన్యూగా చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నానని ఈ సేవ కార్యక్రమంలో భగవంతుని కృప అని అన్నారు ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి బిజెపి జిల్లా నాయకులు సిఎన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బందారు నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మల దామోదరు, తుమ్మల శ్రీనివాస్, తుమ్మల సంతోష్, తుమ్మల మురళి గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, కాంగ్రెస్ సేవాదళ్ యాదాద్రి జిల్లా జనరల్ సెక్రెటరీ కొప్పుల బాలరాజు మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య దామెర అంజయ్య మర్రి ముత్యాలు ఆకుల మచ్చ గిరి చిలుక మర్రి శ్రీను ఓబిసి సెల్ మండల అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి పోలేపాక చెమ్మయ్య కాట బాలరాజ్ పసల ఇన్నయ్య ఆవుల సత్యనారాయణ ఆవుల స్వామి సుక్క రామచంద్రం కోయగుర మధు ఆవుల అంజయ్య రామకోటి ప్రసాద్ ఎలిమినేటి వెంకట్ బత్తుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు వేడుకల్లో పాల్గొన్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు







గద్వాల్/అల్లంపూర్ జులై, 24 (తెలంగాణ పత్రిక ) :జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.కిషోర్ గురువారం అలంపూర్ చౌరస్తాలోని కిషోర్ కార్యాలయంలోనినందు బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆర్.కిషోర్.కేక్ కట్ చేసి కేటీఆర్.కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పార్టీ నాయకులు ఒకరికొకరు కేక్ తినిపించుకున్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూకేటీఆర్.కి అలంపూర్ నియోజకవర్గ ప్రజల తరఫున హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయురారోగ్యాలతోనిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ రాజకీయ జీవితంలో మీరు ఇంకా ఎన్నో పదవులు అలంకరించాలనిఇలాగే ప్రజా జీవితంలో నిరంతరం కొనసాగాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా వేడుకుతున్నట్టు తెలిపారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దమ్మపేటలిఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలులి





తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 24 :బిఆర్ఎస్పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు మండల బి ఆర్ ఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరైనారు.నాయకులందరితో కలిసి ఆయన కేక్ కట్ చేశారు అనంతరం ఇటీవలే ప్రమాదవశాత్తు మొద్దులగూడెం గ్రామికి చెందిన బిఆర్ఎస్పార్టీ కార్యకర్త తంగెళ్లముడి పోలయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ ఎన్నారైఎఫ్సెల్ విభాగానికి చెందిన తన్నీరు మహేష్ ,దేవులపల్లి ప్రవీణ్ ,వెన్నెపల్లె రఘురాం(అశ్వారావుపేట బాబు మనవడు) పంపిన లక్ష రూపాయల చెక్కును అందజేశారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషంట్ లకు బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు,దారా యుగంధర్,మాజీ సర్పంచ్ నరసింహ రావు,అంకత ఉమా మహేశ్వరరావు,రావుల శ్రీను, జలగం వాసు,తుమ్మల లక్ష్మణ్ రావు,ఉపాధ్యక్షుడు గాజుబోయిన ఏసు,కాశీని శ్రీను, బుడే,మహేష్,వల్లేపు నాగేశ్వరరావు, సాంబయ్య,గుమ్మడపు విష్ణు,అబ్దుల్ జిన్నా,గండికోట లక్ష్మయ్య,జలగం మనోజ్ కుమార్,సోడెం గంగరాజు,బాలు గోపి,ఇప్ప శేషాద్రి, ఆటో శ్రీను,రాంబాబు, పందేటి శ్రీను,కిన్నెర నాగరాజు ,దారా జనార్ధన్,మండవ సత్య,ఇలప్రోలు పాశం ప్రసాద్,ఆళ్ల జంగం,లంక గాంధీ, సురేష్,సోయం శ్రీను,భుక్య రాజు, సాయి, ముత్తేశ్వరరావు,వాసు బాబు,పొట్ట శ్రీనివాస్ రావు,కాక బద్రి,కాక నాగేష్,దండి సాయి, గోపాల రావు,గుత్తి శ్రీనివాస్ రావు, కోర్స శ్రీను,మీడియం ముత్యాలావు,రెడ్డిమల్ల నాగయ్య,పసుమర్తి వీరభద్రం,తాళ్ళ వెంకటే శ్వరరావు,ఊకె రాజు, రాము లు, అప్పన్న, తదితరులు ఉన్నారు.

# చర్ల మండల కేంద్రంలో ఆర్ కొత్తగూడెం గ్రామంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు





చర్ల జులై 24(తెలంగాణ పత్రిక) :చర్ల మండలంలో ఘనంగా పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు గురువారం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా చర్ల పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ అధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా ఆర్. కొత్తగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువత, గ్రామ పెద్దలు కలిసి కేటీఆర్ ఫ్లెక్సీలు ఘనంగా ఏర్పాటు చేసి, ఆర్ కొత్తగూడెం సెంటర్లో కేక్ కట్ చేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించి, జై కేటీఆర్ జై, జయ హో అంటూ నినాదాలు తెలుపుతూ కేక్ కటింగ్ చేసినా అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో చర్ల మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య, నియోజకవర్గ యూత్ నాయకులు కాకి అనిల్, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోంభతిని రాంబాబు, ఎస్టీ సెల్ కార్యదర్శి కారం కన్నారావు, బీసీ సెల్ కార్యదర్శి కేప గణేష్, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, ఇరసవడ్ల రాము, పంజా రాజు, తడికల బుల్లేబ్బాయి, పాగా రాంప్రసాద్, బట్ట కొమరయ్య, సంతపురి సతీష్, సిద్ది రాజశేఖర్, కట్టం కన్నారావు, ఆలం బ్రహ్మానాయుడు, గుమ్మల నరేంద్ర, తడికల చంద్రశేఖర్, సృజన్ కుక్క డప్పు, సాయి, గాదం శెట్టి కిషోర్, గంపల రమేష్, కోటి శ్రీకాంత్, ఈ కార్యక్రమంలో చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ

సెల్ అధ్యక్షులు తుర్రం రవికుమార్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గొర్ల రాజబాబు, కంగల బుచ్చిరాజు, జోగిరాజు, నాగరాజు, రాజు, అభి, నరసిహరవు,

సాగర్ కార్యకర్తలు ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.

# చలో సిద్దిపేట పోస్టర్ ఆవిష్కరణ



**ధర్మసాగర్ జూలై 24 ( తెలంగాణ పత్రిక):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో తెలంగాణ భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ ఆధ్వర్యంలో సిద్దిపేట వేదిక గా ఈ నెల 28వ తేదీన జరిగే తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంగం మహా గర్జన సభకి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి ఈ సభకు హాజరు కాబోతున్నారనీ తెలంగాణ రాష్ట్ర కార్మిక లోకానికి ఎంతో శుభ సూచకమని కార్మికులకు కనీస ఉపాధి అవకాశాలను హక్కుల కోసం ఏళ్ల తరబడి వేచి ఉన్న కళ నెరవేరే సమయం ఆసన్నమైందన్నారు.తెలంగాణా భిన్నమైన సంస్కృతి సంప్రదాయా కళల నైపుణ్యాలకు నిలయమని తెలంగాణకి ఒక ప్రత్యేకమైన స్థానం వుందనీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో కూడా కార్మికులు గా ప్రత్యేక పాత్ర పోషించినామని తెలంగాణ ప్రాంతంలో ఉన్న కళా సంపద ఏ ప్రాంతం లో లేదనీ ఇన్నిన్ని కళలకి నిలయమైన తెలంగాణ ప్రాంతంలో మా కార్మిక లోకానికి మాత్రం నిజాం నవాబుల కాలం నుండి ఇప్పటి దాకా మాపై ఇంకా నిర్లక్ష్య వైఖరి చూపిస్తున్నారనీ చరిత్ర నిర్మాణం లో కీలకమైన పాత్రతో చారిత్రక వైభవాన్ని చాటేవాళ్ళం కార్మికులమని అనేక ప్రమాదాల మధ్యన మరణానికి అతి చేరువలో చారిత్రక నైపుణ్యాన్ని చాటుతూ చెక్కుచెదరని కట్టడలని నిర్మించే వాళ్ళమని మనం ఒక పవిత్ర ఆశయం తో కార్మిక సంక్షేమం కోసం పనిచేద్దామని సంక్షేమమే ధ్యేయంగా కార్మిక నిరుపేదల జీవితల్లోవెలుగు నింపుదామని ఆత్మస్థైర్యం తో అవరోదాలని అధిగమిద్దామని అన్ని రంగాల పురోగతి పునాదిగా సామాజిక ఆర్థిక సుస్థిరత సాధిద్ధం కార్మిక సంక్షేమమే మన లక్ష్యంగా ముందుకు సాగుదాం అని అన్నారు.తెలంగాణా రాష్ట్రంలో 1996 చట్టం వచ్చి ఏండ్లు గడుస్తున్న పూర్తి స్థాయి లో సంక్షేమానికి ఇంప్లిమెంటేషన్ కాకపోవడం గమనార్హం అని పొద్దున్నే లేచి పొద్దుతో పోటీ పడి రెక్కలు ముక్కలు చేసుకుని వుండకపోతే ఈ తల తల మెరిసే భవనలు పట్టణాలు వుండేవి కాదని సుదీర్ఘమైన మన శ్రమకి ప్రపంచ చారిత్రక కట్టడాలనీ చూస్తే ఇది మానవులేనా నిర్మించినది అని ఆచ్చర్యపడేంత అపూర్వ కళ శక్తి సంపద మనది అని మన శక్తి సామర్థ్యాలతో నిర్మించిన కట్టడలే ఎక్కువ ప్రాముఖ్యత వహిస్తున్నవి అని క్షణ క్షణం ప్రమాదాల మధ్య చాలి చాలని కూలీ తో నిత్యం అర్ధాకలితో అనారోగ్య సమస్యల తో ఆర్థిక సమస్యల తో నిత్యం బతకాల్సి వస్తుంది అని ఈ సమాజానికి అందమైన రాజా భవణాలని కట్టి మనకి కనీసం వుండడానికి నిడలేని కార్మికులు ఎంతమంది వున్నారో లెక్కల్లో చెప్పలేమనీ సంక్షేమ పథకాల విషయానికి వస్తే బోర్డు లో వున్న వేల కోట్ల రూపాయలని పరీక్షల పేరిట గత ప్రభుత్వాలు చేసిన తప్పిదమే నేటి ప్రభుత్వాలు చేస్తున్నవనీ 11సంవత్సరాలుగా సంక్షేమ బోర్డు కి చైర్మన్ లేదు.కొన్ని రోజుల నుండి పలు సందర్భాలలో మాకు కార్మిక శాఖ మంత్రి కావాలని అనేక ప్రెస్ మీట్లో చెప్పడం జరిగింది అని మా కోరిక ను మన్నించి కార్మిక శాఖ మంత్రి గా వివేక్ వెంకట స్వామి నియమించడం

జరిగిందనీ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా కోరికలని మా న్యాయమైన డిమాండ్ల పరిష్కారం దొరుకుతుంది అని ఆశిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి రాష్ట్ర సలహా దారులు భూమా రమేష్ హన్మకొండ జిల్లా అద్యక్షులు ఎండి సాధిక్ ధర్మసాగర్ నాయకులు ఎర్ర యాదగిరి బైరపాక మనోజ్ లు పాల్గొన్నారు

## కేటీఆర్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన తిరుమలేష్



**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూలై 24, (తెలంగాణ పత్రిక) :**గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా గుర్ల తిరుమలేష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు గౌ.శ్రీ కేటీఆర్ జన్మదిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. తిరుమలేష్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబ సభ్యులే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసుకుంటారని ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలన్నదే గౌరవ మాజీ మంత్రి కేటీఆర్ గారి ఆలోచన అని ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమానికి కేటీఆర్ గారు శ్రీకారం చుట్టారని ఎందరో కుటుంబాలకు కేటీఆర్ గారు సహకారం అందించారని కేటీఆర్ అభిమానిగా ఉద్యమకారుడుగా సంవత్సరాల నుండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని రాబోయే ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేటీఆర్ బాధ్యతలు చేపడతారని తెలంగాణ రాష్ట్రం బి ఆర్ ఎస్ పార్టీతోనే సుభిక్షంగా ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని హైడ్రో పేరుతో లక్షల కోట్లు దోచుకుని నిరుపేదల సొంతింటి కలను వారి ఆశలను వారి జీవితాలను నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అర్థమైందని. రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి రోజులు వస్తాయని కేటీఆర్ గారికి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తిరుమలేస్ అన్నారు, కార్యక్రమంలో పట్లోళ్ల నరసింహారెడ్డి రాపోలు రాజశేఖర్ మార్తా సైదులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో కోడిగుడ్ల సరఫరా టెండర్ల పర్యవేక్షణకు కమిటీ

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూలై 24 :**ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఏడాదిపాటు కోడి గుడ్ల సరఫరా టెండర్ల పర్యవేక్షణకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.కోడిగుడ్ల సరఫరా టెండర్ల పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ చైర్మెన్ గా, జిల్లా విద్యాధికారి, ఆయా రెసిడెన్షియల్ విద్యాలయాలు బాధ్యులు, పశుసంవర్ధక శాఖ అధికారులు సభ్యులుగా ఈ కమిటీ లో ఉంటారని వెల్లడించారు.ప్రభుత్వ వసతి గృహాల నుండి కోడిగుడ్డుల ఇండెంట్ వివరాలు జిల్లా కలెక్టరేట్ కు సమర్పించాలని జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుండి నేరుగా సప్లయర్ కు అవసరమైన కోడిగుడ్ల ఇండెంట్ ను సమర్పించడం జరుగుతుందని, గత సంవత్సరం అడ్మిషన్లకు అదనముగా 10% విద్యార్థుల సంఖ్యను పెంచి ఇండెంట్ తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు కోడిగుడ్డు బరువు 45 గ్రాముల నుంచి 52 గ్రాములు ఉండాలని, ప్రతి మాసము రెండుసార్లు సప్లై చేయాలని, అర్హత, అనుభవం వారికి నిబంధనల ప్రకారం కోడిగుడ్ల సరఫరా చేసే హక్కులు అందజేస్తామని, కోడిగుడ్ల సరఫరాలో ఆలస్యం చేస్తే పెనాల్టీలు విధిస్తామని కలెక్టర్ తెలిపారు. టెండర్ల విధానం, టెండర్ల ఆహ్వానం, తెరవడం తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, ఆయా విద్యాలయాల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు







**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 24 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా మండల కేంద్రంలోనీ రామాలయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలవేసి అమరవీరుల స్తూపం వద్ద టపాకాయలు కాల్చారు ప్రధాన రహదారి వెంబడి డబ్బు చప్పులతో గాయత్రి ఫంక్షన్ హాల్ కు చేరుకుని గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా కేసీఆర్ కిట్టును కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు అందించారు అనంతరం గోరంటాల గ్రామంలో సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాపగారి వెంకట స్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ గోరీనేని నారాయణరావు,ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు, పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి. ఎగదండి స్వామి, లింగం యాదవ్, చిట్టంపల్లి రాజు, మాజీ ఉప సర్పంచ్ సింగరాపు నాగరాజు గౌడ్,యువజన నాయకులు రత్నాకర్, నాయకులు దయాకర్ రావు, రాజేందర్,చెవుల మల్లేశం, యాధిలాల్,కరువరి శంకర్,అల్లే సత్యం, పిట్ల బాబు,ఎగదండి రవి, చేరాల వెంకట స్వామి గౌడ్, వహీద్, అర్జున్, ఆనందం, శివయ్య, మీను, సందీప్, అభిలాష్, శ్రీనివాస్ గౌడ్, బండ రమేష్, కుతుబ్, నర్సింగ రావు, శ్రీనివాస్, బండి శ్రీమతి, లత రెడ్డి, ధనరాజ్, కిషన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## గుర్రం జాషువా 53వ వర్ధంతి నివాళు అర్పించిన మహనీయుల స్ఫూర్తి వేదిక

- నవయుగ కవిచక్రవర్తి జాషువా దిక్కార కవి జాషువా
- విశ్వనరుడు జాషువా తెలుగు సాహితీ చరిత్ర
- మాహానీయుల స్పూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్




**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జూలై 24:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో దళితపోరుపతాక, విశ్వనరుడు, కవిచక్రవర్తి, కవికోకిల, కవి విశారద, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత గుర్రంజాషువా 54వర్ధంతిని మాహానియుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాహానీయుల స్పూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ తల్లి లింగమ్మ మాదిగ తండ్రి వీరయ్య యాదవులకు గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతంలో 1895 సెప్టెంబర్ 28 తారీఖున జన్మించిన సాహితీమూర్తి గుర్రం జాషువా, ఉపాధ్యాయుడిగా కవిగా విశ్వనరుడుగా ఎదిగిన పద్మభూషణ్ ఆంధ్ర రాష్ట్ర శాసన మండలి సభ్యుడు కవి దిగ్గజంగా ఎదిగాడు గుర్రంజాషువా అగ్రవర్ణ దురహంకారాన్ని చవిచూసిన జాషువా సౌమ్య పదాలతోనే వాటిని ఎదిరించాడు ఓ సందర్భంలో నాకు ఇద్దరు గురువులు ఉన్నారని మొదటి గురువు పేదరికం అయితే రెండవ గురువు కుల మత భేదం మొదటిది తనకు సహనాన్ని నేర్పితే రెండవది ఎదిరించే శక్తి నేర్పింది ఒక మనిషికి ఒకే విలువను ఇవ్వక కొందరిని దైవ సమానులుగా పొందాలని పశువులకన్నా హీనంగా చూస్తున్న దుర్మార్గపు సామాజిక రాజనీతిని దళిత ఆకాంక్షలను వ్యక్తీకరించడానికి తన గొంతుక విప్పిశిఖరాగ్ర స్థాయిలో దళిత జీవన స్వప్నాలను ఆవేదనను సంఘర్షణను తన కవిత్వంలో స్వీకరించాడు, ఆధునిక తెలుగు కవుల్లో స్థానం పొందిన గుర్రం జాషువా సమకాలీన కవిత్వ ఒరవడి అయినా భావ కవిత్వ రీతి నుండి పక్కకు ఓరిగి సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసాడు తక్కువ కులంగా భావించబడ్డ కులంలో జన్మించి అగ్రకుల వలన అనేక అవమానాలు ఎదుర్కొన్నాడు అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు జాషువా ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు, గబ్బిలం ఫిరదౌసి బాపూజీ ముంతాజ్ మహల్ స్వయంవరం క్రీస్తు చరిత నాగార్జున సాగరం నా కథ స్వయం వరం మొదలగు రచనను చేశాడు క్రీస్తు చరిత్రకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నాడు 1970లో భారత ప్రభుత్వము పద్మభూషణ పురస్కారం అందజేసింది ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా నియమితులయ్యాడు గుర్రం జాషువా తన జీవితకాలంలో ఎన్నో బిరుదులు పురస్కారాలు అందుకున్నాడు తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి జాషువా కాలికి గండపెండేరం తొడిగి ఈ కవి నా జన్మ ధన్యం చేసుకున్నాడు అన్నాడు అది తనకు లభించిన అత్యున్నత పురస్కారంగా జాషువా భావించాడు గుర్రం జాషువా ఎన్నో బిరుదులు సత్కారాలు అందుకున్నారు కవితా విశారద కవికోకిల నవయుగ కవి చక్రవర్తి విశ్వకవి సామ్రాట్ విశ్వనాథుడు మొదలగు అవార్డులు అందుకున్నాడు, అంబేద్కర్ సాగించిన కులంపునాదుల మీద జాషువా వారసత్వం రూపొందుతుంది ఆత్మగౌరం విముక్తి కోసం పోరాడుతున్న దళిత ప్రపంచం జాషువా రచనలను యువతరానికి అందించాలని దేశ పీడిత దళిత స్త్రీ జాతులు బహుజన వర్గాలు పడుతున్న వేదనను అణచివేతలో పోరాటడిహక్కుల సాధించుకోవాలని దళితుల్లో ఆత్మగౌరవం సాధనకై, జాషువా గబ్బిలం స్ఫూర్తితో సుకవి జీవించు ప్రజల నాలుకల యందు అన్నట్లుగా నిలవాలని ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూ రోజు గిరిరాజాచారి కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ బోయ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు కావలి బాలస్వామి నాయుడు రజక సంఘం జిల్లా అధ్యక్షుడు ఇటిక్యాల బండలయ్య ముస్లిం మైనార్టీ జిల్లా నాయకుడు బాలేమియా, గాయకుడు చింతకుంట కురుమయ్య విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు శెట్టి రచయిత డాక్టర్ కంటే నిరంజనయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు కాగితాల శ్రీనివాసులు ప్రముఖ అడ్వకేట్ ఉత్తరయ్య, వెలమ సంఘం నాయకుడు జగపతిరావు, విద్యార్థులు మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల అధికారుల నిర్లక్ష్యానికి వాహనదారుల కష్టాలు



**సంగారెడ్డి జూలై 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ.మాణిక్యం :**సంగారెడ్డి నుంచి నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉండే హైదరాబాద్ ముంబై జాతీయ రహదారి నేషనల్ హైవే 65. బిహెచ్ఎల్ నుండి సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్న విషయం అందరికీ తెలిసినదే. కానీ రహదారి విస్తరణ అధికారుల నిర్లక్ష్యంతో అయితే ఈ జాతీయ రహదారి విస్తరణ క్రమంలో భాగంగా ముందస్తు ప్రణాళిక లేకుండా డ్రైనేజీ కట్టడాలు జరిపారు. ఈ డ్రైనేజీ కట్టడాలు అసంపూర్తిగా నిలిచిపోగా సంగారెడ్డి పట్టణంలోని కంది సమీపంలో గల బాలాజీ హాస్పిటల్ ఎదురుగా వర్షపు నీరు నిలిచి జాతీయ రహదారిపై మరియు స్థానిక నివాసం ఉండే వాహనదారులు మరియు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రైనేజీ కట్టడాలు ముందు కట్టకుండా రోడ్డు వెడల్పు చేయడంతో పాటు అందరికీ ఇబ్బందికరంగా మారింది. వాహనదారులకు వెళ్లాలంటే చాలా ఇబ్బంది జాతీయ రహదారి భారీ వర్షానికి కొట్టుకపోవడంతో డ్రైనేజీ వ్యవస్థ కట్టడాలు కూలిపోవడంతో ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పరిష్కారం చూపాలని వాహనదారులు మరియు స్థానిక ప్రజలు అధికారులను కోరుచున్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు



**సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జూలై 24 :**భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని సారంగాపూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తేలు రాజు మాట్లాడు తూనవశకానికి నాంది పలికిన యువనా యకుడు.తెలంగాణ యువతరానికి ఆదర్శం..భవిష్యత్తు తరాలకు ఆశాకిరణం .బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తేలు రాజు యువ నాయకుడు వేణు లైశెట్టి

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు



**బీర్పూర్ జూలై 24 (తెలంగాణ ప్రతిక):** బీర్పూర్ మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలను జిల్లా తొలి జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ నిర్వహించారు.అనంతరం నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నేరేళ్ల సుమన్ గౌడ్ మాజీ జడ్పీటీసీ కోల్ములు రమణ మాజీ సింగల్ విండో చైర్మన్ మెరుగు రాజేశం , రామన్న సింగల్ విండో డైరెక్టర్ నాయకులు జితేందర్ శ్రీనివాస్ రామచంద్రం సుధాకర్ లింగన్న మల్లేశం రామయ్య రాజేష్ శంకర్ మాజీ సర్పంచ్ రవీందర్ మాజీ సర్పంచ్ మల్లేశం బాను కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## మహానంది అవార్డు గ్రహీతలను సన్మానించిన మండల బిజెపి నాయకులు

- మల్లేశం యాదవ్ సంతోష్ చారిలకు అవార్డు రావడం మండలానికి గర్వకారణం
- మండల అధ్యక్షులు కోడె రమేష్



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 24 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్, మండల కేంద్రానికి చెందిన చేపూరి సంతోష్ చారి లను మండల బిజెపి అధ్యక్షులు కోడే రమేష్ మండల నాయకులతో కలిసి శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించారు మల్లేశం యాదవ్, సంతోష్ చారి లు ఇటీవల తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో మహానంది అవార్డు సొంతం చేసుకున్నారు భవిష్యత్తులో ఇంకా ఎన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్, మండల ప్రధాన కార్యదర్శులు మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, కోశాధికారి గుర్రపు నాగరాజు గౌడ్,సీనియర్ నాయకులు పత్తి స్వామి, లక్ష్మీపురం రాజు గౌడ్, డాక్టర్ సత్యనారాయణ, దేవేందర్ యాదవ్, నర్సింలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## శివాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన చిదిరే కృష్ణ కుటుంబ సభ్యులు



**(తెలంగాణ పత్రిక రేగోడు జూలై 24) :** రేగోడు శివాలయం గోకర్ణేశ్వర హనుమాన్ ఆలయం వద్ద గురువారం చిదిరే కృష్ణ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు పూజా కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్, వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, శ్రీధర్, ఫాజిల్, రాచోటి శివశంకర్, కల్లేటి నందకుమార్ , కల్లేటి రమేష్, నాగప్ప గారి దశరథం, చంద్రమోహన్, గుంత సీను వీరన్న, నారాయణ , పాపయ్య తదితరులు పాల్గొన్నారు .

## మారేపల్లి శివారులో యువకుడు అనుమానాస్పద మృతి



**సంగారెడ్డి జూలై 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :**సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మారేపల్లి శివారులో గురు వారం ఉదయం ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. మారేపల్లి ప్రజలు కొండాపూర్ ఎస్సైకి ఫోన్ ద్వారా తెలపడంతో ఎస్సై సోమేశ్వరి కథనం ప్రకారం మృతుడి తలపై గాయాలు ఉన్నాయని, గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని ఆమె పేర్కొన్నారు. మృతుడిని దొబ్బికుంట తండాకు చెందిన సురేష్ 25 గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
శుక్రవారం,
జూలై 25, 2025
కరీంనగర్



## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు



మంగపేట,జూలై,24(తెలంగాణ పత్రిక) : టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మండలం లో కాస్తూరి భాయి మహిళా మండలి వృద్ధాశ్రయంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మినారాయణ, తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగారమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, జిల్లా మహిళా నాయకురాలు, కొమరం ధనలక్ష్మి ,పార్టీ నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య, కర్రీ శ్యాంబాబు, కూర్బన్ ఆలీ, చిలకమర్రి రాజేందర్, నూతిలకంటి ముకుందం,అయూబ్ , గాదె శ్రీనివాస్ చారి,యాదల్ల రాజయ్య, భుట్టో, తిరుపతి, దంతనపల్లి నరేందర్,గ్రామ కమిటీ అధ్యక్షులు, నూనె లింగయ్య , ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, మునిగాల సాంబులు,యూత్ మండల అధ్యక్షులు
గుమ్మల వీరాస్వామి, యూత్ నాయకులు నిమ్మగడ్డ ప్రవీణ్, పిల్లలమర్రి వేణు, ముప్పారాపు సందీప్, గౌని రమేష్, సంకోజు ప్రశాంత్, కర్రీ శ్రీను,కొమరం సందీప్ (చంటి), ఇందారాపు రమేష్,బడిశా నవీన్,,జాడి రవి, ఈశ్వర్ చందు, మహేష్ , సాంబయ్య, మునిగాలా మహేష్ , అజ్జు, సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, బీసా సాంబయ్య, మునిగేలా నరేష్, కుమార్ స్వామి, నవీన్, తదితరులు పాల్గొన్నారు,

## రచయిత్రి పోల్కంపల్లి శాంతాదేవిని సన్మానించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

- తెలంగాణ ప్రాంతం గర్వించ దగ్గ రచయిత్రి శాంతాదేవి
- వివిధ విశ్వ విద్యాలయాలలో పరిశోధనలు జరిగాయి








తెలంగాణ పత్రిక వనపర్తి ప్రతినిధి జులై 24: సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి కథ నవల రంగంలో ప్రతిభా పురస్కారం అందుకున్న వనపర్తి చెందిన శాంతాదేవిని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గత అరవై ఏళ్లకు పైగా కథ నవల రచయిత్రిగా ఆమె పాఠక లోకాన్ని తమ రచనలతో అలరించారని ఎస్పీ అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పోల్కంపల్లి శాంతాదేవి పేరు పొందిన రచయిత్రిగా వెలుగొందారని, ఆమె నవలలు సినిమాలుగా, టీవీ సీరియల్స్ గా వచ్చాయని, ఆమె రచనలపై వివిధ విశ్వ విద్యాలయాలలో పరిశోధనలు చేసి డాక్టరేట్ పట్టాలను కూడా అందుకున్నారని ఎస్పీ రావుల గిరిధర్ గుర్తు చేశారు. దాదాపు ఎనభై దాక నవలలు,వందకు పైగా కథలు రాసిన పోల్కంపల్లి శాంతాదేవి తెలంగాణ ప్రాంతం గర్వించదగ్గ రచయిత్రి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిఎస్పీ, సుబ్బరాజు, న్యాయవాదులు, శ్రీరామ్ రావ్, మన్మోహన్ రావ్, రఘువంశి రావ్, అశోక్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించినజిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావుఐపీఎస్



జులై, 24 గద్వాల్ (తెలంగాణ పత్రిక) : జిల్లా ఎస్పీ శ్రీ టి.శ్రీనివాస రావు ఐపీఎస్ గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఎస్పీపోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ టీవీ కెమెరాల పనితీరుని పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను , రికార్డ్ లను మరియు సిబ్బంది నిర్వహిస్తున్న విదులను పరిశీలించారు. వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. ముఖ్యంగా రాత్రిపూట పోలీస్ విధులను పటిష్టం చేయాలని, పెట్రోలింగ్.బ్లూ కోల్ట్స్ మరియు బీట్ డ్యూటీలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో సిబ్బంది గౌరవంగా మెలగాలని, వచ్చినా ఫిర్యాదు పై తక్షణమే విచారణ చేపట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్సై కి సూచించారు.పోలీస్ స్టేషన్‌లలో పరిశుభ్రత మరియు 5ఎస్ సూత్రాలను పాటించాల్సిన ఆవశ్యకతను చెప్పి, స్టేషన్ ఆవరణంలో మొక్కలను నాటి పచ్చదనం పెంచాలని సూచించారు. ఎస్పి వెంట, గద్వాల్ సీఐ టి. శ్రీనివాస్, టౌన్ ఎస్సై కళ్యాణ్ రావ్ ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం




నేరేడుచర్ల: జులై 24 (తెలంగాణ పత్రిక) :నేరేడుచర్ల మున్సిపాలిటీ మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 39 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు మార్కెట్ కమిటీ కార్యాలయంలో 39,0 4,524/- చెక్కులను వ ర్కెట్ కమిటీ చైర్ పర్సన్ విజయలక్ష్మి నరసింహారావు మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోనతం చిన్న వెంకట్ రెడ్డి నూకల సందీప్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మచ్చశీను మత్స సహకార చైర్మన్ వీరయ్య కాంగ్రెస్ నాయకులు కొనతం ఆదిరెడ్డి రం గారెడ్డి పెద్దపంగా అజయ్ ప్రవీణ్ పాల్వాయి కృష్ణమూర్తి వినోద్
మాజీ సర్పంచ్ మనోజ్ కు మార్ అజయ్ కొండల్ రాములు రుపావత్ మంగయ్య రామక్రిష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామన్న జన్మదిన వేడుకలు





నేరేడుచర్ల: జులై 24 (తెలంగాణ పత్రిక) :స్థానిక నేరేడుచర్ల కేంద్రం నందు బిఆర్ యస్వి ఆధ్వర్యంలోమాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల ఎమ్మెల్యేతెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రథసారథి
కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు రైతు కూలీలు మధ్యలో బిఆర్ యస్వి రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో బిఆర్ యస్వి జిల్లా అధ్యక్షులు కల్లేట్లపల్లి శోభన్ బాబు బిఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు బిఆర్ యస్వి నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగు నాగరాజు పేరుమళ్ళ సతీష్ కుమార్, షేక్ నాగుల్ మీరా శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ( యు ఎస్ పి సి)




మందమర్రి టౌన్ జూలై 24 (తెలంగాణ పత్రిక) :ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యు ఎస్ పి సి )మందమర్రి మండలం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై నిర్వహించే దశలవారీ పోరాటంలో భాగంగా, మందమర్రి మండల తహసీల్దార్, ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా, యు.ఎస్.పి.సి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పిఆర్సి ని ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ డీఏ లను వెంటనే చెల్లించాలని, సిపిఎస్ ను రద్దుచేసి, ఓ పి ఎస్ ను అమలు చేయాలని, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ, వారి వారి సొంత జిల్లాలకు పంపించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జిఒ 25ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, టైం స్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల, పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యు.ఎస్.పి.సి ) నాయకులు పోడేటి సంజీవ్, భూక్యా కిరణ్ కుమార్, దేవ రమేష్,ఏ అనంతరావు, ఏ వెంకటలక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారా

- గత ఏడాది ఫిర్యాదులు అందినప్పటికీ ఇప్పటికీ కానరాని చర్యలు



మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.

మందమర్రి టౌన్ జులై 24 (తెలంగాణ పత్రిక) :మందమర్రి మున్సిపాలిటీ పరిధి ఊరు మందమర్రి, ఊర చెరువు ఆక్రమణకు గురై, అక్రమ కట్టడాలు వెలిశాయని వాటిని తొలగించి చెరువు భూమిని కాపాడాలని ఫిర్యాదులు అంది ఏడాది కావస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారా? అనే ప్రశ్న తలెత్తుతుందన్నారు, నోటీసులు జారీ చేసినట్లయితే పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు బహుజన్ సమాజ్ పార్టీ ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమా లేక నాయకుల అండదండల అనే సందేహాలు కలుగుతున్నాయన్నారు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. మందమర్రి ఊర చెరువులో అక్రమ నిర్మాణాలు తొలగించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్ మండల అధ్యక్షుడు ఎండి మతిన్ ఖాన్ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రహీం బాబా పట్టణ నాయకులు సత్తారపు నారాయణ, షేక్ అలం తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత

- హుజురాబాద్ బస్ స్టాండ్ సందర్శన,సమస్యలు పరిష్కరిస్తాం.
- ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం.
- బండి ట్రాప్ లో ఈటల,ఈటెల ట్రాప్ లో బండి కాదు,బీజేపీ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడుతున్నాడు.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం.ప్రణవ్






హుజురాబాద్ జూలై 24 (తెలంగాణ పత్రిక) :ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని బస్ స్టాండ్ ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా బస్ స్టాండ్ లో ఉన్న పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి,పరిష్కరిస్తానని తెలిపారు.అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పెట్టిన తర్వాత ఇప్పటివరకు 200 కోట్ల మంది మహిళలకు ఉచిత టికెట్ లను ఇచ్చామని,6,800 కోట్ల ప్రయాణ చార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని,ఇదొక చరిత్ర అని అన్నారు.హుజురాబాద్ డిపో పరిధిలో దాదాపు 1,34,02,821మందికి సుమారు 53 కోట్లు ప్రయాణ ఛార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని అన్నారు.బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపెట్టింది అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని,విమర్శించనవారే కితాబు ఇస్తున్నారని అన్నారు.మహిళలను ఆర్థికంగా చేయూత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మహిళా సంఘాలకు బస్ నడుపుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం నుండి కల్పించామని అన్నారు.విజయవంతంగా పథకాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృత్తతలు తెలిపారు.దళిత బంధు ఆపింది కౌశిక్ రెడ్డి..
దళిత బంధు విషయంలో కౌశిక్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నాడని,ఉప ఎన్నికల సమయంలో ప్రారంభమైన దళిత బంధు పథకం హుజురాబాద్ నియోజకవర్గంలో అందరికి ఇవ్వకుండా కౌశిక్ రెడ్డి కుట్రలు చేశారని అన్నారు.ప్రభుత్వ విప్ గా,ఎమ్మెల్సీ గా ఉండి ఆనాడు దళిత బంధు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని అన్నారు.కేవలం ఓట్ల రాజకీయం కోసం వారిని వాడుకున్నారే తప్ప వారి అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోపే దళిత సంఘాల నాయకులకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వ పెద్దలకు ఈ సమస్యపై పలు దఫాలు చర్చించగా గత జనవరిలో ఫ్రీజింగ్ ఎత్తివేశామని,ప్రభుత్వంలో ఉండి చేయలేక ఇప్పుడు మా ప్రభుత్వం చేస్తుంటే కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడని,దళితులు ఎవరు అధైర్యపడిద్దని,ఆలస్యమైన అర్హులైన ప్రతి లబ్ధిదారునికి దళిత బంధు నిధులు అందజేస్తామని,దళారులను నమ్మి మోసపోవద్దని అని అన్నారు.ఇల్లిస్తాం,ప్రభుత్వ పథకాలను అందరికీ అందజేసేలా కృషి చేస్తా.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని,ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మింగుడు పడడం లేదని,అది ారంలో ఉన్నప్పుడు ఒక్క ఇళ్ళు అయినా హుజు రాబాద్ పేద ప్రజలకు ఇచ్చాడా అని ప్రశ్నించారు?కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా పంచలేదని,ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో 3500 ఇళ్లను మొదటి విడతగా అందజేశామని,బేస్మెంట్ వరకు పూర్తైన ఇళ్లకు డబ్బులు కూడా పడ్డాయని,మొదటి కౌశిక్ రెడ్డి కళ్ళు పెద్దగా చేసి చూస్తే ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు కనిపిస్తాయని అన్నారు.కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరలో మరమ్మతులు చేసి లబ్ధిదారులకు అందిస్తామని అన్నారు.సన్నబియ్యం ,రేషన్ కార్డులు,ఆరోగ్య శ్రీ,రైతు భరోసా,రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.బీజేపీ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం..
బీజేపీ నాయకులు బండి సంజయ్,ఈటల రాజేందర్ మధ్య జరుగుతున్న అంతర్గత పార్టీ విషయాల్లో కౌశిక్ రెడ్డి దూరడం చూస్తే బీజేపీ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడుతున్నాడని అందుకే బండి సంజయ్ కు మద్దతుగా మాట్లాడుతున్నాడని ప్రణవ్ ఆరోపించారు.బీజేపీ,బీఆర్ఎస్ దొందూ దొందే అని ఎలక్షన్ నుండి చెప్తున్న అని ఇప్పుడు కౌశిక్ రెడ్డి మాట్లాడడం చూస్తుంటే నిజమని తెలుస్తుందని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 మండలాల్లో,2 పట్టణాల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని అన్నారు.హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందనీ ధీమా వ్యక్తం చేశారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు






చిగురుమామిడి,జూలై24 (తెలంగాణ పత్రిక):మండల కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ తొలి ఐటి,మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యి కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ భవిష్యత్తు నాయకుడు కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి అంజయ్యతో పాటు సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి,మాజీ రైతు బంధు జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య,మండల మాజీ రైతు బంధు సభ్యులు పెనుకుల తిరుపతి,మండల పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా,మండల పార్టీ మాజీ అధ్యక్షులు కృష్ణమాచారి,సోషల్ మీడియా ఇంచార్జి బొట్ల రవీందర్,మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్, సన్నీళ్ల వెంకటేశం,బోయిని శ్రీనివాస్,ముప్పిడి వెంకట నర్సింహా రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరం మతం శివప్రసాద్, శ్యామకూర సంపత్ రెడ్డి,గీట్ల తిరుపతి రెడ్డి,కత్తుల రమేష్, బుర్ర తిరుపతి,నాగేల్లి రాజిరెడ్డి,నాయకులు ముస్కుల కృష్ణా రెడ్డి,గోగురి కృష్ణా రెడ్డి,కంప అశోక్, ఐలయ్య, సంపత్,రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

- ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



తుర్కపల్లి, జూలై 24 (తెలంగాణ పత్రిక) :ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు భిక్షమయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రికి విన్నవించుటకై మండల తహసిల్దార్ దేశ్య నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగులకు కనీసం మూల వేతనం కోసం, ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు సమ్మె కాలానికి జీతం చెల్లించడం, సిపిఎస్ రద్దు కోసం, మోడల్ స్కూల్లో నెలకొన్న అనే సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డి టి ఎఫ్ సీనియర్ నాయకులు సత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న ,శ్రీశైలం ,మధుకర్, మోడల్ స్కూల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చిలువేరు మహేష్, కేజీబీవీ రాష్ట్ర నాయకురాలు లక్ష్మి ,సతీష్ పాల్గొన్నారు.

# రైతులకు ఉత్తమ సేవలు అందించాలి

- మహిళా సంఘాలు వ్యాపారంలోనూ రాణించాలి
- ఇందిరా మహిళ శక్తి కింద ఎరువులు విత్తనాల దుకాణాల ఏర్పాటు
- రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లాలో 23 ఎరువులు విత్తనాల కేటాయింపు
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- బోయినపల్లి మండలంలో 2 ఎరువులువిత్తనాల దుకాణాలు ప్రారంభం





**బోయినిపల్లి,(తెలంగాణ పత్రిక జూలై - 24) :**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద బోయినిపల్లి మండలం కేంద్రంలో ధరిత్రి మహిళా సమాఖ్య అలాగే విలాసాగర్ గ్రామంలో విలాసాగర్ గ్రామైక్య సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన ఎరువుల, విత్తనాల దుకాణాలను చొప్పదండి ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి గురువారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడాతూ. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు.
అనంతరం కలెక్టర్ మాట్లాడారతూ. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతన్నలకు ఉత్తమ సేవలు అందించేలా మహిళా సంఘాలకు ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే 3 దుకాణాలు ప్రారంభించామని వివరించారు.ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.
రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాల బాధ్యులు ఐక్యంగా తమ దుకాణాలను సమర్థవంతంగా నిర్వహించి ఆర్థికంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్లు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాల్సిందే కేంద్రం నిర్లక్ష్య వైఖరి విడాలి

- బీఎస్పీ గద్వాల అసెంబ్లీ అధ్యక్షుడు బండారి. ఎస్. రాజు



**గద్వాల్/మల్దకల్ జులై, 24(తెలంగాణ పత్రిక) :**జోగులాంబ గద్వాల్ జిల్లామల్దకల్ పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టి తీరాల్సిందేనని బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల అసెంబ్లీ అధ్యక్షుడు బండారి ఎస్ రాజు డిమాండ్ చేశారు దేశంలో 3 శాతం ఉన్న సామజిక వర్గానికి 10శాతం రిజర్వేషన్ లను రాత్రికి రాత్రే రిజర్వేషన్ బిల్లు అమలు అయ్యేటట్లు చేసిన ప్రధాని మోడీకి60 శాతం ఉన్న బీసీ లకు రిజర్వేషన్ లను అమలు చేయడానికి ఏ చట్టం,శాసనం అడ్డంగా మారిందే దేశ ప్రజలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంకు ఉందన్నారు. గురువారం మల్దకల్ మండల కేంద్రంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు.బీసీ రిజర్వేషన్ లపై కేంద్రం ప్రభుత్వంకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. దేశంలో 60శాతంకు పైగా ఉన్న బీసీలు చట్ట సభల్లోకి వెళ్ళవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగం అమలు తరువాత బహుజన్ సమాజ్ పార్టీ చేసిన ఉద్యమంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం 25.శాతం రిజర్వేషన్ లను బీసీలకు ఇచ్చిందన్నారు.అది కూడా కేవల విద్య, ఉద్యోగాలలో మాత్రమే రిజర్వేషన్ లు అమలు అవుతున్నాయాన్నారు. కానీ చట్ట సభలో రిజర్వేషన్ లు అమలు కావడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ కి ఏమాత్రం బీసీలపై చిత్తశుద్ధి ఉన్న ప్రస్తుతం జరిగే వర్షాకాల పార్లమెంట్ సమావేశాలాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు తీసుకరావాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లుపై నిర్లక్ష్య విడాలని ఆయన అన్నారు.ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ కుమార్, వెంకటేష్ నాయక్ లున్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ,కలెక్టర్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 24 :**మహిళలకు సాధికారత కల్పించడానికి అన్ని జీవనోపాధి అంశాలలో వారిని బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమంను ప్రభుత్వం అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.మున్సిపల్ పార్క్ ఎదురుగా గల టౌన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గోన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పించడానికి, అన్నీ జీవనోపాధి అంశాలలో మహిళలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా వివిధ రకాల కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ మాఫీ కింద 2 వేల 670 స్వశక్తి సంఘాలకు 3 కోట్ల 11 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. వడ్డీ లేని రుణాల కింద 123 సంఘాలకు 17 కోట్ల రూపాయలను, స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 25 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 17 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు.మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు.
ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 70 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా జగిత్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారికి పనులను కేటాయించడం జరిగింది.138 ప్రభుత్వ స్కూళ్ళలో 2 కోట్ల 53 లక్షల నిధులతో మరమ్మతులు చేయించడం జరిగింది.జగిత్యాల నియోజకవర్గం కు 3 కొత్త బస్సులు బీర్ పూర్, సారంగాపూర్,రాయికల్ కు మంజూరు అయినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మహిళ సభ్యురాలికి ప్రమాద బీమా,లోన్ బీమా కల్పించామని,ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కుటుంబ సభ్యులకు 10 లక్షల పరిహారం అందుతుందని, సహజ మరణం పొందితే ఆ సభ్యురాలు పేరిట ఉన్న రుణం గరిష్టంగా 2 లక్షల వరకు మాఫీ అవుతుందని అన్నారు.ఏకరూప దుస్తులు కుట్టడం ద్వారా జిల్లాలో 134 మహిళలకు నూతన కుటీర వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేశామని దీని ద్వారా వీరు 7 లక్షల 94 వేల రూపాయల ఆదాయం పొందినట్లు తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు పెట్టామని అన్నారు. జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద వెయ్యి మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామని,అదే విధంగా జగి త్యాల మండలం చల్ గల్ గ్రామంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్,సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏపిఎంలు,మహిళలు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు
## గూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో




**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూలై 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే నాయకుడు, యువతకు ఆదర్శప్రాయుడు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివ సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా గూడూరు మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకను, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్ యాదవ్ ఆధ్వర్యంలో, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసీం, మాజీ వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం, గూడూరు టౌన్ అధ్యక్షుడు చీదురు వెంకన్న, మాజీ ఎంపీటీసీ దేశిడి రమా మన్మోహన్ రెడ్డి, గూడూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ ఎల్లయ్య, నూనావత్ రవి, మాజీ ఎంపిటిసి గాదే వెంకట్ రెడ్డి, తండ శ్రీహరి, సంపంగి రాములు, బెజ్జం రమేష్, బాషపాక నవీన్ కుమార్, నీలం సతీష్ , నాయిని ఐలయ్య, భానోతు సునీల్, కోరే కొమురయ్య, మండల కోంరయ్య, బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన విశ్వబ్రాహ్మణ గ్రామ శాఖల ఎన్నికలు





**చిగురుమామిడి,జూలై24 (తెలంగాణ పత్రిక):** విశ్వబ్రాహ్మణ సంఘ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం చిగురుమామిడి సుందరగిరి గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలు జరిగాయి
ఇట్టి ఎన్నికలలో చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షులుగా గొల్లపెల్లి సదాచారి ప్రధాన కార్యదర్శిగా అనోజు జనార్ధన్ ఉపాధ్యక్షుడిగా అణువోజు చిరంజీవి కోశాధికారిగా వడ్లూరి నరేష్లతోపాటు కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది సుందరగిరి గ్రామ శాఖ విశ్వబ్రాహ్మణ కమిటీ అధ్యక్షునిగా కందుకూరి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా రామోజీ ఆంజనేయులు ఉపాధ్యక్షులుగా శ్రీరామోజు రాములు కోశాధికారిగా సిలుమోజు శ్రీకాంత్ లతోపాటు కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రామోజు చంద్రమౌళి రామోజీ కృష్ణమాచారి సిలుమోజు రాజ్ కుమార్ సిలుమోజు విష్ణువర్ధన్ కందుకూరి లక్ష్మణ్ కందుకూరి ఈశ్వరయ్య రామోజీ కార్తీక్ పోలోజు సదాచారి వడ్లూరి కుమారస్వామి పోలోజు స్వతంత్ర చారి గొల్లపల్లి తిరుపతయ్య చొప్పదండి సుధాకర్ అనువోజు బాలకృష్ణ చారి అనువోజు వెంకటరమణ పోలోజు వెంకటరమణ గుగ్గిళ్ళ వేణుమాధవ్ మూర్తి శ్రీనివాస్ గొల్లపల్లి శ్రీనివాస్ వడ్లూరి కనకచారి చొప్పదండి శ్రీనివాస్ చొప్పదండి సూర్య ప్రకాష్ వల్లూరి రాజయ్య అనువోజు రాములు అనువోజు కుమారస్వామి అనువోజు ఇంద్రయ్య విశ్వనాథం సత్యనారాయణ పోలోజు అంజవ్వ పోలోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి మున్సిపాలిటీ చెత్త వాహనాలను అడ్డుకున్న ఫసల్ వాదిగ్రామస్తులు



**సంగారెడ్డి జూలై 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :**సంగారెడ్డి మున్సిపాలిటీ చెత్త వాహనాలను పసల్వాది గ్రామస్తులు గురువారం ఉదయం అడ్డుకున్నారు. గ్రామ శివారులోని యార్డులో చెత్త వేయడం వల్ల దుర్వాసన వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త వేయడం వలన అంటూ వ్యాధులు గురవుతున్నామని ఇలాంటి వాసనకు మలేరియా టైఫాయిడ్ వంటి రోగాలకు గురవుతున్నట్టు గ్రామ ప్రజలు తెలిపారు. ఈ డంపు యాడను మా పసల్వాది విలేజ్లో వెయ్యరాదని ఎన్నిసార్లు కలెక్టర్ గారికి మరియు మున్సిపల్ అధికారులకు తెలిపాము కాబట్టి ఎప్పుడూ చెప్పినా మారుస్తామని తెలుపుతున్నారు కానీ మార్చడం లేదని వారు తెలిపారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మరియు ఎస్సై రాజశేఖర్ ఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. అధికారులు మీకు డంపు యార్డు ఏర్పాటు చేస్తాము అంతవరకు ఉండని అని హామీ మేరకు ఆందోళన విరమించారు.

## సేర్ప్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 24 :**జగిత్యాల పట్టణ శుభమస్తు కన్వెన్షన్ లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.123 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ 17 కోట్ల 2 లక్షల చెక్కును అందజేయడం జరిగింది.వడ్డీలేని రుణాలు 2670 మందికి 3 కోట్ల 11 లక్షలు చెక్కు ను,25 మందికి లోన్ బీమా 17 లక్షల 60 వేల చెక్కును,ఏకరూప దుస్తులకు 7 లక్షల 90 వేల చెక్కును,మహిళా సంఘాల కు చెందిన 3 బస్సులకు వచ్చిన లాభం 2 లక్షల 4 వేల చెక్కు,మెప్మా 120 సంఘాలను బ్యాంకు లింకేజీ 18 కోట్ల చెక్కును 50 సంఘాలకు శ్రీ నిధి ద్వారా 1 కోటి 26 లక్షలు.రాయికల్ మున్సిపల్ 10 సంఘాలకు 1 కోటి 50 లక్షల చెక్కును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఆర్డిఎపిడి రఘువరన్,కమిషనర్ స్పందన,డిఆర్డిఎ అడిషనల్ పిడి సునీత, ఎఒ శ్రీనివాస్,ఎపిఎంలు,మహిళ సంఘాల నాయకులు,సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రసీదులు తప్పకుండా ఇవ్వాలి





**జన్నారం భోజనపు సురేందర్ జూలై 24 (తెలంగాణ పత్రిక) :**పంటల విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను కొనుగోలు చేసే రైతులకు వ్యాపారులు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని జన్నారం మండలంలోని పొన్కల్ క్లస్టర్ ఏఈఓ త్రి సంధ్య సూచించారు. గురువారం ఆమె మండలంలోని రేండ్లగూడ గ్రామంలో ఉన్న ఫెర్టిలైజర్ దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పలు రికార్డులను పరిశీలించి వ్యాపారులకు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను అమ్మాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డెన్ సెర్చ్ (చుట్టు ముట్టి శోధన)

- వాంకిడి సిఐ సత్యనారాయణ



**వాంకిడి జూలై 24 (తెలంగాణ పత్రిక):-** వాంకిడి మండల కేంద్రంలోని లక్ష్మీ నగర్ లో గురువారం ఉదయం 9 గంటల సమయం లో వాంకిడి సిఐ సత్యనారాయణ గారి ఆధ్వర్యం లో కార్డెన్ సెర్చ్ (చుట్టు ముట్టి శోధన) నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి తనిఖీ చేపట్టారు.తనిఖీ లో సరైన పత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం సిఐ సత్యనారాయణ గారు మాట్లాడుతూ.. వాహనాలు ఉన్నా వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించి,ప్రతి ఒక్కరులైసెన్స్,బీమా,రిజిస్ట్రేషన్ మరియు కాలుష్య పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడప వద్దని , తల్లిదండ్రులు 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వ కుండా జాగ్రత్త పడాలని ఆయన సూచి ంచారు. తనిఖీ లో సరైన పత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనఖీ లో ఎస్సై ప్రశాంత్ గారు, ఇద్దరు ఏఎస్సై లు మరియు 25 పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలి
## విద్యార్థులకు సీనియర్ సివిల్ జడ్జి రాధికా జైశ్వాల్ సూచన



**సిరిసిల్ల టౌన్ జూలై 24 (తెలంగాణ పత్రిక) :**విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని, ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ కు దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైశ్వాల్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార కేంద్రం రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో సిరిసిల్ల సహస్ర



జూనియర్ కళాశాలలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జ్ రాధిక జైశ్వాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా తమను తాము కాపాడుకోవాలని అంటూ తమ కెరీర్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన న్యాయవాదులు న్యాయవ్యవస్థ గురించి, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్ గురించి, బాల బాలికలకు ఉద్దేశించిన వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జితో పాటు లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్ న్యాయవాదులు ఆడెపు వేణు, గెంట్యాల భూమేష్, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## ఓదెల మండలం లో ఘనంగా కేటీ ఆర్ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 24 ( తెలంగాణ పత్రిక ) :**పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ 48 వ జన్మదిన వేడుకలనుబి ఆర్ ఎస్ ఆ పార్టీ మండల శాఖ కేటీఆర్ సేన ఆధ్వర్యంలో కేకు కట్ చేసి గురువారం నిర్వహించారు. పార్టీ నాయకులు పటాకులు కాల్చి సంబురాలు జరిపారు.అనంతరం ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం లో పూజలు నిర్వహించారు మాజీ జడ్పీటీసీ గంట రాములు ఓదెల మండలం అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు మ్యాడగొని శ్రీకాంత్సురేష్ మద్దెల శ్రీనివాస్ అజయ్ అంజన్ రెడ్డి వినయ్ సాగర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కాంప్లెక్స్ సమావేశాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి



**ధర్మసాగర్ జూలై 24 (తెలంగాణ పత్రిక):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గల డాక్టర్ అబ్దుల్ కలాం టీచింగ్ లెర్నింగ్ సెంటర్ భవనంలో కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహిం చబడుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ఉద్దేశించి జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ధర్మసాగర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిన దృష్ట్యా ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ పెట్టి నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. ప్రతి తరగతిలోని పాఠ్యపుస్తకం వర్క్ బుక్ లోని పాఠ్యాంశాలు సిలబస్ వారీగా సరియైన అమరికతో పూర్తి చేయాలని అన్నారు. అలాగే రోజువారి ఆన్లైన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ సర్వ శిక్ష అభియాన్ జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ డాక్టర్ మన్మోహన్ హాజరైన అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తో గత రెండు నెలలుగా పాఠశాలలో జరుగుతున్న విద్యా విషయక అంశాలను ఎఫ్ ఎల్ ఎన్ బేస్ లైన్ పరీక్షల ఫలితాలను సమీక్ష చేశారు. ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల గ్రంథాలయాలను బలోపేతం చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలను విషయ నిపుణులు శ్యాంసుందర్ నరేష్ తెలియజేశారు.

## యువతకు మార్గదర్శి మాజీ మంత్రి కేటీఆర్



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 24 (తెలంగాణ పత్రిక) :**యువతకు మార్గదర్శి మాజీ మంత్రి కేటీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ జన్నారం మండల నాయకులు అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని వారు గురువారం జన్నారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేకును కట్ చేసి కేటీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధిని కోరుకునే వ్యక్తులలో కేటీఆర్ ముందు ఉంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, నాయకులు భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాయికోడ్ మాజీ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి జన్మదిన వేడుకలను

- మండల పార్టీ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు కలిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు








**తెలంగాణ పత్రిక జూలై 24 మండల :** కేంద్రమైన రాయికోడ్ లో మాజీ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విట్టల్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కె శంకర్, మాజీవరం వైస్ చైర్మన్ కురాం కోఆప్షన్ మెంబర్ ఆబెద్ అలీ, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్ పటేల్, యువత అధ్యక్షులు అంజి మండల నాయకులు కాశీ బసవరాజ్ పటేల్, ఎంపీటీసీలు విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచులు బీ ప్రవీణ్ కుమార్, నాగార్జున కృష్ణారెడ్డి శంకర్, అడివయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేష్, బసవరాజ్ ,అశోక్ , మల్లు పటేల్, నాగేష్, మల్లయ్య, విజేందర్రెడ్డి, మాణిక్ నరేష్ దత్తు పటేల్ మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత సహకారంతో ఎల్ఓసి చెక్కు అందజేత

- బాధితులకు అండగా నిలుస్తున్న మాజీ ఎమ్మెల్యే:సురేందర్



**ఎల్లారెడ్డి, జూలై24(తెలంగాణ పత్రిక):** సదాశివనగర్ మండలం వజ్జేపల్లి తండాకు చెందిన బానోత్ భీమా అనారోగ్యం సమస్యతో హైదరాబాదులోని ప్రైవేట్ దవాఖానాలో చికిత్స పొందుతున్నారు.బాధితుని మెరుగైన వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ సహకారంతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రెండు లక్షల ఎల్ఓసి చెక్కును అందజేయడం జరిగింది.గురువారం బిఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.తమకు చికిత్స నిమిత్తం ఎల్ఓసి చెక్కును అందించిన ఎమ్మెల్సీ కవితకు,మాజీ ఎమ్మెల్యే సురేందర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ గిరిజన నాయకుడు శ్రీనివాస్ నాయక్,మాజీ సర్పంచ్ అనిల్,మాజీ ఎంపీటీసీ రామచందర్ రావు,ఉత్తనూర్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్,పాతకేంద్రం అధ్యక్షులు రవి,చంద్రు, సంజీవ్,దేవిసింగ్,రబ్బాని,మోతిరం,సురేందర్,శ్రీకాంత్,రాములు తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**సంగారెడ్డి జూలై 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :**సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి కెటిఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి. కేటీఆర్ జన్మదిన సందర్భంగా సంగారెడ్డి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, మరియు బ్రెడ్ పంపిణీ చేశారు అనంతరం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ సీనుతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని రాష్ట్రానికి మరిన్ని సేవలు ఆయన చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

## వెంకట్రావు పేటలో ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



**భీమారం తెలంగాణ పత్రిక జూలై 24 :**తెలంగాణ రాజకీయాల్లో మాజీ మంత్రి కేటీఆర్ ఓ ప్రత్యేక స్థానమని, మలిదశ ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిన అసలుసిసలు తెలంగాణ వాది ఐటీ పురపాలక మంత్రి కేటీఆర్ అని బంగారు దీపక్ అన్నారు ఈ సందర్భంగా బీ ఆర్ యస్ నాయకులు దీపక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేందుకు అమెరికాలో చేస్తున్న ఉద్యోగాన్ని సైతం వదిలి 2004 నుంచి పరోక్ష రాజకీయాల్లోకి వచ్చారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ మడమతిప్పని పోరాటం చేశారని తెలిపారు. 2018లో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి పార్టీని ప్రజలకు చేరువ చేయడంతోపాటు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొంటూ ముందుకుసాగుతున్నారనీ తెలిపారు. ప్రతి ఏటా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుగుతాయి నిరుపేదల అభ్యున్నతి కోసం వెచ్చించాలని కార్యకర్తలకు తరుచూ చెబుతూ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో. బంగారు దీపక్ కాటిపెల్లి మల్లారెడ్డి. సుధావేణి గంగాధర్. కాటిపల్లి మహేష్. గుడిసెల రాజు. గుడిసెల గంగాధర్. సిపిరిశెట్టి రాజన్న.

## ఖాజాపూర్ గ్రామానికి చెందిన నలుగురు దొంగలు రిమాండ్



**చిన్న శంకరంపేట జూలై 24 (తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లాచిన్న :** శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో పట్టపగలు జరిగిన చోరీ కేసును పోలీసులు చేదించారు. ఈనెల9న తేదీన చిగుల్ల మల్లయ్య అనే వ్యక్తి ఇంట్లో గుర్తుతెలియని దుండగులు పట్టపగలు చోరీకి పాల్పడ్డారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారంగా ఖాజాపూర్ గ్రామానికి చెందిన పాత నేరస్తులు చిగుల్ల మహిపాల్,చిగుల్ల కరుణాకర్, మాల మహేష్, పర్శ భూపాల్ అనే నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి నుండి 13 తులాల బంగారం, 955 గ్రాముల వెండి, 1,24,500 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ తరలించినట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. ఈ కేసులో చాతచక్యంగా వ్యవహరించిన సిఐ వెంకట్ రాజా గౌడ్, ఎస్సై నారాయణ గౌడ్ లను అభినందించారు వారికి నగదు ప్రోత్సాహకాలు ప్రకటించారు

## బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



**కూసుమంచి, జులై 24 (తెలంగాణ పత్రిక న్యూస్ ) :**పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రం లో పాలేరు మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డైనమిక్ లీడర్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కూసుమంచి బస్టాండ్ సెంటర్లో బాణసంచా కాల్చి. కేక్ కట్ చేసి. భారీ ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, సోషల్ మీడియా అధ్యక్షులు బాలకృష్ణ, మళ్ళీడు వెంకటేశ్వరరావు, బజ్జూరి రాంరెడ్డి, ఆడెపు సతీష్, భారీ రమేష్, కిన్నెర బజారు, గోపి రాము, పడిశాల గోపయ్య, బొల్లి కొండ వెంకన్న, బారి మలుసూరు, ఆలీ, మల్లయ్య, తో పాటుగా, ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు డాక్టర్ సాయికుమార్
- జబ్బులను పట్టి మందుల్ని పంపిణీ చేస్తున్నాం సీనియర్ ఏఎన్ఎం బచ్చలకూరి కృష్ణవేణి




**కూసుమంచి, జూలై 24 (తెలంగాణ పత్రిక న్యూస్ ) :**కూసుమంచి మండలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు పీహెచ్ సి డాక్టర్ సాయికుమార్. కూసుమంచి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు డాక్టర్ సాయికుమార్ పర్యవేక్షణలో మండల వ్యాప్తంగా 11 సబ్ సెంటర్లలో ప్రజలకు వైద్య సౌకర్యాలు విస్తృతంగా ప్రత్యేకమైన వైద్య శిబిరాల ద్వారా అందిస్తున్నారు, దానిలో భాగంగానే గట్టుసింగారం గ్రామంలో కూడా ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రజలకు బిపి. షుగర్ టెస్టులు. అదేవిధంగా జ్వరాలకు సంబంధించిన టెస్టులు. ప్రజలకి ఉన్నటువంటి ప్రత్యేక ఆరోగ్య సమస్యల మీద కూడా సీనియర్ ఏఎన్ఎం కృష్ణవేణి ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ, వారి యొక్క జబ్బులను బట్టి సలహాలు సూచనలు ఇస్తూ, మందులు పంపిణీ చేయడం జరుగుతున్నది. ఈ యొక్క ప్రత్యేకమైన వైద్య శిబిరాలను ప్రజలు సక్రమంగా సద్వినియోగం చేస్తున్నట్లు ఏఎన్ఎం కృష్ణవేణి తెలిపారు. అదేవిధంగా పై డాక్టర్ల సలహాలు, సూచనలను తప్పకుండా పాటిస్తూ, వారి యొక్క గైడెన్స్ ప్రకారం గా ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు, ప్రజలకు వైద్య సేవలు చేస్తున్నట్టు కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎం డి సునీత, ఆశ వర్కర్లు ధారా హైమావతి, బి వెంకట రమ ణ, పంచాయతీ కార్యదర్శి ఎస్ ఉపేందర్, గ్రామ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 24 (తెలంగాణ పత్రిక):**సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జన్నారం ప్రభుత్వాసుపత్రి హెల్త్ అసిస్టెంట్ కె.కమలాకర్ సూచించారు. గురువారం జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామంలో ఉన్న జడ్పీ పాఠశాల విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో పాఠశాల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు ఆయన సూచనలు చేశారు.

## వన్ డే అస్ సైంటిస్ట్ కార్యక్రమానికి ఎంపికైన గీతాంజలి హైస్కూల్ విద్యార్థి




**నర్సంపేట జులై 24 తెలంగాణ పత్రిక :**కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన్డే ఆస్ సైంటిస్ట్ కార్యక్రమానికి పట్టణంలోని గీతాంజలి హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం.హర్షవర్ధన్ ఎంపిక య్యారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. మన్ కీ బాత్ లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ విద్యార్థులు ప్రయోగశాలలో ఒకరోజు శాస్త్రవేత్తగా గడపాలని సూచించారు. ఈ క్రమంలో దేశంలోని సి ఎస్ ఐ ఆర్ కు చెందిన 37 ప్రయోగశాలల్లో జులై 21 నుంచి 25 వరకు ఈ అవకాశం కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపికైన హర్షవర్ధన్ హైదరాబాదులోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) కు చెందిన ఎన్ జి ఆర్ ఐ పరిశోధన కేంద్రంలోని పరిశోధన వాతావరణాన్ని పరిచయం చేయడం శాస్త్రవేత్తలతో చర్చించే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి ఎంపికైన హర్షవర్ధన్ ను గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 24 :**కోటగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (ఐటి శాఖ మాజీ మంత్రి) జన్మదిన వేడుకలను కేక్ కోసి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఒకరిని ఒకరు స్వీట్లు పంచిపెట్టుకొని కేక్ తినిపించుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా దేవేందర్ సమీర్ మాట్లాడుతూ.....మాజీ మంత్రి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని వేడుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఐటీ రంగంలో అనేక అభివృద్ధి పనులు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కేటీఆర్ కే దక్కుతుందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పనులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మోరే కిషన్ మాజీ ఎంపీటీసీ ఫారూక్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ దేవేందర్ ఆంజనేయులు యువ నాయకులు సమీర్ తెల్ల చిన్న అరవింద్ కప్పసంతోష్ గంగా ప్రసాద్ గౌడ్ మారుతి పటేల్ అహ్మద్ హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా రైతులకు బ్యాంకులు రుణాలివ్వాలి

**జిల్లా కలెక్టర్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ**



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 24 :**జగిత్యాల జిల్లాలోనీ రైతులకు రుణలిచ్చేందుకు బ్యాంకులు వివిధ రకాల ఆంక్షలు విధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కలెక్టర్ జోక్యం చేసుకుని రైతులకు రుణాలిచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సూచించారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు జీవన్ రెడ్డి లేఖ రాశారు.రాష్ట్రంలో రైతుల భూములకు సంబందించిన పట్టాదారు పాసుబుక్కులు తనఖా పెట్టుకోకుండానే బ్యాంకులు పంట రుణాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలున్నప్పటికి జగిత్యాల జిల్లాలో బ్యాంకులు రైతులకు తనఖా లేకుండా రుణాలు ఇవ్వడంలేదని వాపోయారు.అలాగే పట్టాదారు పాస్ బుక్కులు జారీ చేయబడినటువంటి అసైన్డ్ భూములకు సైతం పంట రుణాలివ్వాలన్నారు.పట్టాదారు పాస్ బుక్కులు బ్యాంకులో డిపాజిట్ లేకుండా, అలాగే పాస్ బుక్కులు కలిగిన ఆసైన్ భూములకు సంబందించిన రైతులకు పంట రుణలిచ్చేవిధంగా జిల్లా కలెక్టర్ లీడ్ బ్యాంక్ అధికారులు, వివిధ బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని జీవన్ రెడ్డి కలెక్టర్ కు సూచించారు.

## ఉపాధి హామీ పనుల ఆడిట్ ను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 24 (తెలంగాణ పత్రిక) :**జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో చేపట్టిన ఉపాధి హామీ పనుల ఆడిట్ ను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని ఈజీఎస్ స్టేట్ రిసోర్స్ పర్సన్ రవికుమార్ అన్నారు. గురువారం జన్నారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఈజిఎస్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల నుండి ఈజీఎస్ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఆగస్టు 4వ, తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఈజీఎస్ పనులపై ఆడిట్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగురుపీఠంలో విశేషపూజలు



**శివ్వంపేట/తెలంగాణ పత్రిక 23 :**ఆధ్యాత్మిక కేంద్రంగా నిర్మితమైన గూడూరు శ్రీగురుపీఠంలో ట్రస్టు చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో గురువారం పర్వదినం సందర్భంగా శ్రీదత్తాత్రేయ స్వామి, షిరిడి సాయినాథుని ఆలయంలో దివ్యమూర్తులకు విశేషపూజలు నిర్వహించడం జరిగినది. మధ్యాహ్నం సాయిబాబా ఆలయంలో హారతి నిర్వహించి స్వామి వారికి మహామంత్ర హావనము నిర్వహించడం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సోమ న్న గారి చంద్రశేఖర్ గౌడ్ మీనా దంపతులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు గురు పీఠం ట్రస్ట్ సభ్యులు రాజా గౌడ్, మీనా మహేష్ గౌడ్ దంపతులను శాలువాతో సత్కరించి స్వామి వారి మెమోట్ అందజేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,, కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, జంగం వెంకటేష్, నరేందర్, అర్జున్, బల్కంపేట్ భాస్కర్, సత్యనారాయణ గౌడ్,శ్రీగురుపీఠం ట్రస్టు సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన గ్రామీణ వైద్యులు



తుర్కపల్లి, జూలై 24 (తెలంగాణ పత్రిక) :తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నూతన ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి ,ఎంపీవో వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టు తునికి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల దిశ నిర్దేశం చేసిన మాజీ జడ్పీ చైర్ పర్సన్



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూలై 24 :జగిత్యాల రూరల్ మండలం కల్లెడ క్లస్టర్ లోని కల్లెడ,తక్క లపెల్లి,స ంగంపల్లి, సోమన్ పల్లె గుల్లపేట ,అనంతారం, హబ్సీపూర్ పోలాస,గుట్రాజ్ పల్లె గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి దిశ నిర్దేశం చేసిన జిల్లా మాజీ తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన సిద్ధంగా ఉండాలని మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్ళీ ఒకసారి ప్రజలు మోసపోకుండా కాంగ్రెస్ వైఫల్యాలు ఎండగట్టాలని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ రావు పాక్స్ చైర్మన్లు సందీప్ రావు మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ లు జక్కుల తిరుపతి బుర్ర ప్రవీణ్ సీనియర్ నాయకులు కమలాకర్ రావు,నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



తుర్కపల్లి, జూలై 24 (తెలంగాణ పత్రిక) :తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన కొంతం ప్రవీణ్ ప్రమాదంలో కాలు కోల్పోవడంతో ఆయన కుటుంబానికి భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు నాగాయపల్లి శంకర్, చెక్కల బిక్షపతి లు ఇద్దరు కలిపి ఒక క్వింటాల్ బియ్యాన్ని బాధిత కుటుంబానికి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతం తో కాడేద్దు మృత్యువాత



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూలై 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం పరిధిలోని, గుండెంగ గ్రామ శివారు అంజనేయ తండాకు చెందిన, బోడా బాలు అనే రైతుకు చెందిన కాడేద్దు, బుధవారం రాత్రి సమయంలో విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. బోడ బాలు వానాకాలం వ్యవసాయ పనులు, నాట్లు వేసే సమయంలో, తనకున్న రెండు ఎడ్లతో గోర్రు పనులకు వెళ్లి జీవన ఉపాధిని కొనసాగి స్తున్నాడు. తనకున్న రెండెడ్లలో ఒకటి మృత్యువాత పడడంతో రైతు బాలు జీవన ఉపాధి కోల్పోయినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశాడు.

## జన్నారం మండలంలోని అన్ని సమస్యలు పరిష్కరించాలి



జన్నారం భోజనపు సురేందర్ జూలై 24 (తెలంగాణ పత్రిక) :జన్నారం మండలంలో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జును మహిళా సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు పోతు విజయ శంకర్ కోరారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే బొజ్జు నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మండలంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. జన్నారం ప్రభుత్వాసుపత్రిని అప్గ్రేడ్ చేసి గైనకాలజిస్ట్,చిల్డ్రన్స్ స్పెషలిస్టులను నియమించి మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. కవ్వాల్ అభయారణ్యంలో భారీ వాహనాలకు అనుమతించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. జన్నారం పట్టణంతోపాటు అన్ని గ్రామాలలో రోడ్లు,డ్రైనేజీలు, మౌలిక సౌకర్యాలను కూడా కల్పించాలని ఆమె కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ అన్ని సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఆమెకు భరోసా ఇచ్చారు.

## గ్రామ సమస్యలు తెలియచేసిన గ్రామ ప్రజలు



గరిడేపల్లి (తెలంగాణ పత్రిక) జూలై 24:సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో సర్వరం గ్రామంలో వర్షాకాలం శీతాకాలం సీజన్ వచ్చింది గ్రామ పంచాయతి కార్యదర్శి కొత్తపల్లి నాగరాజు ను గ్రామ ప్రజల కలిసి మాట్లాడడం జరిగింది. ఆరోగ్యం, పారిశుద్ధ్యం, వ్యాధుల నివారణ చర్యలు, సమస్యలు దృష్టి లో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.గ్రామం లో మురికినీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు డెంగ్యూ మరియు సీజనల్ వ్యాధులు, దోమల పొగ నివారణ మందు చెత్త బండి, వీధి దీపాలు లాంటి సమస్యలు తెలియచేయడం జరిగింది ప్రత్యేక వనరులు కోసం గ్రామం లోని సమస్యలు మండల జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిమని గ్రామ ప్రజలు కోరారు.ఈ కార్యక్రమంలో చింతకాయల నాగేశ్వరావు, కొమరాజు భాస్కర్,రమేష్, బాలకృష్ణ,బాలసైదులు,వీరబాబు, కోటయ్య, జయమ్మ, చంద్రకళ,పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు పాల్థిన్ కవర్లు పంపిణి
### కాంగ్రెస్ యువనాయకుడు దేవేందర్ ఆధ్వర్యంలో



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూలై 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబా ద్ జిల్లా, కొత్తగూడ మండలం పరిధిలోని ముష్మి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యువనాయకుడు, బానోత్ దేవేందర్ వరి నాటు వేస్తున్న మహిళలకు పాల్థిన్ కవర్లు పంపిణి చేసి మానవత్వం చాటుకున్నారు. గురువారం మండలం లోని ముష్మి, బొత్తావని గూడెం, ముష్మి తండా మహిళలకు అందించారు. ఆయన మాట్లాడుతూ.. వర్షకాలంలో వ్యవసాయ పనులకు వెళుతున్న మహిళలకు పాల్థిన్ కవర్లు ఉపయోగపడుతాయాని అన్నారు.

# శ్రావణం శుభప్రదం ముహూర్తాలకు వేళాయె

■ నేటి నుంచి శ్రావణమాసం మోగునున్న కళ్యాణ వీణ





మణుగూరు జూలై24, తెలంగాణ పత్రిక :హిందూ సంస్కృతి సంప్రదాయాల్లో శ్రావణ మాసానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. అందుకే ఈ మాసాన్ని శుభాలు, పండుగల మాసం అని అంటారు. ఈ నెలలో అన్ని రోజులు శుభకరమే. నీ మాసం అంతా ప్రతి ఇల్లు నిత్య పూజలతో అలరారుతుంది. ఆలయాలన్నీ భక్తులతో కిక్కిర్సి పోతాయి. ఈనెల 25వ తేదీ (శుక్రవారం) నుంచి శ్రావణమాసం ప్రారంభం కానున్నది. మహావిష్ణువు జన్మ నక్షత్రమైన శ్రావణ నక్షత్రంలో వచ్చినందున ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు. మహాలక్ష్మికి ఎంతో ప్రీతికరమైన మాసం. మహిళలు వ్రతాలు,నోములు ఆచరిస్తుంటే మరోవైపు వివాహ, గృహప్రవేశాలు, పెద్దల శుభకార్యాలు చేపట్టమన్నారు. ప్రతి ఇల్లు మామిడి తోరణాలు, గడపకు పసుపు కుంకుమలు, ముత్తదువ తాంబూలాలు, వాయినాలు, వేడుకలతో కలకలాడే నెల ఇది. తోబుట్టువులకు పవిత్రమైన బంధాన్ని తెలుపుతూ చేతికి రక్షణ కట్టే రాఖీ పౌర్ణమి శ్రావణమాసంలోనే రానున్నది. సకల విద్యాలకు మూలమైన ఐగ్రీవ జయంతి శ్రావణ పౌర్ణమి రోజు వస్తుంది. శ్రావణ బహుళ అష్టమి రోజున ఇంటికి శ్రీకృష్ణుడు వస్తాడని నానుడి. ఇలా అనేక శుభ ముహూర్తాలతో పాటు పర్వదినాలకు నెలవు.ముహూర్తాలు ఇలా.. శ్రావణమాసం శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్న.. ఈనెల 26 నుంచి వివాహ ముహూర్తాలు ఉన్నాయి. శ్రావణమాసం ఆగస్టు 23 తో ముగియనున్నది. కానీ అమావాస్యమందు ఆగస్టు 18 వరకే శుభకార్యాలకు అనువుగా ఉంటుందని పండితులు తెలుపుతున్నారు. ఈనెల 26, 29, 30, 31, ఆగస్టు1,3,6,7,8,9,10,13,14,17,18 తేదీల్లో వివాహ ముహూర్తాలు ఉన్నాయి. వివాహాలు చేసుకునేందుకు కళ్యాణ్ మండపాలు, వసతి గృహాలను బుక్ చేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో వివాహాలు చేసుకోనున్నారు. శ్రావణమాసం పూజలకు విశేష ఫలితం. శ్రావణమాసంలో చేసే పూజలకు విశేషమైన ఫలితం ఉంటుంది. మూడు శక్తులైన మహాగౌరి, మహాలక్ష్మి, మహా సరస్వతి లను ఆరాధించటానికి, మంగళవారాల్లో మహా గౌరీ వ్రతాలు, శుక్రవారం లో వరలక్ష్మీ వ్రతాలు, శ్రావణ పౌర్ణమి రోజున గాయత్రీ పూజ, నూతన యజ్ఞోపవీధాలు, గాయత్రి జపాలు ఆచరిం చవలసిన మాసం. శ్రీకృష్ణుడు ఈ మాసంలోనే జన్మించడం విశేషం. శ్రావణ బహుళ అష్టమి రోజున కృష్ణాష్టమి పండుగ చేయడం ద్వారా ప్రతి ఇంటికి శ్రీకృష్ణుడు వస్తాడని నానుడి. ఈ మాసంలో సుబ్రమణ్య స్వామికి ప్రీతికరమైన నాగుల చవితి వ్రతం చాలా విశేషం అని మణుగూరు స్వయంభు శ్రీ శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవాలయం అర్చకులు అద్వైత్ శర్మ గురు స్వామి అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రైతులకు చేసిన మోసపూరిత హామీలపై నిలదీసిన బిజేపీ శ్రేణులు

■ బిజెపి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి





కొత్తగూడెం ఆర్ సి జూలై 24 (తెలంగాణ పత్రిక ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.జిల్లా కిసాన్ మోర్చా పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు జిల్లా సాధారణ పరిపాలన అధికారి ఏవో రామకృష్ణ కి వినతి పత్రం ఇచ్చిన భారతీయ జనతా పార్టీ నాయకులు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రి ఈ ప్రాంతనికి చెందిన వ్యక్తి అయిన రైతులకు ఒరిగింది ఏమీ లేదని సీతారామ కాలువ ఇరు ప్రక్కన ఉన్న రైతులు నీళ్ల లేక అహర్నిశలు కష్టాలు పడుతున్న నీళ్ళు తరలించకపోయే కార్యక్రమాలు చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఏ విధంగా స్పందించడం లేదని తీవ్ర విమర్శలు చేశారు, రైతులకు ఇస్తానన్న 15000 ఇవ్వకుండా 6000 మాత్రమే రైతులకు భరోసా కింద ఇవ్వడం ఎంతవరకు సబమని గత సంవత్సరంలో రెండు పర్యాయాలు రైతులకు ఎటువంటి పరిహారం ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యవసాయ శాఖ మంత్రిని సూటిగా ప్రశ్నించారు, మీ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎలక్షన్లు వచ్చినప్పుడే రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయకుండా కొంతమందికి రుణమాఫీ చేసి రైతులందరికీ రుణమాఫీ చేశామని అబద్ధపు మాటలు చెబుతున్నారని అన్ని విషయాలు రాష్ట్ర ప్రజల గమనిస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు, కేంద్ర ప్రభుత్వం రైతుల గురించి ఏ కార్యక్రమం చేసినా క్షేత్రస్థాయిలో రైతులకు చేరకుండా చూస్తున్న ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వమని విమర్శించారు రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ అధికారం తప్పక వస్తుందని రైతులను రాజు చేసే ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమని ఈ సందర్భంగా అన్నారు.రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు చిలుకూరి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తగినన్ని ఎరువులు ఉన్నాయని రైతులకు ప్రెస్ మీట్ ల ద్వారా చెబుతున్నారు కానీ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల అందకుండా చేస్తున్న దళారులు ఎవరని వారిపై ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు శూన్యమని ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని తీవ్రంగా విమర్శించారు.రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు ఏనుగు వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఏ పథకాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్దకు చేర్చడంలో పూర్తిగా విఫలమైనారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రైతులు ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పునిస్తారని భారతీయ జనతా పార్టీని ఆదరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు,రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు నాయకులు చిలుకూరి రమేష్, ఏనుగు వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు రంజిత్ పాల్వంచ మండల అధ్యక్షుడు రాపాక రమేష్, లక్ష్మీదేవి పల్లి మండలాధ్యక్షుడు గాంధీ నాయక మరియు రాష్ట్ర జిల్లా మండల నాయకులు భారతీయ జనతా పార్టీ క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.

## 20 వేల మంది నివాస సదుపాయం కోసమే అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీ



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 24 :జగిత్యాల జిల్లా కేంద్రంలో నీ అర్డివో కార్యాలయం లో అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీ మౌలిక సదుపాయాల కల్పన పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మౌలిక వసతుల కల్పన కోసం 34 కోట్లను మంజూరు చేయగా నీళ్లు, నీళ్ల ట్యాంకులు,డ్రైనేజీ,సెప్టిక్ ట్యాంకులు,కరెంటు,స్తంభాలు, మెయిన్ రోడ్డు లు తదితర వసతుల కోసం పనులు చేయడం జరిగింది.4520 ఇండ్ల కోసం అక్కడ నివసించే ప్రజలకు అత్యవసర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం,నేను,అధికారులు నిత్యం కృషి చేస్తున్నాం.విలీన ప్రాంతాలకు,అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్లు ఇటీవల మంజూరు చేయడం జరిగింది.20 కోట్ల నిధులతో మౌలిక సదుపాయాలు అయినహాస్పిటల్, స్కూల్స్, కమ్యూనిటీ హాల్, పోలీస్ స్టేషన్ ,బస్టాండ్, అంగన్వాడి కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్, పార్కులు, ఓపెన్ జిమ్ ,ఇలా అనేక సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది.ఇందిరమ్మ కాలనీ,అర్బన్ హౌసింగ్ కాలనికి అతి త్వరలోనే మౌలిక సదుపాయాలు కల్పిస్తాము.ప్రాథమిక సదుపాయాల కల్పనకు అవసరమైన స్థలాన్ని అధికారులు గుర్తించాలి.ప్రజలకు అనువైన స్థలంగా ఉండాలీ అన్నారు. సిడిఎంఏ ద్వారా అనుమతి రాగానే త్వరలోనే టెండర్లు కూడా పిలవడం జరుగుతుందనిఅధికారులు ఆదిశగా పనులు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అర్డివో మధుసూధన్,పీడీ హౌసింగ్ ప్రసాద్, కమిషనర్ స్పందన,ఎమ్మార్వో రామ్మోహన్,డి ఐ సర్వే విఠల్, డిఇ మిలింద్, ఎఇ లు అనిల్,శరన్, ఎస్ కె కన్సల్టెన్సీ రంగారెడ్డి,రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు





పరకాల నియోజకవర్గం జూలై 24 తెలంగాణ పత్రిక :బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గీసుగొండ మండలంలోని కోనయమకుల స్టేజీ వద్ద గీసుగొండ మండల పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు .కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి . తదనంతరం స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాష్ మాట్లాడుతూ ... ఉద్యమ నేత తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ... తెలంగాణకు భవిష్యత్ ఆశా కిరణం కేటీఆర్ అని కొనియాడారు. మండల బీ. ఆర్.ఎస్. పార్టీ యూత్ అధ్యక్షుడు శిరిసే శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేటీఆర్ జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఎంతో మంది అనాథాలకు సేవలందించారు అని,కేటీఆర్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు...ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు లాడే సంతోష్,పసుల రాజేందర్, చిరంజీవి,బింరావు,దనుంజయ్,సరంగం,నుయూత్ నాయకులు అజార్,సల్ల రాజుకుమార్, మంద రాజేందర్, లెనిన్,అన్వేష్, ప్రసాద్,చంటి,రాజేశ్వర్ రావు,డొలె రమేష్,జహీర్,కాందరి గోపాల్,మార్గం రాజు, శంకర్ రావు,మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, మాజీ సర్పంచులు,మండల యూత్ నాయకులు,బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు....

## కలెక్టర్ వర్షాన్ని లెక్కచేయకుండా సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలనుకళాశాల ప్రాంగణం ను సందర్శించారు

■ చదువుతోనే మహిళల భవిష్యత్తు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య రెడ్డి

■ రాత్రివేళ భద్రతా సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని





తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 24సంగారెడ్డి :మహిళా డిగ్రీ కళాశాల, వసతి గృహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య రెడ్డి విద్యార్థినులు, విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తును స్వయం సాధికారత వైపు తీర్చిదిద్దుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యరెడ్డీ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ వర్షాన్ని లెక్కచేయకుండా సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలనుకళాశాల ప్రాంగణం ను సందర్శించారు . కళాశాల ప్రాంగణం లో నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. చదువుతో నే మహిళలకు భవిష్యత్తు, భద్రత అని అన్నారు . వసతి గృహంలో సౌకర్యాలు ఎలాఉన్నాయి అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు .విద్యార్థుల హాజరును పరిశీలించిన కలెక్టర్, తరగతుల నిర్వహణ పద్ధతులు, అధ్యాపకుల వివరాలు ఆరా తీశారు. వసతి గృహంలో శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహిళా కళాశాలలో భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. రాత్రివేళ భద్రతా సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో ఉన్నాయా అని ప్రశ్నించారు . సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల అన్నారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వసతిగృహ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అరుణాబాయి , సంగారెడ్డి తాసిల్దార్ జయరామ్, వసతి గృహ సంక్షేమ అధికారి కల్పన ,సిబ్బంది పాల్గొన్నారు

# దేశ ప్రజల మనుగడకు కమ్యూనిస్టులే దిక్సూచి

- ప్రజా ఉద్యమానికి నా జీవితం అంకితం
- కొత్తగూడెం గొంతుకనవుతా
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం
- కూనంనేని సాంబశివరావు
- పట్టణంలో భారీ ర్యాలీ
- ఎరుపెక్కిన గూడెం వీధులు




**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 24 జూలై ( తెలంగాణ పత్రిక) :** కొత్తగూడెం : దేశప్రజల మనుగడకు కమ్యూనిస్టులే దిక్సూచి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావుఅన్నారు. గురువారం స్థానిక పద్మశాలి భవన్లో కొత్తగూడెం పట్టణ 27 మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ బజార్ సెంటర్ నుండి భజనమందిర్ వరకు ఐదువేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళలున్యత్యాలతో అలరించారు. పట్టణంలోని అన్ని కార్మిక వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దీంతో కొత్తగూడెం వీధులన్నీ ఎర్రజెండాలతో రెపరెపలాడాయి. సభా ప్రాంగణం వద్ద అరుణ పతాకాన్ని కూనంనేని ఆవిష్కరించిన అనంతరం అమరులకునివాళ్లర్పించారు. మునిగడప వెంకటేశ్వర్లు, కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ఈ ప్రాంతంతో 45 ఏళ్ల అనుబంధం ఉందని, ఈ సుదీర్ఘ రాజకీయప్రస్థానంలో అనేక ఆటుపోట్లు చవిచూసి ప్రాణాలకు తెగించి పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. కమ్యూనిస్టు ఐఖ్యబలంతో అనేక కాలనీలను నిర్మించామని, ఇప్పుడు ఆ కాలనీల్లో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు నా పై ఉన్న ప్రేమానురాగాలకు కట్టుబడి ఉంటాని,తనపై నమ్మకంతో ఎంఎల్ఎగా రెండు పర్యాయాలు గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడిసర్కార్ కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తోందని, వాటిని తిప్పికొట్టాలన్నారు. మోడిపాలను వ్యతిరేకంగా ఈనెల 9న ఇచ్చినసమ్మె పిలుపు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించబడే అంశమని, వేలది మంది కార్మికులు రోడ్లపైకి వచ్చి నిరసనతెలిపారని చెప్పారు. ఓట్ల రాజకీయాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారు, ప్రశ్నించేవారిని జైళ్లలో పెడుతూ ఇడి, సిబిఐఐటిపేరిట డబ్బుతీసేందుకు కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. గత ఎన్నికల్లో అతితక్కువ శాతం ఓట్లు వచ్చిన వారేపాలిస్తున్నారని, ఎన్నికల్లో దామాషా పద్ధతిలో ఓట్లను లెక్కించి దాని ప్రకారమే పదవులు ఇవ్వాలన్నారు. కొత్తగూడెం పూర్తిగాపారిశ్రామిక ప్రాంతమని, ఇక్కడి అనేక మంది కార్మికులు జీవనం సాగిస్తుంటారని, కార్మికుల శ్రేయస్సుకు కమ్యూనిస్టు పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే దేశంలోఎక్కడా లేని విధంగా కొత్తగూడెం కేంద్రంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు మార్గం సుగమమైందన్నారు. కాలనీలు,తండాలు, బస్తీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని, అందుకు పనులు కూడా సాగుతున్నాయన్నారు. పలురకాల నిధులను తెప్పించి మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలో జరగబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ పార్టీని అగ్రభాగాన నిలిపి కొత్తగూడెంలో ఎర్రజెండాను మరోసారి ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతాభివృద్ధికి ఎంతో మంది కమ్యూనిస్టు నాయకులు త్యాగాలు చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగుదామన్నారు. సిపిఐ పోరాటాల ఫలితంగా 1 లక్ష 50 వేల ఎకరాలకు పోడు భూములకు పట్టాలొచ్చాయని, ఎంతో కాలంగా ఇల్లు స్థలాల కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టుల కలను త్వరలో నెరవేరుస్తామని, ఇప్పటికే స్థల సేకరణ జరిగినందున దానిని వీలైన పద్ధతిలో ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ కమ్యూనిజానికి అంతంలేదని, ఎర్రజెండా నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటుందన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం చిరస్మరణీయంగా ఉందని, రాబోయే వందేళ్లపాటు పేదల పక్షానే పోరాటాలు చేస్తుందని చెప్పారు. స్థానిక ఎన్నికల సమరానికి ప్రతీ కమ్యూనిస్టు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, చలిగంటిశ్రీనివాసరావు, రమణమూర్తి, వంగా వెంకట్, లక్ష్మీ పతి, వీరస్వామి, కందుల భాస్కర్, గెద్దాడ నగేష్, కరీష రత్నకుమారి, గద్దలరాజయ్య, లక్ష్మీ, భాగం మాధవరావు, దారా శ్రీనివాస్, మాజీ వార్డు కౌన్సిలర్లు ఈసఫ్, మాచర్ల శ్రీనివాస్, చారీ, విజయ్,మునిగడప పద్మ, ధర్మరాజు, నేరేళ్ల రమేష్, బత్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యేడాదైనా పరీక్షా ఫలితాలు ప్రకటించరా

- మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్లక్ష్య వైఖరి వీడాలి.
- దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి కుంభాల రమేష్ డిమాండ్



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 24 (తెలంగాణ పత్రిక):** వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలందించేందుకు నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, ఎఎన్ఎంల నియామకానికి పరీక్ష రాసి యేడాదైనా ఎందుకు ఫలితాలు ప్రకటించలేదని, వారి సేవలు ఎంతో కీలకమని దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి కుంభాల రమేష్ అన్నారు. వివిధ విభాగాలలో 6269 పోస్టులను శాశ్వత ప్రాతిపాదికన భర్తీ చేయాలని గత ఏడాది వైద్య ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ వెలువరించి ప్రయోజనం లేదన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కుంభాల రమేష్ మాట్లాడుతూ గత ఏడాది క్రితం వైద్య ఆరోగ్య శాఖ నుండి నోటిఫికేషన్ వెలువరించిన తర్వాత అందుకు సంబంధించిన అభ్యర్థుల పరీక్షలు పూర్తయిన వెంటనే మూడు నాలుగు నెలల్లో భర్తీ చేస్తామని ప్రకటించ్రు కానీ ఇప్పటివరకు కూడా ఫలితాలు రాకపోవడంతో అభ్యర్థులు ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంతవరకు నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నా చేసేవారు కానీ ఇప్పటి పరిస్థితి చూస్తుంటే ఉద్యోగాల కోసం రాసినటువంటి పరీక్షలకు ఫలితాలను విడుదల చేయాలని ధర్నా చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. 1,284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు గత ఏడాది నవంబర్ 10న పరీక్ష జరుగగా 23,323 మంది హాజరయ్యారు. అలాగే 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు 40,423 మంది అభ్యర్థులు నవంబర్ 17న పరీక్ష రాశారు. 732 ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 పోస్టుల కోసం నవంబర్ 30న 24,578 అభ్యర్థులు అలాగే డిసెంబర్ 29వ తేదీన 1931 ఏఎన్ఎం పోస్టులకు 20వేల 600 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనారు. లక్ష మందికి పైగా అభ్యర్థులు వైద్య శాఖలో పరీక్ష రాసి సంవత్సరం అవుతున్నా ఫలితాలను ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు సెక్రటరీతో మాట్లాడి వివరణ కోరి.. వెంటనే అభ్యర్థుల అందరికీ ప్రొవిజినల్ మెరిట్ లిస్టులను విడుదల చేసి సెలక్షన్ ప్రాసెస్ పూర్తి చేయాలని డిమాండ్ చేశా మన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా నాయకులు ప్రసాద్, కనకయ్య, సతీష్, బాబా మొకరముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# టియుడబ్ల్యూజె అనుబంధ ఐజెయు తృతీయ మహాసభలు విజయవంతంగా ముగిశాయి

- టియుడబ్ల్యూజె జిల్లా మహాసభ విజయవంతం చేసిన ప్రతి జర్నలిస్టుకు ధన్యవాదాలు
- టియుడబ్ల్యూజె వనపర్తి జిల్లా అధ్యక్షులు మాధవరావు
- టియుడబ్ల్యూజె ఎలక్ట్రాన్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులుగా గౌడుగు బాలవర్ధన్






**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 24 పెబ్బేరు:** జర్నలిస్ట్'ల ఐక్యతను చాటుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో జర్నలిస్ట్'ల సమస్యలపై గళం ఎత్తడానికి టియుడబ్ల్యూజె అనుబంధ ఐజెయు తృతీయ మహాసభ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వనపర్తి టియుడబ్ల్యూజె అనుబంధ ఐజెయులో నూతన కమిటీలు వేయడం జరిగింది. వనపర్తి జిల్లాలో మూడు కమిటీలుగా వేయడం జరిగింది. ఆ కమిటీలు: టియుడబ్ల్యూజె జిల్లా కమిటీ, టియుడబ్ల్యూజె నియోజకవర్గ కమిటీ, టియుడబ్ల్యూజె టౌన్ కమిటీలకు ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. అందులో భాగంగా పెబ్బేరుకు టియుడబ్ల్యూజె అనుబంధ ఐజెయు ద్వారా సభ్యులను నూతన కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.వనపర్తి జిల్లా టియుడబ్ల్యూజె: ఉపాధ్యక్షులు గోరటి రమేష్'ను వనపర్తి జిల్లా టియుడబ్ల్యూజె సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక చేశార.వనపర్తి జిల్లా టియుడబ్ల్యూజె ఎగ్జిక్యూటివ్ మెంబర్లు: పి.గోపాలకృష్ణ, కిరణ్ కుమార్ గౌడ్, అతిక్ పాషా, టీజీ.శ్రీకాంత్, బలపాల.రమేష్, శంకర్ టియుడబ్ల్యూజె వనపర్తి జిల్లా ఎలక్ట్రాన్ మీడియా ఉపాధ్యక్షులుగా గౌడుగు బాలవర్ధన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు: జి.మన్యం, సొప్పరి ప్రకాష్, చింతకాయల రమేష్, పెరమాల భాస్కర్'లను టియుడబ్ల్యూజె సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.టియుడబ్ల్యూజె వనపర్తి నియోజకవర్గ కమిటీల ప్రధాన కార్యదర్శిగా పి.బాలరాజ్, ఉపాధ్యక్షులుగా పరశురామ్, నస్రుద్దీన్,సహాయ కార్యదర్శులుగా నాగరాములు, విభూతి కుమార్'లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా పెబ్బేర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గౌడుగు బాలవర్ధన్ మాట్లాడుతూ టియుడబ్ల్యూజె అనుబంధ ఐజెయు పెబ్బేరు జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో పదవులు ఇవ్వడం సంతోషంగా ఉంది అన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్, జిల్లా అధ్యక్షులు మాధవరావు, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు, నియోజకవర్గ అధ్యక్షులు విజయ్, సీనియర్ పాత్రికేయులు బాలస్వామి, ఊషన్న, నారా శ్రీనివాసులు, పోలిశెట్టి బాలకృష్ణ, పౌర్ణ రెడ్డి, జి.శ్రీనివాస్ రావ్, జిల్లా కమిటీ సభ్యులకు పెబ్బేరు టియుడబ్ల్యూజె అనుబంధ ఐజెయు సభ్యుల తరుపున హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

# హత్యాయత్నం కేసులో నిందుతురాలికి 3 సంవత్సరాల జైలు శిక్ష 1000 రూపాయల జరిమాన




**వేములవాడ,జూలై,24, తెలంగాణ పత్రిక :**హత్యాయత్నం కేసులో నిందుతురాలికి 03 సంవత్సరాల జైలు శిక్ష,1000 రూపాయల జరిమాన విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ గురువారం రోజున తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.ఎల్లారెడ్డిపేట్ మండలం నారాయణపూర్ కు చెందిన కోనేటి రవి,రాజమని దంపతుల కూతురు ప్రేమలత ప్రేమ వివాహం చేసుకోవడానికి బొర్రోజు జనార్దన్ కూతురు సహకరించిందనే అనుమానంతో తిప్పపూర్ వార్డ్ వేములవాడకు చెందిన బొర్రోజు జనార్దన్ తండ్రి రగున్నాథం ఇంటికి వచ్చిన కోనేటి రవి భార్య రాజమని బొర్రోజు జనార్దన్ కూతురితో మాట్లాడతానని నమ్మించి బిల్డింగ్ పైకి తీసుకెళ్లి కిందకు తోసేసి చంపడానికి ప్రయత్నం చేయగా బొర్రోజు జనార్దన్ కూతురికి తీవ్ర గాయాలు కాగా బొర్రోజు జనార్దన్ తేదీ 7/2/2020. రోజు వేములవాడ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ మాలకొండ రాయుడు కేసు నమోదు చేయగా దర్యాప్తు అధికారి అయిన సి.ఐ వెంకటేష్ దర్యాప్తు అనంతరం కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సి ఎం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్ లు కోర్టు లో సాక్ష్యులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపునలిఅడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి వాధించగా కేసు పూర్వపాలను పరిశీలించి అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాధవ్ నిందుతునికి 3 సంవత్సరాల జైలు శిక్ష,1000 రూపాయల జరిమాన విధించినట్లు వేములవాడ టౌన్ సి.ఐ వీర ప్రసాద్ తెలిపారు. పైకేసులో నింధితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు ఎస్.ఐ మాలకొండ రాయుడు,అప్పటి సిఐ వెంకటేష్,ప్రస్తుత సి.ఐ వీర ప్రసాద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి, సి ఎం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, ఎస్ఎంఎస్ కానిస్టేబుల్ మధుసుదన్ కోర్ట్ కానిస్టేబుల్ సురేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారులి

# వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి డీసీపీ మధుకర్ స్వామి



**దుబ్బాక, జూలై24 (తెలంగాణ పత్రిక):**ఈనెల 26న దుబ్బాక పట్టణంలోనిఆర్యవైశ్య భవన్ లో ఏర్పాటు చేసే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి డీసిపి మధుకర్ స్వామి తెలిపారు.వైద్య శిబిర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అఖిల్ రాజ్ ఫౌండేషన్, దుబ్బాక పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని సూచించారు. మెగా వైద్య శిబిరానికి కిమ్స్ ఆసుపత్రి, ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో ముఖ్యంగా క్యాన్సర్, చిన్నపిల్లల నిపుణులు, కంటి, దంత, ఆర్థోఫిట్, న్యూరో మహిళలకు సంబంధించి కార్పొరేట్ వైద్యులతో పాటు 26 మంది వైద్యులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇట్టి మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రముఖ వ్యాపార వేత్త చింతరాజు, నల్ల శ్రీనివాస్, కూర వేణుగోపాల్, వెనిశెట్టి సుభాష్, పడకంటి రాజు, కూర ప్రభాకర్, దుబ్బాక మెడికల్ అసోసియేషన్ యూనియన్ నాయకులు వడ్లకొండ శ్రీధర్, బింగి ప్రభాకర్, సమీర్, భూపాల్ అవదూత జగదీశ్, అఖిల రాజు పౌండేషన్ సభ్యులు ఇనుప రవి, కీసరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడింది

- స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి
- మానకొండూర్ లో మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహ సమావేశం





**కరీంనగర్ టౌన్,జూలై24(తెలంగాణ పత్రిక) :**మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహ సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల్ల ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటు పడిందని అన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కారు మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదు అని అన్నారు. ప్రజలు బిజెపి వైపే ఉన్నారని కార్యకర్తలందరూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈసారి ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బొంగోని శ్రీనివాస్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతి రాజు, రావుల శంకరాచారి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణచారి,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, పుట్టినరోజు సందర్భంగా

- కేక్ కట్ చేసిన. టిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు






**కొత్తగూడెం ఆర్ సి జూలై 24 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పెల్లి మండల కేంద్రంలోని. టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు,రేగా కాంతారావు, పిలుపు మేరకు నియోజకవర్గం ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరావు, నాయకత్వంలో కొట్టి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్,జన్మదిన వేడుకలు,లక్ష్మీదేవిపల్లి మండలం కేంద్రం లో గల శ్రీ దాస్ ఆంజనేయ స్వామి సన్నిధిలో పూజ కార్యక్రమం నిర్వహించి,అనంతరం మండలం కేంద్రంలో కేక్ కట్ చేసి, కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్ నందు పాలు పండ్లు బ్రేడ్ పంపిణీ చేయడం జరిగింది,మరియు అనాధ ఆశ్రమంలో వృద్దులు సమక్షంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో,కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దాము,మరియు లక్ష్మీదేవిపల్లి బిఆర్ఎస్, పార్టీ నాయకులు పాల్గొన్నాడం జరిగింది.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని మర్యాదగాపూర్వకంగా కలిసిన

- యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, కోదాడ శ్రీనివాసు యాదవ్. మంద హనుమంతు మాదిగ



**కొత్తగూడెం ఆర్ సి జూలై 24 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. కొత్తగూడెం క్లబ్బులో. వికలాంగుల మహా గర్జన సనహాసభకు విచ్చేసిన మన్యశ్రీ మందకృష్ణ మాదిగని మర్యాదగాపూర్వకంగా కలిసి. శాలవతో సత్కరించిన. తెలంగాణ ఉద్యవ ంకారుడు. యాదవ సంఘం ముద్దుబిడ్డ. బీసీలకు ముందుండే నాయకులు. మన కోదాడ శీనన్న. మంద కృష్ణ మాదిగిని సత్కరించడం జరిగింది. యొక్క కార్యక్రమంలో. మంద హనుమంతు మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ




**బిక్నూర్ టౌన్, జూలై 24 ( తెలంగాణ దినపత్రిక ) :**భిక్కనూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో 56 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి సి ఎం ఆర్ ఆఫ్ చెక్కులు 40 లబ్ధిదారులకు పంపిణీ కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్వో సునీత ఎంపీడీవో కిరణ్ కుమార్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ మండల జనరల్ సెక్రెటరీ తిరుమలేష్ పొన్నాల రంజిత్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి నర్సింహులు సీనియర్ సీనియర్ సభ్యులు రెడ్డి గారి రమేష్ రెడ్డి బసవ రెడ్డి నాయకులు గ్రామ అధ్యక్షులు బిజెపి నాయకులు లబ్ధిదారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు కృషి కైరిగూడ లో కార్డెన్ సర్చ్ 50 వాహనాలు 17 లీటర్ల గుడుంబా పట్టివేత

- రెబ్బెన సిఐ బుద్దె స్వామి

**తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :**నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్ చేపడుతున్నామని రెబ్బెన సీఐ బుద్దే స్వామి పేర్కొన్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఏఎస్పి చిత్తరంజన్ అదేశాల మేరకు రెబ్బెన మండలంలోని కైరిగూడ గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ.. రెబ్బెన మండలంలోని కైరిగూడ గ్రామంలో ఇంటింటికి తనిఖీలు చేపట్టగా, 10 లీటర్ల గుడుంబా, నెంబర్ ప్లేట్ లేని 05 ద్విచక్ర వాహనాలు, మొత్తంగా 50 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోగా, సరైన ధృవపత్రాలు లేని వాహనాలకు చేలన్స్ విధించారు. రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, నేరాల నియంత్రణకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్డెన్ సెర్చ్ లో రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్, తిర్యానీ ఎస్సై శ్రీకాంత్ లతో పాటు 20 మంది పోలీస్ సిబ్బందితో తనిఖీలు చేశామన్నారు.

## పచ్చునూర్ గ్రామ ప్రభుత్వ భూమి పై కబ్జా దారుల కన్ను



కరీంనగర్ టౌన్,జూలై24(తెలంగాణ పత్రిక)మానకొండూర్ :మండల కేంద్రం లోని పచ్చునూరు గ్రామం దళితుల కు చెందిన సర్వే నెంబర్ 614సి/1 లో గల 18 ఎకరాల ప్రభుత్వ భూమిని రెడ్డి సామజిక వర్గానికి చెందిన పలువురు కన్నేసి ఇష్టానుసారంగా సాగు చేసుకుం టున్నారు. ఈ విషయం గ్రహించిన గ్రామ దళితులు ఇట్టి విషయం పై ప్రశ్నించగా సదరు కబ్జా దారులు దురుసుగా ప్రవర్తించడం జరిగింది. ధీంతో ఇరువర్గాల మధ్య గొడవకు దారి తీసింది. ఈ నేపథ్యంలో సదరు సాగు కొనసాగిస్తున్న వ్యక్తులు ప్రశ్నించిన దళితులపై పోలీసులకు పిర్యాదు చేసారు. ఈ విషయమై గ్రామ దళితులు మాట్లాడుతూ ఇట్టి భూమి పూర్వకాలం నుండి పచ్చునూర్ గ్రామానికి చెందిన దళితులకు చెందినదని, కాలక్రమేణా నీరు లేకపోవడంతో ఎటు వంటి సాగు కి నోచుకోలేదని ఇప్పుడు మాత్రం కొంతమంది రెడ్డి సామజిక వర్గ వ్యక్తులు కావా లనే ఈ భూమి పై కన్నేసి దళితులకు చెందకుండా విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని వాపోయారు. స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే ఈ విషయాన్ని పరిశీలన చేసి దళితులకు చెందిన ప్రభుత్వ భూమి ని తిరిగి పచ్చునూర్ గ్రామ దళితులకే అందించాలని కోరారు.

## ప్రధాని కానుకగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

■ బిజెపి మండలం అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్



వీణవంక ప్రతినిధి, జులై 24( తెలంగాణ పత్రిక) :మోదీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమం వీణవంక మండలాలో ఎల్బాగంగారం,బేతిగల్లరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోనీప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న దాదాపు 20వేల విద్యార్థిని విద్యార్థులందరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సైకిళ్లను అందించడం గొప్ప విషయమన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాల లో 10వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థుల ప్రయాణ, రవాణా కష్టాలు అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల ప్రయాణ రవాణా సౌకర్య కోసం ప్రభుత్వ స్కూల్లో చదువుకునే విద్యార్థులు కాలర్ ఎగరేసుకొని ప్రభుత్వ స్కూల్ విద్యార్థిని చెప్పుకునే రోజులు రావాలని పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు
జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కుల సంపత్ రావు,సిలివేరు గణపతి, మడికొండ వెంకటేష్ , బాపన్న,మధునయ్య, పోలు ఓదెలు, దేవేందర్ రెడ్డి, రాజారామ్, బూత్ అధ్యక్షులు సందీప్. శ్రీకాంత్ రెడ్డి, ఐల్లయ్య, శ్రీకాంత్,రాజేశ్వర్ రావు, మల్లేష్, కార్యకర్తలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

■ ఆగస్టు 1, వ తారీఖున హుజూర్నగర్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సు

■ ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ రాక



ఎమ్మార్పీఎస్ (ఎం ఎస్ పి) రాష్ట్ర తొగర్రాయి గ్రామ నాయకులు యలమర్తి రాము కోదాడ : జూలై 24 :కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామ ఎమ్మార్పీఎస్ (ఎం ఎస్ పి) గ్రామ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువు, వికలాంగులకు గత ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులకు ఒంటరి మహిళలకు 2000 నుండి 4000, వికలాంగులకు 4000 నుండి 6000 పెంచుతామని మాట ఇచ్చి ఇప్పటివరకు పెంచలేదని దీనిపై తీవ్రంగా ఖండిస్తూ డిమాండ్ చేస్తూ ఆగస్టు 1, వ తారీఖున హుజూర్నగర్ నందు నిర్వహిస్తున్నటువంటి ఎమ్మార్పీఎస్ (ఎం ఎస్ పి ) జిల్లా సదస్సు కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ రానున్న నేపథ్యంలో కోదాడ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజలు జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మాదిగ ఎం ఎస్ పి తొగర్రాయి గ్రామ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము తెలిపారు.

## శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఉండకండి: తహశీల్దార్



నార్సింగి జులై 24 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ షేక్ కరీం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మండల పరిధి గ్రామాలలో చాలా ఇళ్లు శిథిలావస్థలో ఉన్నాయని,ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులు అలాంటి ఇండ్ల స్థితి గతులను తెలుసుకోవాలని ఆదేశించారు. శిథిలమైన ఇళ్లలో ఉన్న వారిని అవకాశం ఉంటే వారి బంధువుల వద్ద,షెల్టర్ కు గానీ లేదా స్థానిక పాఠశాలకు తరలించాలని ఆదేశించారు. గత ఏడాది జప్తి శివునూరులో ఒక ఇల్లు కూలిపోయే స్థితిలో ఉంటే వారిని వారి బంధువుల ఇంటికి తరలించామని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని పాత ఇండ్ల పై వాతావరణం వల్ల కూలిన ఇళ్ల ఏమైనా ఉంటే వాటి పై ప్రతి రోజు నివేదికను తహశీల్దార్ కార్యాలయానికి అందించాలని అన్నారు. తమ పరిధిలోని సహాయక చర్యలు తప్పకుండా చేపడతామని అన్నారు. మండల ప్రజలు పారిశుధ్యం పై చొరవ చూపాలని, ఇంటి పరిసరాలలో నీరు చెత్త నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వానాకాలం లో రోగాలు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, నీరు నిలువ ఉంటే వాటి వల్ల దోమల వ్యాప్తి చెంది ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆరోగ్య పరిరక్షణ కొరకు పారిశుధ్యం తో పాటు తగిన జాగ్రత్తలు పాటించాలని తహశీల్దార్ షేక్ కరీం కోరారు.

## నేడు రైతు వేదికలో ఆయిల్ ఫామ్ పై రైతులకు అవగాహన



నార్సింగి జులై 24 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శుక్రవారం రైతు వేదికలో ఆయిల్ ఫామ్ పై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం ఉంటుందని వ్యవసాయ విస్తీర్ణ అధికారి విజృంభణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సమావేశానికి జె.డి,జిల్లా ఉద్యానవన అధికారి ప్రతాప్ సింగ్, హెచ్.ఒ రచన, హెచ్.ఒ సంతోష్ ఆయిల్ పామ్ పై అపారానుభవం గల సాంకేతిక సలహాదారు డా.వైఎస్ రంగనాయకులు మరియూ ప్రాజెక్టు మేనేజర్ కృష్ణ రావు పాల్గొనబోతున్నారని తెలిపారు. అనంతరం ఆయిల్ ఫామ్ పై రైతులకు అవగాహన ఉంటుందని అన్నారు. సమావేశానికి రైతులు హాజరై బంగారు జీవితానికి బాటలు వేసే ఆయిల్ ఫామ్ పంట యొక్క ప్రయోజనాలను తెలుసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

■ బాలింతలకు కేసీఆర్ కిట్లు పంపిణీ
■ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు దిశానిర్దేశం
■ మాజీ ఎమ్మెల్యే రసమయి





ఇల్లంతకుంట జూలై 24 తెలంగాణ పత్రిక :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలోబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్"కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అనంతరం బాలింతలకు కేసీఆర్ కిట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రాజరాజేశ్వర గార్డేన్ లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశానికి మానకొండూర్ మాజీ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ ఆగమైతది అనుకున్న హైదరాబాద్ ను ఆర్థిక ప్రగతిలో అగ్రగామిగా తీర్చిదిద్దిన అలుపెరగని శ్రామికుడు అని అన్నారు. తన చెమటను, తన రక్తాన్ని తన మేధస్సును తెలంగాణ ఎకనమిక్ ఇంజన్ కు ఇంధనంగా మలిచి. యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన దార్శనికుడు కేటీఆర్ అన్నారు. పల్లె నుంచి కాంగ్రెస్ పతనానికి నాంది పలకాలనికార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండి ఎంతటి ఒత్తిడినైనా ఎదురొని, స్థానిక సంస్థ ల ఎన్నికల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ వార్డు మెంబర్లను కైవసంచేసుకొనేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మనం పరాజయం పొందినప్పటికీ నుండి ప్రతి ఒక్క కార్యకర్త తీవ్రమైన అవమానాలు ఎదురొనడంతోపాటు ఏ ఒక్క కార్యాలయంలో బీఆర్ఎస్ కార్యకర్తలకు అధికారులు పనులు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్లా జిల్లా మాజీ జెడ్పివైస్ చైర్మేన్ సిద్దం వేణు. మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహరెడ్డి సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి, ప్యాక్స్చైర్మేన్ రొండ్ల తిరుపతి రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా చెరుకు రాజిరెడ్డి,గొడుగు తిరుపతి,ఉడుతల వెంకటేశం,కేవీ ఎన్ రెడ్డి,తూటి పర్శరాములు,గొడిశెల జితెందర్ గౌడ్..ఒగ్గు నర్సయ్య,తడ్కపెల్లి భూమయ్య,ఎంర్ర చందన్ కూనబొయిన రఘు , మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

■ రాజన్న కు కోడెమొక్కు చెల్లించిన బిఆర్ఎస్ శ్రేణులు
■ గిఫ్ట్ ఎ స్మైల్ లో భాగంగా బాలింతలకు కెసిఆర్ కిట్ అందజేసిన నాయకులు





వేములవాడ, జూలై,24, తెలంగాణ పత్రిక :బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి తారక రామారావు జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వేములవాడ రాజరాజేశ్వర స్వామికి కోడెమొక్కు చెల్లించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చల్మెడ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గిఫ్ట్ ఎ స్మైల్ లో భాగంగా బాలింతలకు 200 ల కెసిఆర్ కిట్ లను అందజేశారు. ఈ సందర్భంగా బాలింతలు మాట్లాడుతూ కేటీఆర్ జన్మదిన సందర్భంగా కెసిఆర్ కిట్లను అందజేయడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం లోకి రావడం ఖాయమని, ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్ లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నాయకులు నరాల దేవేందర్,
వాసాల శ్రీనివాస్, నీలం శేఖర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ప్రేమ్ చారి, మల్లేశం, వెంకట్ రెడ్డి, ముద్రకోల వెంకన్న, కొండ కనుకయ్య, సుంకపాక రాజు, రవిచంద్ర గౌడ్, కమలాకర్ రెడ్డి, అంజద్ పాషా, పర్వేజ్, ఉమర్, రఫీ, పోతు అనిల్ కుమార్, మంత సందీప్, సాయి పటేల్, మిద్దె
వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

■ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే







తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని రెబ్బెన మండలం వంకులం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి తరగతి గది, వంటశాల, ఆహారం నాణ్యత, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో మధ్యాహ్నం భోజనం అందించాలని, ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. బడి వయసు గల పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదని, బడి వయసు పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలు చేర్పించాలని తెలిపారు. విద్యార్థుల పఠన సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాలను పరీక్షించారు.
అనంతరం మండలంలోని కైర్ గాం గ్రామంలో గల పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసి మందుల గది, వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామంలో జ్వర పీడితులను గుర్తించి వారికి వెంటనే వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యా నెలలు నిండిన గర్భిణులను సుఖ ప్రసవం కొరకు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి తమ క్లస్టర్ పరిధిలోని గ్రామాలలో ఆశ కార్యకర్తలతో కలిసి పర్యటించి ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల ఆరోగ్య వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతా రాం, తహసిల్దార్ సూర్యప్రకాష్, మండల విద్యాధికారి వెంక టేశ్వర్లు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజా, అల్పాహార వితరణ



కరీంనగర్ టౌన్,జూలై24(తెలంగాణ పత్రిక)కరీంనగర్: లో కేటీఆర్ జన్మదినం సందర్భంగా స్థానిక మార్కెట్ లోని వెంకటేశ్వర ఆలయంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమం, బయట కూరగాయలు అమ్మే వారికి అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్ ఎల్ సి నారదాసు లక్ష్మణ్ రావు హాజరై మాట్లాడుతూ ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ యువతి యువకుల ఆశాకిరణం సమర్ధవంతమైన యువ నాయకుడు కేటిఆర్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు , రాబోవు రోజుల్లో కేటిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అనేక నూతన విధి విధానాలతో ముందుకు వెళ్తూ యూత్ ఐకాన్ లా యువతకు దిక్సూచి గా నిలవాలని ఆకాంక్షించారు, వారి జన్మదినం సందర్భంగా ఆ దేవుడు తనకి ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలను కలిగించాలని ఆకాంక్షించారు. జిల్లా మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ యూత్ ఐకాన్ బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గతంలో బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు తెలంగాణ రాష్ట్రాన్ని ఐ టీ రంగంలో యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన కల్పింపుటలో ప్రపంచంలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచారని రాబోవు రోజుల్లో కూడా ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ గా కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర విద్యార్థులను యువతను ముందుండి నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు మా అందరికీ కేటీఆర్ మార్గదర్శకులుగా ఉంటూ మమ్మల్ని అనేక రంగాలలో ముందుకు నడిపిస్తున్న యువ నాయకుడు కేటీఆర్ కి ఆ దేవుడు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు కలిగించాలని రాబోవు రోజుల్లో కేటీఆర్ తెలంగాణ రాష్ట్రానికి సీఎం గా చూడాలని యువత కోరుకుంటుందని తెలియచేసారు,లాంగ్ లైవ్ కేటీఆర్ అని నినదించారు.
మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని అన్నారు, వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుంకిశాల సంపత్ రావు ,శాతవాహన యూనివర్సిటీ బీ ఆర్ ఎస్ వీ ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్ , బీ ఆర్ ఎస్ యూత్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు,నగర బీ ఆర్ ఎస్ వీ అధ్యక్షులు బొంకూరి మోహన్ , వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు పబ్బతి శ్రీనివాస్ రెడ్డి ,దూలం సంపత్ గౌడ్, నారదాసు వసంతరావు, ఆరే రవి గౌడ్ , వడ్లకొండ పరుశరామ్ , చొక్కారపు చంద్రం , సురేందర్, అన్వేష్ ,అంజి , సతీష్ , మహేష్ , శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర కాంప్లెక్స్ మీటింగ్ హాజరైన జిల్లా విద్యాధికారి





గంగాధర జులై 24 (తెలంగాణ పత్రిక) : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా విద్యాధికారి చైతన్య జైన్ గురువారం గంగాధర మండల కేంద్రంలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ మీటింగ్ కు హాజరయ్యారు. గ్రంథాలయ కమిటీలు, నిర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించి పలు సూచనలు చేశారు. చదవడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, సమాజంలో నిర్మాణాత్మక వ్యక్తిగా తీర్చిదిద్దుతుంది అని, చదివే అలవాటును ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థుల్లో పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచన చేశారు. సమాజంలో డిమాండ్ గా ఉన్న ఆంగ్ల మాధ్యమం మీద ఎక్కువగా శ్రద్ధ చూపించాలని, ఆంగ్లం నేర్పిస్తే ప్రపంచాన్ని చుట్టిరావచ్చు అని పిల్లల్లో ప్రేరణ కల్పించారు. మండలంలో విద్యాధికారి ప్రభాకర్ రావ్ సుమారు 689 నూతన ప్రవేశాలు పెంపొందించడం శుభసూచకమని, అనుకుంటే సాధించలేనిది ఏది లేదు అని తెలిపారు. పుస్తకాల బరువుపై వారు చేస్తున్న కృషి అభినందనీయం అని, త్వరలో ఆ ప్రయోగ పరిశీలన కోసం రాష్ట్ర స్థాయి బృందం రాబోతుందని వారి కృషిని అభినందించారు. పాఠశాలల్లో గ్రంథాలయ స్థితిగతులపై టీచర్లతో చర్చించి, వెంటనే ఆ దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయులు ఉంటారని సమాజానికి తెలపడంలో ప్రగతి, మార్కులు, విద్యార్థుల ప్రవర్తన మార్పు, సృజనాత్మకత, భాగస్వామ్యం సూచికలుగా నిలుస్తాయని ఆ దిశగా ఈ విద్యా సంవత్సరం అందరం కలిసి ముందుకు వెళ్దామని అన్నారు. కరీంనగర్ లో ఇప్పటికే మార్పు ప్రారంభం కావడం శుభ సంకేతంగా పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు తో పాటు రిసోర్స్ పర్సన్ శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆషాడం అమావాస్య శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి జన్మదినం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి

■ పెబ్బేరు పట్టణంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 24:** పెబ్బేరు మండలంలో ఆషాడం అమావాస్య శ్రీ శ్రీశ్రీ చౌడేశ్వరి దేవి జన్మదినం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆషాడం అమావాస్య శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి జన్మదిన సందర్భంగా పెబ్బేరు పట్టణం పిజెపి క్యాంప్ దగ్గర వెలసిన శ్రీశ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి, సుగురు గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, కుంకుమార్చన, బోనం అలంకరణ, పల్లకి సేవ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు



ఇవ్వడం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం నుండి కుంకుమ కంకణాలు చౌడేశ్వరి దేవి ఆలయం దగ్గర భక్తులకు ఇవ్వడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలో మహిళలు పాల్గొని విజయవంతం చేశారు సాయంత్రం అమ్మవారి ఊరేగింపులో భాగంగా భజన మహిళల కోలాటం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన భక్తాదులకు తోగుట వీర క్షత్రియ సంఘం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుగురు గ్రామ క్షత్రియ సంఘం, పెబ్బేరు బిజెపి క్యాంప్ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ సభ్యులు విజయవంతం నిర్వహించారు.

# గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

**మఠంపల్లి, జూలై 24(తెలంగాణ పత్రిక) :** మఠంపల్లి మండల సి పి ఎం కమిటీసమావేశం ఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన స్థానిక పార్టీ ఆఫీసులో గురువారం జరిగింది. ఈ సమావేశంలో..సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య.పాండు నాయక్. మాట్లాడుతు ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదని స్వంత ఖర్చు పెట్టుకుని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయించాల్సి వస్తుందని అన్నారు. గురువారం.స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ మోటార్లు కాలిపోతే మరమ్మతులు జరిపించాలంటే అందుకు అయ్యే ఖర్చు కార్యదర్శులే భరించాల్సి వస్తుందన్నారు. వీధిలైట్లు



వెలగకపోయినా కొత్త లైట్లు వేయించడం ఏ సమస్య వచ్చిన పరిష్కారం బాధ్యత కార్యదర్శులకు అప్పగించడంతో నిధులు లేక సొంత ఖర్చులతో పనులు చేస్తూ అప్పుల పాలవుతున్నారన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని కుక్కల బెడద తీవ్రంగా ఉందని అన్నారు. మనుషులపై కుక్కలు దాడి చేయడంతో పాటు గొర్రెలు మేకలను చంపుతున్నాయని కుక్కల బెడదను నివారించాలన్నారు. గ్రామ కార్యదర్శులకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచులు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కాకపోవడంతో అప్పుల పాలయ్యారని వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మా లోతు బాలు నాయక్ మండల.కమిటీ సభ్యులు సయ్యద్ రణ మియా జాల తిరుపతయ్య.బి శంబయ నున్న గోపుల.లక్ష్మమ్మ

# రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుంది

- ప్రజల సొమ్మును దోచుకొంటున్న పాలకులు
- నియోజకవర్గంలో మట్టి మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా
- అరుగ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం
- బి ఆర్ ఎస్ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహ రెడ్డి







**మఠంపల్లి, జూలై 24(తెలంగాణ పత్రిక) :**తెలంగాణ రాష్ట్రంలో రాక్షసులు రాజ్యమేలు తున్నారని, రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని బి ఆర్ ఎస్ హుజుర్ నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వంటెద్దు నరసింహరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన మఠంపల్లిలో బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం బి ఆర్ ఎస్ విస్తృత సమావేశం మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య అధ్యక్షతన శ్రీలక్ష్మి నరసింహఫంక్షన్ హాల్లో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ వంటెద్దు నరసింహరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి పద్దేనిమిది నెలలు అవుతున్న అమలు చేయడం లేదని తీవ్రంగా విమర్శలు చేశారు. ఎస్సి, ఎస్టీ, బి సి, యూత్ డిక్లరేషన్ గాలికి వదిలేసారని ఆయన అన్నారు. రైస్ మిలర్ల వద్ద మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 12వేల కోట్ల రూపాయలు వసూలు చేశారని ఆయన ఆరోపించారు. కె సి ఆర్ ముఖ్యమంత్రి గా సమయంలో రైతును రాజును చేశారని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను అప్పుల పాలు చేసి ఆత్మహత్యలు చేసుకునేలా చేస్తున్నాడని రైతు భీమాకు రాం రాం పలికాడని అన్నారు. ప్రతి మహిళ కు రెండు వేల ఐదు వందలు ఇస్తానని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణమని చెప్పి బస్సుల సంఖ్య పెంచలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏహామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. బి ఆర్ ఎస్ కార్యకర్తలు గ్రామాలలో అమలు కాని ఆరు గ్యారంటీల గురించి ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కె ఎల్ ఎన్ రెడ్డి,మాజీ జడ్పిటిసి జగన్ నాయక్ మాజీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొలహలం కృష్ణంరాజు,జిల్లా నాయకులు ఇస్లావత్ బాలాజీ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి భూక్యా అశోక్ నాయక్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పల్లె మట్టయ్య, బి సి సెల్ మండల అధ్యక్షులు నాగయ్య,మైనారిటీ అధ్యక్షులు మిర్చి సుభాని, కొండేటి సుధాకర్ రెడ్డి, భద్రం రాజు రామారావు, సీనియర్ నాయకులు భూక్యా మాన్ సింగ్ నాయక్,
మల్లారపు గోపి, బానోతు కోట,డాక్టర్ బడేసా, మాజీ సర్పంచ్ చందర్ రావు,వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, యూత్ సభ్యులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పునర్వసు నక్షత్రం సర్వ శ్రేష్ఠం

■ సీతారాముల వారి కళ్యాణం నిర్వహించడం పూర్వజన్మ సుకృతం

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జులై 24** :బి.హెచ్.ఇ.యల్,యం.ఐ.జి-1,రామాలయం లో ఈ రోజు గురువారము తేది:24-07-25 న శ్రీరాములు వారి పునర్వసు నక్షత్రం సందర్భముగా,శ్రీ సీతారాముల కళ్యాణం ఉదయము గం?9.30 ని?లకు నిర్వహించడం జరిగింది.అనంతరము అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కల్యాణంలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ వారు తెలిపారు, స్వామివారి కళ్యాణం ప్రతినెల పునర్వసు నక్షత్రము







నందు జరుపుతామని కమిటీ వారు తెలుపచ్చారు, అలాగే గుడి ఆవరణంలో అభయ ఆంజనేయ స్వామి 36 అడుగుల విగ్రహము (నెలకోల్పుతామని) ప్రతిష్ట చేస్తాము అని ఆలయ కమిటీ తెలియజేశారు, అందుకుగాను విరాళాలు స్వీకరిస్తు న్నామని ఆంజనేయ స్వామి నమూనా ప్రతిమను దర్శనార్థం ఉంచారు, అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు గాను ఎం ఐ జి నివాసి ఇంటి నంబరు 725 సాయినాథన్ స్వామివారికి 50,000/- వేల రూపాయలు విరాళముగా కమిటీ వారికి అందజేశారు, ప్రతి నెల పునర్వసు నక్షత్రం నందు శ్రీ సీతారాముల కళ్యాణము జరుపుతామని అందరూ కుటుంబ సమేతంగా శ్రీ సీతారాముల కళ్యాణములో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ కోరుతున్నారు,

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి





■ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**నర్సంపేట జులై 24 తెలంగాణ పత్రిక :**ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నెక్కొండ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు ,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో



విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పంద నతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ,నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్,
ఎస్.ఐ మహేందర్, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోతంగల్ జెడ్.పి. హై స్కూల్ లో డ్రగ్స్ నియంత్రణ, సైబర్ మోసలపై అవగాహన



**పోతంగల్ తెలంగాణ పత్రిక జూలై 24 :** పోతంగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోటగిరి ఎస్సై సునీల్ డ్రగ్స్ నియంత్రణ,సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు డ్రగ్స్ అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. సైబర్ మోసగాళ్ల ఫోన్లకు ఓటిపి వచ్చిందని ఫోన్ చేసి మోసం చేస్తారని అన్నారు. ఫోన్లకు ఓటిపి నంబర్లు వచ్చాయని ఫోన్ చేస్తే ఓటిపి నంబర్లు చెప్పవద్దని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సాధించి అనుకున్న గమ్యాన్ని చేరి తల్లిదండ్రుల కోరికలు నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి ద్వారానే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం
## జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :**పదోన్నతి ద్వారానే పోలీసులకు గుర్తింపు దానితో మరింత ఉత్సాహంగా ఉంటారని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు.కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధి పలు విభాగాల్లో పదోన్నతి పొందిన పోలీస్ అధికారులకు ఎస్పీ కాంతిలాల్ పాటిల్



ఐ.పి.ఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన పోలీస్ అధికారులు1. తులసి రామ్, (ఎ.ఎస్.ఐ నుండి ఎస్సైగా పదోన్నతి ), లింగాపూర్ పోలీస్ స్టేషన్ 2. జాఫరుద్దీన్ ( ఏ.ఆర్.ఎస్.ఐ నుండి ఆర్.ఎస్.ఐ గా పదోన్నతి.) ఎ.ఆర్. హెడ్ క్వార్టర్స్, ఆసిఫాబాద్.3. వి.రాము ( హెడ్ కానిస్టేబుల్ నుండి ఏ.ఎస్.ఐ గా పదోన్నతి) రెబ్బెన పోలీస్ స్టేషన్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని, ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని అన్నారు. ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని ఈ సందర్భంగా ఎస్పీ గారు తెలియజేశారు.

## పాఠశాల భద్రతకు సీసీ కంట్రోల్
### పాపిరెడ్డిగూడ ప్రభుత్వ పాఠశాలలో సోలార్ సీసీ కెమెరాలు ఏర్పాటు

■ తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, సిబ్బందికి, యువకులచే అందజేత



**కేశంపేట మండలం, జూలై 24 (తెలంగాణ పత్రిక):**పాపిరెడ్డిగూడ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భద్రతా పరిరక్షణకు దోహదపడేలా సోలార్ ఆధారిత సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ





కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి చొరవ తీసుకున్నారు. పాఠశాల ప్రధాన ద్వారం, తరగతి గదులు, మెయిన్ ప్రాంగణం తదితర ముఖ్య ప్రాంతాల్లో కెమెరాలు అమర్చారు.ఈ సదుపాయాన్ని ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి గ్రామ యువకుల సహకారంతో అందజేయడం విశేషం. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినా పనిచేసేలా ప్రత్యేకంగా సోలార్ ఆధారిత వ్యవస్థను ఎంపిక చేశారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, "కెమెరాల ద్వారా విద్యార్థుల హాజరు, క్రమశిక్షణ, భద్రతపరమైన అంశాలపై పర్యవేక్షణ బలోపేతం అవుతుంది. ఈ తరహా చర్యలు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వాతావరణం తీసుకువస్తాయి," అన్నారు.ఈ సందర్భంగా తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ స్కూళ్ల స్థాయిలో వసతులు కలిగి ఉండాలంటే, గ్రామస్థాయి సహకారం అవసరం. విద్యార్థుల భద్రతపై ఎవరి నిర్లక్ష్యమూ ఉండకూడదు," అన్నారు.ఆమెకు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరిగేలా పర్యవేక్షించాలి

■ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాన్

**కామారెడ్డి జిల్లా, జూలై 24 (తెలంగాణ పత్రిక)** :గాంధారి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ఆకుల బాలయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిల్లర్స్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయినందున మిగతా నిర్మాణం కూడా వేగవంతం చేయాలని



లబ్ధిదారుకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఎక్కడ కూడా ఇసుక మరియు మొరం సమస్య లేదని ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యతగా ఇండ్లను నిర్మించుకొని త్వరగా గృహప్రవేశాలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను ప్రారంభించడానికి డబ్బులు ఇబ్బందిగా ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందస్తు రుణం అందించాలని లబ్ధిదారులు ఐకెపి గ్రూపులో లేకపోతే గ్రూపులో చేర్చి మరీ రుణాలను అందించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరిగేలా పర్యవేక్షించాలని హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డి మరియు ఏఈ హౌసింగ్ స్వర్ణలతను ఆదేశించారు.

### మాజీ ఎంపీ వొడితల రాజేశ్వరరావు వర్ధంతి లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**వీణవంక ప్రతినిధి, జులై 24( తెలంగాణ పత్రిక) :**మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ (సింగాపురం)వొడితల రాజేశ్వరరావు 14వ వర్ధంతి కార్యక్రమం హుజూరాబాద్ పట్టణంలోని బోర్నపల్లి క్రాస్ వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు, మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండి సాహెబ్ హుస్సేన్, హుజురాబాద్ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, జమ్మికుంట మండల, పట్టణ అధ్యక్షులు పరుశురాం రావు, సుంకరి రమేష్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు పెద్ది కుమార్, నాయకులు సిద్దపల్లి మహిపాల్ రెడ్డి,ఈదునూరి పైడి కుమార్, కంకణాల జగదీష్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, జున్నుతుల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

■ బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ కుటుంబానికి అండగా నిలిచినా ఎమ్మెల్యే



గంగాధర జులై 24 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి భర్త తాళ్ల రవి గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో అప్పులు చేసి గ్రామంలో అభివృద్ధి పనులు చేయించారు. పనులకు సంబంధించి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం డబ్బులు చెల్లించక పోవడంతో అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటూ చేసిన అప్పులు తీర్చే మార్గం లేక మనస్థాపానికి గురై గత పది రోజుల క్రితం క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే అలగే తాళ్ళ రవిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి భరోసా కల్పించారు. ఇచ్చిన భరోసా ప్రకారం రవి చికిత్స కోసం దాదాపు 4 లక్షల రూపాయలు ఖర్చులు కాగా ఎమ్మెల్యే సత్యం పూర్తిగా ఖర్చులు భరించి రవికి చికిత్స చేయించారు.బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సర్పంచ్ కుటుంబం అని చూడకుండా పార్టీలకు అతీతంగా మానవత్వంతో రవికి చికిత్స చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు అభినందనలు వెల్లువెత్తాయి. తమ కుటుంబానికి అండగా నిలిచి అన్ని విధాలుగా ఆదుకున్న మేడిపల్లి సత్యం కు తాళ్ల రవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా వీణవంక లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

■ మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి



వీణవంక ప్రతినిధి, జులై 24( తెలంగాణ పత్రిక).:వీణవంక మండల కేంద్రంలో గురువారం మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, కేటీఆర్ జన్మదిన వేడుకలను బారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుతూ ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రాబోవు ఎన్నికలలో బిఆర్ఎస్ విజయం ఖాయమని, కేటీఆర్ ఐటీ మంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఐ టి క్లబ్ గా మార్చారని , అధునాతన పద్ధతులలో ఐటీ రంగం అభివృద్ధి గాన్చిందని, కెసిఆర్ వారసుడుగా తెలంగాణలో పేరుగాంచిన రాజకీయ నాయకుడని, రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రానికి కాబోయే సీఎం అని, యువ నాయకులకు దిక్సూచిఅని, ఈనాటి ఐటీ రంగానికి పునాదులు వేసిన ఘన చరిత్ర కేటీఆర్ కే దక్కుతుందని, కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ, బిఆర్ఎస్ మండల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మెన్ వాల బాలకిషన్ రావు , మాజీ జడ్పీటీసీ వనమాల సాధవ రెడ్డి , పాక్స్ ఛైర్మెన్ విజయ్ భాస్కర్ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ లత శ్రీనివాస్ ,కామిడి శ్రీనివాస్ రెడ్డి , మాజీ సర్పంచులు,ఎంపిటీసీలు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పులుసం భరత్ కుమార్ మృతి

■ పులుసం భరత్ కుమార్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన, పులుసం భరత్ కుమార్ మృతి చెందగా, పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి. ఆయన మాట్లాడుతూ.. భరత్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తగా, పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనేవాడని, ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వ్యాఖ్యానించారు. ఆయన లేని లోటును తీర్చలేమని, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తూ.. నివాళులర్పిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పులుసు పుష్పలత శ్రీనివాస్, కొత్తగూడ మాజీ జెడ్పిటిసి పులుసం సరోజన, పాపయ్య మాజీ సర్పంచ్, కత్తుల వెంకన్న గ్రామ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్. కందుల సందీప్ కాంగ్రెస్ పార్టీ ఎన్ రోలర్, సోషల్ మీడియా విభాగం,మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ ఆలూరి రాజు, గ్రామ కమిటీ నాయకులు, తదితరులు నివాళులు అర్పించారు.

## ఈనెల 26వ తేదీన ఉచిత క్యాన్సర్ స్కానింగ్ పరీక్షలు




కామారెడ్డి, జులై 24 (తెలంగాణ పత్రిక) :జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కిమ్స్ ఆస్పత్రి సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.మధు దేవర శెట్టి సూచించారు. గురువారం ఆయన స్థానిక రోటరీ క్లబ్ భవనంలో మీడియాతో మాట్లాడారు. ఈనెల 26న కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో కళాభారతి ఆడిటోరియంలో ఉచిత కంటి పరీక్షను నిర్వహిస్తున్నట్లు వివరించారు.క్యాన్సర్?ను ముందుగా గుర్తిస్తే చికిత్స చేసుకునే అవకాశం ఉందన్నారు. కొత్త టెక్నాలజీతో క్యాన్సర్ ట్రీట్మెంట్ సులభమైందన్నారు. క్యాన్సర్ పరీక్ష చేసుకోవడానికి భయపడవద్దని సూచించారు. క్యాన్సర్?ను పూర్తిగా అరికట్టలేమని, తగ్గించే ప్రయత్నం చేయవచ్చన్నారు. క్యాన్సర్ లక్షణాలు అనేక రకాలుగా ఉంటాయన్నారు. రొమ్ములో గడ్డలు కావడం, నోటిలో గడ్డలు కావడం, ఎక్కువకాలం దగ్గు ఉండటం లాంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా మామోగ్రఫీ ఎక్స్ రే, ఎండోస్కోపి, అల్ట్రా సౌండ్ లాంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సాధారణంగా ఈ పరీక్షలు చేసుకుంటే రూ.17,100 ఖర్చు అవుతుందని, ప్రస్తుతం ఈ క్యాంప్ ద్వారా ఉచితంగా చేసుకోవచ్చన్నారు. పరీక్షకు వచ్చే ముందు తినకుండా రావాలని సూచించారు. రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి, ఐఎంఏ వారి సహకారంతో ఈ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు.
ఉచిత క్యాంప్ కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శంకర్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జైపాల్ రెడ్డి, ఐఎంఏ సెక్రెటరీ డా. అరవింద్, రోటరీ సెక్రటరీ కృష్ణహరి, డా.గీరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య



నిర్మల్ జిల్లా లోకేశ్వరం జులై 24 (తెలంగాణ పత్రిక): తన కూతురి పెళ్లి కోసం చేసిన అప్పులు చెల్లించలేక మద్యానికి బానిసై తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మన్మద్ గ్రామానికి చెందిన గంధిరి భోజన్న(45) గత రెండు సంవత్సరాల క్రితం తన కూతురు ప్రవళిక కు వివాహం చేసాడు. పెళ్లి నిమిత్తం చేసిన అప్పులు తీర్చలేక రోజూ మదనపడేవాడు. ఈ క్రమంలోనే మధ్యానికి బానిసయ్యాడు. ఇక అప్పులు తీర్చే దారి లేకపోవడంతో మనోవేదనకు గురై బుధవారం నాడు భార్య లక్ష్మి పొలం పనులకు వెళ్లిన అనంతరం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య గందిరి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అశోక్ తెలిపారు.

## కేటీఆర్ జన్మదిన సందర్భంగా. అమ్మ అనాధ ఆశ్రమంలో అన్నదానం చేసిన

■ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జయరామ్ నాయక్





కొత్తగూడెం ఆర్ సి జూలై 24 (తెలంగాణ పత్రిక ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని హేమచంద్రపురం గ్రామపంచాయతీ నందు అమ్మ అనాధ(శయంలో. కేటీఆర్ జన్మదిన సందర్భంగా. అన్న దాన కార్యక్రమం చేసిన. తెలంగాణ ఉద్యమకారుడు. జయరామ్ నాయక్ . ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని నినాదంతో. గత మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న విశ్వామిత్ర చౌహాన్ కేటీఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా అమ్మ అనాధాశ్రమం ఆవరణంలో అంజీర ఎర్రచందనం మొక్కలు నాటడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్. దిండిగల రాజేందర్, ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమం నాయకులు. భూపతి శ్రీనివాసరావు. అమ్మ అనాధశ్రయ నిర్వాకులు. అమ్మ తేజ. పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాజాపూర్ గ్రామంలోనిధులు ఉన్న అసంపూర్తిగా పల్లె దవాఖాన భవనం






చిన్న శంకరంపేట జూలై 24 (తెలంగాణ పత్రిక): చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో గత ప్రభుత్వం ప్రతి పల్లెలో వైద్య సేవలు అందాలనే ఉద్దేశంతో 20 లక్షల తో భవనం మంజూరు చేశారు. ప్రభుత్వం మారడంతో చేసిన పనులకు నిధులు ఉన్న అసంపూర్తిగా నిలిచిపోయింది ఈ విషయంపై పిఆర్.ఏఈ విజయకుమార్ వివరణ కోరగా గుత్తేదారు ఎందుకు ఆపేసారో తెలియదు అంటూ సమాధానం ఇచ్చారు ఈ భవనం పాఠశాల ఆవరణలో కట్టడం వల్ల అసంపూర్తిగా ఉన్న ఈ భవనం.పిల్లలకి ఇబ్బంది కరంగా ఉందని గ్రామస్తులు తెలిపారు ఇప్పటికైనా ఎం.ఎల్.ఎ మైనంపల్లి రోహిత్ గారు స్పందించి పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు

## టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు



సంగారెడ్డి జూలై 24 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలో టీఎన్జీవో ఆధ్వర్యంలో బోనాల వేడుకలు గురువారం నిర్వహించారు. సంఘం భవనం నుంచి శ్రీ నల్లపోచమ్మ ఆలయం వరకు మహిళా ఉద్యోగులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లారు. అలాగే మహిళలతో పాటు మగవారు కూడా పోతురాజుల విన్యాసాలు మరియు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. టీఎన్జీవో ఉద్యోగులందరూ కలిసి ఊరేగింపుగా అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, కార్యదర్శి రవి, ఉద్యోగులు పాల్గొన్నారు. అమ్మవారికి అమావాస్య రోజు కానుకలుగా అందరూ భక్తిశ్రద్ధలతో మంచిగా చూడాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన

■ చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. భూపతి శ్రీనివాస్



కొత్తగూడెం ఆర్ సి జూలై 24 (తెలంగాణ పత్రిక ) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చంద్రుగొండ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కెరటం తెలంగాణ ప్రజల ఆశాకిరణం కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుమారుడి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా జరపడం జరిగింది,ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ చంద్రగొండ మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సంగుడి రాఘవులు ఉపాధ్యక్షులు భూపతి శ్రీనివాస్ రావు జిల్లా నాయకులు భూపతి రమేష్, సూరా వెంకటేశ్వరరావు, మేడ మోహన్ రావు నల్లమోతు వెంకటనారాయణ చాపలవడుగు రామరాజు కే లో శ్రీనివాస్ వంకాయలపాటి బాబురావు శ్రావణ్,భాషా తదితరులు పాల్గొన్నారు,

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి




ఎల్లారెడ్డి, జులై24(తెలంగాణ పత్రిక):కామారెడ్డి లోని ప్రైవేట్ హాస్పిటల్ లో లింగంపేట్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సతీష్ అనే యువకునికి డెంగ్యూ వలన ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా కుటుంబ సభ్యులు సదాశివ నగర్ మండలం ధర్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు కృష్ణకర్ రావును సంప్రదించంగా ఆయన మానవత దృక్పథంతో అత్యవసరంగా 30వ సారి రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని,ప్రతీ ఒక్కరు జీవితంలో ఒక్క సారైనా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా రక్తదాతల సేవాసమితి ప్రతినిధులు శివకుమార్,శ్రీధర్,శ్యామ్ రావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను వేధిస్తే ఖబర్దార్

■ బీసీ బిల్లు పై నోరుమెదపని కౌశిక్ రెడ్డిని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు రాళ్లతో కొట్టే పరిస్థితి వస్తుంది...
■ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ వార్నింగ్...
■ పీసీసీ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత హుజూరాబాద్ నియోజకవర్గంలో తొలి పర్యటన.



జమ్మికుంట జూలై 24 (తెలంగాణ పత్రిక) :పీసీసీ ఉపాధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి హుజూరాబాద్ నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కు గురువారం జమ్మికుంట పుర పరిధిలో ని కొత్తపల్లిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను వేధిస్తే...తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి స్వయంగా నియోజకవర్గానికి ఏమీచేయలేకపోయినా కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు అందించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కమలాపూర్ లో ప్రజలకు కల్యాణలక్ష్మీ చెక్కులు అందిస్తే స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెక్కుల కాలం పూర్తి అయిపోయిన తర్వాత ఇచ్చాడంటే ఎంత నిర్లక్ష్యమో అర్థం చేసుకోవచ్చు అని ఎద్దేవ చేశారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోయిందని కారుకు ఉన్న నాలుగు చక్రాలను నలుగురు పీక్కు పోయారని కారు డ్రైవర్ ఫామ్ హౌస్ లో పన్నాడని ఇకనైనా కౌశిక్ రెడ్డి ఇతర పార్టీల గురించి మాట్లాడడం మానేసి తన పార్టీలో ఉన్న పరేషాన్ పట్టించుకోవాలని సూచించారు .ఇకనైనా టిఆర్ఎస్ పార్టీ బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్లపై స్పందించకుంటే కౌశిక్ రెడ్డిని నియోజకవర్గంలోని బీసీలు రాళ్లతో కొట్టి తరిమేసే పరిస్థితి వస్తుందని తీవ్రంగా దుయ్యబట్టారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ యోగెలుస్తుందని ,పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తుంచుకొని నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ నాయకులతో కలిసి గెలిపించుకునే బాధ్యత మాదే అని అన్నారు.అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా, నియోజకవర్గ బాధ్యులు, జిల్లా నేతలను కలుపుకుని గెలిపించడానికి కృషి చేస్తానని, చెప్పారు.
ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా .చుట్టూ 100 గ్రామాల నుండి వైద్యం కోసం వచ్చే జమ్మికుంట ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని ,ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తో మాట్లాడి ఆస్పత్రిలో కావలసిన సదుపాయాలు ఏర్పాటుచేయిస్తానన్నారు.వ్యాపార కేంద్రమైన జమ్మికుంట నుండి హైదరాబాదుకు లోగడ నిత్యం బస్సులు నడిచేవని వాటిని కూడా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి బస్సుల పునరుద్ధరణకు చొరవ చూపిస్తానని ,బస్సులు ప్రారంభమైన మొదటి రోజు తానే స్వయంగా హైదరాబాద్ నుండి జమ్మికుంటకు బస్సులో ప్రయాణిస్తానని జమ్మికుంట ప్రజలకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరుకాలవీరేశలింగం, పొనగంటి మల్లయ్య ,ఎగ్గని శ్రీనివాస్ ,ఎర్రబెల్లి రాజేశ్వరరావుల తోపాటుకాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలుపాల్గొన్నారు.

## విశ్వ హాస్పిటల్ వారికి నోటీసు జారీ చేయండి

■ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించిన కమిషనర్
■ శిథిలావస్థకు చేరిన గృహాలను ఖాళీ చేయండి
■ మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 24 (తెలంగాణ పత్రిక): పట్టణంలోని 23,28 వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్గురువారం పర్యటించారు. మొదటగా 23 వార్డులో పర్యటించి వార్డులో ఉన్న విశ్వ హాస్పిటల్ వారు మురికి కాలువపై స్లాబ్ ఏర్పాటు చేయటం వలన వర్షపు నీరు ప్రవాహానికి అడ్డంకిగా ఉన్నందున వెంటనే వారికి నోటీసులు జారీ చేసి అట్టి స్లాబ్ ను తొలగించి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. బల్దావా కాంప్లెక్స్ దుకాణాదారులు దుకాణాలలో వెలువడిన చెత్తను కింద వేయుట గమనించి వెంటనే వారికి జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 28 వార్డులో పర్యటిస్తూ శిథిలావస్థకు చేరిన గృహాలను ఖాళీ చేయాలని వర్షాల కారణంగా శిథిలావస్థకు చేరిన గృహాలు కూలి ప్రాణాపాయం కలిగే అవకాశం ఉంటుందని కావున వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని వార్డు ప్రజలకు సూచించారు. వార్డులో పర్యటిస్తున్న సమయంలో కలీల్ అనే ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారుడి పునాది స్థాయిలో ఉన్నటువంటి నిర్మాణ పనులను పరిశీలించారు. వార్డులో నూతన సీసీ రోడ్డు వేయాలని కౌన్సిలర్ మల్లికార్జున్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం శివశక్తి కాలనీలో వర్షపు నీరు నిలిచాయన్న ఫిర్యాదు మేరకు వెళ్లి పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, మల్లికార్జున్, ఎఈఈ పృథ్వి టీపిఓ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకుంటా రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట జులై 24 తెలంగాణ పత్రిక :చెన్నారావుపేట మండలం కోనాపురం, కాల్ నాయక్ తండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈదుల శ్రీకాంత్,లావుడ్యా సుమన్,లావుడ్య వెంకటేష్,గుగులోత్ వీరన్న,బానోత్ రమేష్,బానోత్ నవీన్ . బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ అధ్యక్షతన బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు%శా%.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యాయమని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు.గతంలో ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ దుంక దువ్వ రంజిత్ ,మండల ప్రధానకార్యదర్శులు మురహరి విజయ్ ,కిసారి సాంబరాజు , గుగులోత్,వీరు,బానోత్ రాజు, దరంస్కోత్ మహేందర్,కృష్ణ, బాస రోహిత్,తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in

# వీణవంక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కరీంనగర్ సిపి గౌష్ ఆలం ఐపీఎస్

- సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎస్సై ఆవుల తిరుపతి కి అభినందనలు
- 40 మంది విద్యార్థులకు గొడుగుల పంపిణీ







**వీణవంక ప్రతినిధి, జులై 24( తెలంగాణ పత్రిక) :** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ గురువారం వీణవంక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ మరియు వీణవంక పోలీస్ స్టేషన్ ఎస్సై ఆవుల తిరుపతి కమీషనర్‌కు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అంతేకాకుండా వీణవంక మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల లోని 6 నుండి 10వ తరగతి వరకు గల దాదాపు 40 మంది విద్యార్థులకు పోలీసు తరుపున గొడుగులను అందజేశారు.కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మండల పరిధిలోని రద్దీ ప్రాంతాలు, ముఖ్యమైన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన (10) సీసీ కెమెరాలను పోలీసుస్టేషన్ లో పోలీసు కమీషనర్ ప్రారంభించారు. వాటి ఏర్పాటుకు కృషి చేసినందుకు ఎస్సై ఆవుల తిరుపతినిఅభినందించారు.తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు.ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామాల వారీగా పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,

వారి కదలికలను ఎప్ప టికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూ తన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకో వాల ని ఆదేశించారు.ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్ , పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఎస్సై ఆవుల తిరుపతి, సిబ్బందిని పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్య క్రమ ంలో జమ్మికుంట రూరల్ ఇన్స్పెక్టర్ కె.లక్ష్మినారాయణ, ఎస్సై తి రుపతి లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దాపూర్ కాలనీలో పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



**సదాశివపేట (తెలంగాణ పత్రిక న్యూస్) :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని సిద్ధాపూర్ కాలనీలో గత ఏడు సంవత్సరాల నుండి పూరి గుడిసెలు వేసుకుని అక్కడే నివాసం ఉంటున్న వారికి పొజిషన్ పట్టాలు మంజూరీ చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ధన అనంతరం ఆర్ఐ అనంతయ్య గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ మాట్లాడుతూ గత ఏడేళ్ల క్రితం సిద్ధపూర్కాలనీ లో పూరిపాక వేసుకుని అక్కడే నివాసం ఉంటున్న ప్రజలకు పట్టాలి రాక అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్న నేటికీ వారికి పట్టాలు మంజూరు కాలేదు గత బిఆర్ఎస్ హయాంలో అనేక దఫాలుగా విన్నపాలు చేసినప్పటికీ అప్పటి ప్రభుత్వం పటించుకొలేదు ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రజాప్రభుత్వం ఏర్పడింది ఈ ప్రభుత్వ హయాంలోనైనా అక్కడే నివాసం ఉంటున్నా పూరి గుడిసె వాసులకుపొజిషన్ పట్టాలు మంజూరీ చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ డిమాండ్ చేస్తుంది ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షఫీ ఎం ఏ రెహమాన్ సిపిఐ మండల కార్యదర్శి పాండు అనసూయ. బుక్కమ్మకార్యదర్శి తూమ్మపూడి బుజ్జమ్మ. సిపిఐ నాయకులు రజిని సరస్వతి గంగమ్మ శివ లీల పూలమ్మ దేవి బిపాషా . యాకుబ్ఆలి. ఏఐటియుసి మండల కార్యదర్శి శంకరప్ప ముస్తఫా తదితరులు పాల్గొన్నారు

# అమరవీరుల జ్యోతి స్మారక యాత్ర ప్రారంభం

- జ్యోతి ప్రజ్వలన చేసి యాత్రను ప్రారంభించిన
- సిపిఐ నాయకులు పుల్లారెడ్డి







**మణుగూరు జులై 24, తెలంగాణ పత్రిక :** సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభల సందర్భంగా మణుగూరు నుండి అమరవీరుల స్మారక జ్యోతి ప్రారంభ యాత్రను సిపిఐ కార్యాలయం నుండి ఏఐ వైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం జ్యోతి ప్రజ్వలన చేసి ర్యాలీగా మణుగూరు సిపిఐ కార్యాలయం నుండి, అమరవీరులకు జోహార్లు అంటూ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని నినాదాలు చేస్తూ మణుగూరు నుండి అశ్వరావుపేట వరకు ర్యాలీగా బయలుదేరారు.ముందుగా అమరవీరుల స్మారక జ్యోతి నీ సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి వెలిగించి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం (అఖిల భారత యువజన సమైక్య ) ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు హరీష్ కు అందజేశారు.అక్కడినుండి ప్రారంభమైన యాత్ర అశ్వాపురం ,బంజర పాల్వంచ మీదుగా అశ్వరావుపేట వరకు కొనసాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి మాట్లాడుతూ ఈనెల అశ్వరావుపేట నియోజకవర్గం, అశ్వరావుపేటలో26,27 తేదీల్లో నిర్వహించనున్నారని దీనికోసం మణుగూరు నుండి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్ సాయి నాగేందర్ ,మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, మండల పట్టణ కార్యదర్శి లు జక్కుల రాజబాబు, దుర్గాల సుధాకర్ ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల బిక్షం గడ్డం వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్ సోందే కుటుంబరావు, మహిళా సమైక్య మండల కార్యదర్శి దుబ్బాక నిర్మల, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి సీతారాములు,ఆధర్ల రాములు, పులిగల రమేష్, నోముల రవి, బాడిస సతీష్, పాయం లక్ష్మయ్య, వజ్జా వెంకటేశ్వర్లు, బోసెట్టి సంపత్, కనితి సత్యనారాయణ, సుజాత సమ్మక్క ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు మీద రైతులు అష్ట కష్టాలు

- రైతు బజార్ ఉన్నా రోడ్డు మీదే కూరగాయలు అమ్ముతున్న రైతులు
- కిసాన్ సంఘ్ డివిజన్ అధ్యక్షులు, కవ్వ వేణుగోపాల్ రెడ్డి





**హుస్నాబాద్, జులై 24 (తెలంగాణ పత్రిక) :** హుస్నాబాద్ పరిసర ప్రాంతాల్లో కూరగాయల రైతులు, పండించిన కూరగాయలను హుస్నాబాద్ తీసుకొచ్చి రోడ్లమీద ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ కూరగాయలను అమ్ముతూ నానా ఇబ్బందులకు గురవుతున్నారని కిసాన్ సంఘ్ డివిజన్ అధ్యక్షులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించి రైతు బజార్లో వారికి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.రైతు బజార్లో వెంటనే కూరగాయల మార్కెట్ నడిచే విధంగా కమిషనర్ చొరవ తీసుకోవాలనిస్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ప్రారంభోత్సవం జరిపి ఆరు నెలలైనా ఎందుకు రైతులను అనుమతిస్తలేరో తెలుపాలని ఆయన కోరారు. రెండు మూడు కోట్లు ఖర్చు చేసి పూర్తయిన భవనం నిర్లక్ష్యంగా దుర్వినియోగం గానే ఉండాలా ? అనే ప్రశ్నించారు.వెంటనే బహిరంగంగా అమ్ముతున్నటువంటి కూరగాయల వ్యాపారులను రైతు బజార్లలో అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోవా లనివెం టనే రోడ్లపై అమ్ముతున్నటువంటి కూరగాయల వ్యాపారులను రైతు బజార్లో పెట్టి నడిపించే విధంగా ఏర్పాటు చేయ ాలని,హుస్నాబాద్ ప్రధాన రహదారి వెంబడి రైతుని కూ ర్చొని కూరగాయలు అమ్ముతున్నారని ఎదైనా ప్రమాదాలు జరి గిన నష్టం భారి స్థాయిలో ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా జెఎస్ఆర్ జన్మదిన వేడుకలు

- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్ పంపిణీ





**హుస్నాబాద్, జులై 24 (తెలంగాణ పత్రిక) :** హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా జేఎస్ఆర్ అభిమాని పెద్ది శ్రీనివాస్, దొంతరబోయిన సాంబరాజు, బుర్ర రాజు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, చౌరస్తాలో కేక్ కట్ చేసి పంపిణీ చేసి, అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్ పంపిణీ చేశారు. హుస్నాబాద్ పట్టణంలోని జెఎస్ఆర్ ఆఫీస్ లో జన్మదిన వేడుకలో పాల్గొని, సురేందర్ రెడ్డి ని గజమాల, శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడుతూ జన్నపురెడ్డి సురేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, గత 3 సంవత్సరాల నుంచి నియోజకవర్గంలో అనేక సేవాకార్యక్రమాలు చేస్తూ, ప్రజల యొక్క మన్ననలు పొందుతున్నారని, ప్రతి ఏడాది వేసవి కాలంలో బాటసారులకు దాహం తీర్చేందుకు రూ. 30 నుంచి 40 లక్షలతో కూలింగ్ ఫ్రీజ్ లు పెట్టి 18 నుంచి 20 చలివేంద్రాలు ఏర్పాటు చేసి, బాటసారుల దాహం తీర్చుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఏడాది ప్రసిద్ధ కొత్త కొండ వీరభద్ర స్వామి జాతర సందర్భంగా దాదాపు 5 లక్షల మొక్కలు భక్తులకు పంపిణి చేశారు. పేదవారికి ఏ ఆపద వచ్చినా తనవంతుగా సహాయ, సహకారాలు అందిస్తున్నారు. పేద కుటుంబాలలో ఎవరైనా చనిపోతే వారికి బియ్యం అందజేసి, భరోసానిచ్చారు. అనేక సేవాకార్యక్రమాలు చేస్తూ, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. వారు సుఖసంతోషాలతో ఆయుం -రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు తోట సమ్మయ్య, గాదాసు రాంప్రసాద్, బీజేపీ సీనియర్ నాయకులు బొనగిరి రవి, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, పోలోజు రవీందర్, కాదాసు నర్సయ్య, బోడిగె వెంకటేష్,అశాడపు శ్రీనివాస్, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, మహిళ మోర్చా నాయకురాలు కాదాసు దీపికా, లకవత్ శారద, చిన్మయి, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు కొంకటి కిశోర్, బీజేవైయం పట్టణ ఉపాధ్యక్షులు బొప్పిశెట్టి సాయిరామ్, కాంసాని లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు పోగుల శేఖర్, బొనగిరి రాజేష్, మొలుగూరి గణేష్, బుర్ర రాజు, నాయకులు అబ్బిడి లింగారెడ్డి, పోగుల రవీందర్, న్యాలం సందీప్, చందు, సత్యం ,ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎస్సై చంద్రశేఖర్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జులై 24 (తెలంగాణ పత్రిక):-** అన్నపురెడ్డిపల్లి మండలంలోని రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతుందనీ ఎస్సై చంద్రశేఖర్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యవసరం ఉంటే తప్పా వర్షాల సమయంలో రైతులు, ప్రజలు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారురైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకుఅన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే 100 నంబర్ గానీ పోలీస్ స్టేషన్ 87126 82045నంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్సై చంద్రశేఖర్ మండల ప్రజలను కోరారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జులై 24( తెలంగాణ పత్రిక):-** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి ప్రధాన సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు.భవిష్యత్ తెలంగాణ ఆశాకిరణం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా కెసిఆర్ ప్రభుత్వం లో మంత్రి గా తెలంగాణ బ్రాండ్ ని విశ్వావ్యాప్తం చేసిన కేటీఆర్ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకొని ప్రజలు మరింత సేవ చేసేందుకు ఆ భగవంతుడు వారికి శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తూ వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన రేషన్ కార్డు లు పంపిణీ చేసిన పంచాయతీ కార్యదర్శి



**కామారెడ్డి ,జూలై 24( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శి సునంద రేషన్ డీలర్ వనజ నీరజ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు గైని శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకానికి రేషన్ కార్డులు పంపిణీ చేయడం అభినందనీయమని వారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం సంక్షోమాలు ఎన్నో అమలు చేస్తుందని రాష్ట్రంలో 500 కే సిలిండర్ ఉచిత విద్యుత్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు మహాలక్ష్మి ఉచిత ఆర్టీసీ బస్సు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని లబ్ధిదారుడు గైని శ్రీకాంత్ అన్నారు అంతేకాకుండా బిసి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కొందరు నాయకులు బిసి రిజర్వేషన్ నచ్చడం లేదని కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం లేదు అన్నాడు అంతేకాకుండా నూతన రేషన్ కార్డులు పంపిణీ ద్వారా ప్రజలు సన్న బియ్యం పంపిణీ ఇలా అనేక పథకాలు అమలు చేసిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు అంతేకాకుండా రేషన్ కార్డు పంపిణీ చేయాలని పదేళ్ల నుండి రేషన్ కార్డు లేని వారికి కూడా రేషన్ కార్డు వచ్చాయని అంతేకాకుండా ఈ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి వివిధ శాఖ మంత్రులకు సదాశివ నగర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకు లు సదాశివ నగర్ ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందించిన తాజా మాజి కౌన్సిలర్



**దుబ్బాక, జూలై24((తెలంగాణ పత్రిక):** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ మూడవ వార్డుకు చెందిన యువ రైతు కంకణాల రవి ఇటీవలే పాముకాటుకు గురై మరణించాడు. విషయం తెలుసుకున్న వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి, అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సత్తు మహేందర్ రెడ్డి, బిజెపి జనరల్ సెక్రెటరీ ఆకుల నరేష్, శక్తి కేంద్ర ఇంచార్జ్ కాపురబోయిన రాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ కోడూరు శివ, చుక్క దేవయ్య, చెరుకు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేయాలి



**కామారెడ్డి, జులై 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) :** కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కేటీఆర్ సభను విజయవంతం చేయాలని బారాస నాయకులు విజ్ఞప్తి చేశారు కామారెడ్డి జిల్లా కేంద్రంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో కార్యకర్తలకు పిలుపునిచ్చారు కొత్తగా ఏర్పాటు అయిన తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచ దేశాలను ఒప్పించి ఎన్నో కంపెనీలు తెచ్చి యువతకు ఉపాధి కల్పించిన నాయకుడు కేటీఆర్ రాకకు అందరు స్వాగతించాలన్నారు సదాశివనగర్ గాంధారి రామారెడ్డి మండలాల నుంచి సకాలంలో కామారెడ్డి చేరుకొని ర్యాలీగా లింగంపేట్ కు ర్యాలీలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రములో సదాశివ నగర్ తొలి జడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు గాంధారి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు రామారెడ్డి మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి జిల్లా బీసీ నాయకుడు కళాలి సాయ గౌడ్ మాజీ కాలభైరవ స్వామీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా, జిల్లా గిరిజన నాయకులు లింబాద్రీ నాయక్ లు విజ్ఞప్తి చేశారు

## కేరళ హైస్కూల్ లో రెయిన్ డే వేడుకలు



**హుస్నాబాద్, జూలై 24 (తెలంగాణ పత్రిక) :** హుస్నాబాద్ పట్టణంలోనిస్థానిక కేరళ హైస్కూల్ లోగురువారం ఘనంగా రెయిన్ డే వేడుకలు నర్సరీ,ఎల్కేజీ ,ఎస్కేజీ పిల్లలకు నిర్వహించడం జరిగిందని పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ తెలిపారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెయిన్ డే ప్రీ ప్రైమరీ పిల్లలకు నిర్వహించడం జరిగిందని, పిల్లలు రకరకాల గొడుగులు మరియు రైన్ కోట్లు ధరించి వర్షంలో నృ త్యాలు చేయడం జరిగిందని పేర్కొన్నారు అదేవిధంగా నీటి ప్రాముఖ్యతను విద్యార్థునీ, విద్యార్థులందరికీ చక్కగా వివరించడం జరిగిందని, ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ బుర్ర రాజేందర్ మరియు సెక్రటరీ కరస్పాండెంట్ అల్లే శైలేందర్ తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు ,విద్యార్థునీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 24** :బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను కథలాపూర్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి . తదనంతరం స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ... ఉద్యమ నేత తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ... తెలంగాణకు భవిష్యత్ ఆశా కిరణం కేటీఆర్ అని కొనియాడారు. మండల బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేటీఆర్ జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఎంతో మంది అనాధాలకు సేవలందించారు అని,కేటీఆర్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు...ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కల్లెడ శంకర్, తాజా మాజీ ఎంపీపీ కిరణ్ రావు, భూమారెడ్డి, రవి, రాజేష్, రమేష్, బాలు,మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, మాజీ సర్పంచులు,మండల యూత్ నాయకులు,బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

- ఉపాధ్యాయ సంఘాల నేతలు
- తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత



**నంగునూరు, జులై 24(తెలంగాణ పత్రిక):**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వివిధ రకాల ఉపాధ్యాయుల సమస్య పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం దశల వారిగా నిర్వహించే పోరాటంలో భాగంగా గురువారం వినతి పత్రం అందజేసినట్లు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తెలిపారు. పెండింగ్లో ఉపాధ్యాయుల బిల్లులను మంజూరు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పదోన్నతులు, బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. సీపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ పీ టీ ఎఫ్ నాయకులు ఎస్.కనకయ్య, పొన్నమల్ల హరికృష్ణ, కె.రవి, ఎం.సుశీల, పి.రాజు, డీ టీ ఎఫ్ నాయకులు ఎనగందుల మనీష్ కుమార్, యూ టీ ఎఫ్ నాయకులు జి.గోవర్ధన్, దేవులపల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష రూ, 2 లక్షలు జరిమానా

**కూసుమంచి, జూలై 24 ( తెలంగాణ పత్రిక న్యూస్ ) :**ఇంటి బయట ఆడుకుంటున్న నాలుగేళ్ల బాలికను మాయమాటలతో ఇంటికి తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందుతుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రెండు లక్షల రూపాయలు జరిమానాలు విధిస్తూఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి కె. ఉమాదేవి గురువారం తీర్పు వెల్లడించారని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం. 2023 ఆగస్టు 15 న ఇంటి బయట అడుకుంటున్న బాలిక వద్దకు వచ్చిన కూసుమంచి మండలం, ధర్మతండా గ్రామానికి చెందిన నిందితుడు బానోతు రాములు (50సం,,) తన మాయమాటలతో ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కూసుమంచి పోలీస్ స్టేషన్ లో పి ఓ ఎస్ సి ఓ ( పోక్సో ) యాక్ట్ కింద కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ ఇర్షాద్ వాదించారు. విచారణ అధికారులు. అప్పటి ఏసీపీ భాస్వరెడ్డి , ప్రస్తుత ఏసీపీ తిరుపతి రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ , భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి, కోర్టు కానిస్టేబుల్ గోపికృష్ణ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రావు, హోంగార్డు చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**పినపాక, జులై 24(తెలంగాణ పత్రిక)** :బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను పినపాక మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి ఆదేశాలతో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య ఆధ్వర్యంలో జానంపేట లో గల ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పినపాక, జానంపెట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు బ్రెడ్, అరటి పండ్లు అందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ నేటి యువతరానికి పూర్తిగా నిలిచే నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పొతంగల్ లో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినవేడుకలు



**పోతంగల్ తెలంగాణ పత్రిక జులై 24 :** పోతంగల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఐటీ శాఖ మాజీ మంత్రి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా




నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా జరిపారు. కల్వకుంట్ల తారక రామారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ ను కార్యకర్తలు ఒకరినొకరు తినిపించుకుంటూ స్వీట్లను పంచిపెట్టారు. అనంతరం జన్మదిన సందర్భంగా గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..... కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చాక హామీలను నెరవేర్చక లేక పోతుందని ఎద్దేవా చేశారు. వచ్చేసారి రాష్ట్రంలో టిఆర్ఎస్ గవర్నమెంట్ ఫార్మ్ చేయడం ఖాయమని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సైతం టిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్ నుండి జడ్పీ చైర్మన్ దాకా అన్ని స్థానాలు గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు సూదం నవీన్, దోమలేడికి గంగాధర్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలన
- మెనూ పాటించక పోవడంపై అసహనం
- నంగునూరులో సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ
- రిజిస్టర్ లో సంతకం చేసి ఆసపత్రిలో వైద్యుడు లేకపోవడం పట్ల ఆగ్రహం







**నంగునూరు, జులై 24(తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా కలెక్టర్ గురువారం నంగునూరు మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోనీ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓపి, అడ్మిషన్ రిజిస్టర్లు పరిశీలించారు. అనుమతి లేనిదే సిబ్బందికి సెలవు మంజూరు చేయవద్దని ఆదేశించారు. డ్యూటీ డాక్టర్ రిజిస్టర్ లో సంతకం చేసి ఆసుపత్రిలో లేనందున అసహనం వ్యక్తం చేశారు. రిజిస్టర్ లో డ్యూటీ డాక్టర్ లేని విషయాన్ని నమోదు చేశారు. కలెక్టర్ వచ్చిన సమాచారం తెలిసిన వైద్యాధికారి ఆసుపత్రికి చేరుకున్నారు. దీంతో వైద్యాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్యూటీ సమయంలో ఆసుపత్రి వదిలి వెళ్ళితే కఠిన చర్యలు తప్పవని వైద్యాధికారిని హెచ్చరించారు. డాక్టర్, నర్సులు,ఇతర సిబ్బంది డిప్యూటేషన్, లేదా అత్యవసర విధులలో వెళితే ఆర్డర్ కాపీని ఆసుపత్రిలో తప్పనిసరిగా ఉంచాలని తెలిపారు. డైట్ చార్జీలు ఏ విధంగా విధంగా ఇస్తున్నారని ఆరా తీశారు. ఆయుష్ గదులకు తాళం వేసినందుకు అసహనం వ్యక్తం చేశారు. ఆయుష్ డాక్టర్ రెగ్యులర్ గా రావాలని రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ కి ఫోన్ ద్వారా తెలిపారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కాలం చెల్లిన వాహనాలు వెంటనే తీసేయాలని సిబ్బందికి తెలిపారు. తహశీల్దార్, ఎంపీడీవో లు తరుచు ఆసుపత్రిని పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లు 50 మంజూరు కాగా 39 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. మిగతా ఇల్లు సైతం తప్పనిసరిగా ప్రారంభం అయ్యేలా పని చెయ్యాలని ఆదేశించారు. ఇందిరమ్మ లబ్ధిదారు జెట్టి చైతన్య ఇంటిని పరిశీలించారు. వేగంగా ఇంటి నిర్మాణం పూర్తి తీసుకోవాలని సూచించారు. నిర్మాణం అయిన వెంటనే నిధులు మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. అక్కెనపల్లి గ్రామంలో 13 మంది లబ్ధిదారులకు 3 మాత్రమే ప్రారంభం అయ్యాయని, మిగతా వాటిని ప్రారంభించాలని ఆదేశించారు. లబ్ధిదారుడైన కడవేర్గు ఉప్పలయ్య ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. పునాదుల వరకు డబ్బులు అకౌంట్ లో అయ్యాయని చెప్పారు. మిగతా నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల కు ఉచిత మోయ తుమ్మెద వాగులో ఇసుక సేకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బుధవారం నుండి కురిసిన వానలకు వాగులోకి నీళ్లు వచ్చాయని తహసీల్దార్ చెప్పారు. స్లిప్ ల ప్రకారమే ట్రాక్టర్ ల ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక పంపిణీ చేస్తున్నామని తహసిల్దార్ కలెక్టర్ కి వివరించారు. అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వారికి తప్ప అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలు విధిగా నిర్వహించాలని అంటువ్యాధులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అక్కెనపల్లి గ్రామంలో ఎంపిడిఓ కీ తెలిపారు. అక్కెనపల్లి గ్రామంలో ప్రతి ఏటా చెరువు నిండి ఇళ్లలోకి నీరు చేరుతున్న ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చెరువు నుండి నీరు వచ్చే కాలువలో చెత్త చెదారం చేరడం వల్ల వరద నీరు ఇళ్లలోకి వస్తోందని కాలనీవాసులు చెప్పారు. దీంతో కాలువలో పూడిక తీయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు చెరువు బఫర్ జోన్ సర్వే చేయాలని ఆదేశించారు.ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు కు మంజూరు చేస్తామని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్, ఎంపీడీవోలను ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు రికార్డ్ ప్రకారం సర్వే నిర్వహించి తగు చర్యలు తీసుకుంటారని హామి ఇచ్చారు.మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలో ఎన్ని పశువులు ఉన్నాయి, తరచుగా టీకాలు అందిస్తున్నదీ లేనిదీ ఆరా తీశారు. పశు వైద్య కేంద్రంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు. ఏఎన్ఎంతో మాట్లాడి జనాభా, గర్భిణుల సంఖ్య అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో క్షయ, చక్కెర వ్యాధి రోగులకు అందిస్తున్న వైద్యం గూర్చి అరా తీశారు. గ్రామాల్లో ఎలాంటి వ్యాధులకైనా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేసుకునేలా ప్రోత్సహించాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలను ఎల్లప్పుడూ పర్యవేక్షణ చేయాలని ఆశ కార్యకర్తలకు సూచించారు. నంగునూరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించ లేదని అసహనం వ్యక్తం చేశారు. డైలీ మెనూ తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. గురువారం మెనూ పాటించలేదని సందర్శకుల రిజిస్టర్లో నమోదు చేసి, డిఈఓకీ పంపించాలని ఎంపిడిఓకీ తెలిపారు. అటెండెన్స్ రిజిస్టర్, మధ్యాహ్నం భోజనం రిజిస్టర్ పరిశీలించారు. పాఠశాల ప్రాంగణంలో ప్రహరీ గోడ లేనందున పలువురు మైదానం లో వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని ప్రధానోపాధ్యాయురాలు కలెక్టర్ కు తెలిపారు. వెంటనే పాఠశాల ప్రాంగణంలో పార్కింగ్ చేసిన వాహనాలను తీసి వేయించాలని తహసీల్దారును ఆదేశించారు. మళ్లీ వాహనాలను పార్కింగ్ చేస్తే జరిమానా విధించాలని చెప్పారు. మెనూ పాటించక పోతే మధ్యాహ్న భోజన బిల్లులో కోత విధించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలించారు. ఆలుగడ్డ కూర, భగార అన్నం వండినట్లు సిబ్బంది తెలిపారు. ఆవరణ మొత్తం కలియ తిరిగారు. కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. పిల్లలకు విడతల వారీగా కంప్యూటర్ బేసిక్స్ నేర్పించాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. పదవ తరగతిలోకి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి సబ్జెక్టులో కాన్సెప్ట్ అర్థం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. బాగా చదువుకోవాలని చెప్పారు. జీవశాస్త్రం తరగతిలో శ్వాస క్రియకు సంబంధించిన అంశాన్ని విద్యార్థులకు బోధించారు. రోజు యోగాలో శ్వాస మీద ధ్యాస పెడితే నిత్య జీవితంలో ఆరోగ్యంగా ఉంటారని జ్ఞాపక శక్తి బాగా పెరుగుతుందని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో భూభారతి చట్టంలో వచ్చిన దరఖాస్తుల్లో ఎన్ని పరిష్కరించారు, ఎన్ని పెండింగ్లో ఉన్నాయి అనే విషయాలను ఆరా తీశారు. ఆన్లైన్ చేసిన ప్రతి దరఖాస్తు పరిష్కరించేలా వేగంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ సరిత ఎంపీడీవో లక్ష్మప్ప తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నంగునూరు మండల బిజెపి నాయకులు నంగునూరు ఆసుపత్రిలో వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. వడగళ్ల వానతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందివ్వాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ కు రైతులు వినతి పత్రం అందజేశారు.

# మహిళల సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్



**కామారెడ్డి, జూలై 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మరో మైలు రాయిని అధిగమించి సరికొత్త రికార్డు నెలకొల్పిందని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అధికారంలోకి రాగానే ప్రజాపాలనలో 2023 డిసెంబర్ 9న మహాలక్ష్మి పేరిట మహిళల కోసం ప్రారంభించిన 'ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం' కింద గత 18 నెలల్లో రికార్డు స్థాయిలో 200 కోట్ల మంది మహిళలు జీరో టికెట్ తో ప్రయాణించడం ప్రజా ప్రభుత్వంలో పనితీరుకు నిదర్శనమన్నారు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు ప్రజా ప్రభుత్వం బస్సులను కొనుగోలు చేసిందని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, స్కూల్ యూనిఫాంలు కుట్టుపని , ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు, సోలార్ కేంద్రాలు , భీమా సౌకర్యం, పెట్రోల్ పంపులు , రైస్ మిల్లులు ఎన్నో పథకాలు మహిళల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టడం వారు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందన్నారు.దివంగత నేత సీఎం వైఎస్సార్ హయాంలో పావలా వడ్డీకి రుణాలు అందించారని గుర్తు చేశారు ఎప్పుడు ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు మేలు జరుగుతుందని మళ్ళీ రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలనలో మహిళ సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి,మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు

- సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ప్రజలకుకౌన్సిలింగ్ నిర్వహించాలి
- కేడీలు, డిసీలు, సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలి.
- గజ్వేల్ ఏసిపి కె.నర్సింలు.




**దుబ్బాక, జూలై24(తెలంగాణ పత్రిక):**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉండాలని సమస్యాత్మక గ్రామాలలో ప్రత్యేక నిఘా ఉంచాలని గజ్వేల్ ఏసిపి కె. నర్సింలు అన్నారు. గురువారం రాయపోల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే గ్రామాలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలకమని, అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. గ్రామాలలో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయకపోతే వాటిని రిపేర్ చేయించాలన్నారు. మండలంలో సమస్యత్మక గ్రామాలను గుర్తించి గ్రామ ప్రజలకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. గ్రామాలలో దొంగతనాలు, నేరాలు జరగకుండా గ్రామాలలో ఉండే ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజికవేత్తలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలని తెలిపారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. కేడీలు, డిసీలు, సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోజు ఉదయం, సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించి హెల్మెట్, సీట్ బెల్ట్, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్, ఇన్సూరెన్స్ తదితర అం శాలపై వాహ నదారులకు అ వ గా హ న కల్పించాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గ్రామాలలో ఏం జరుగుతుంది...? ఏం జరగబో తుందని..?ముందస్తు సవాచారం సేకరించాలని తెలిపారు. ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బెట్టింగ్, సైబర్ నేరాల గురించి యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తొగుట సిఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ కుంచెం మానస, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- బాల కార్మికులను ఎవరైనా కూలీలుగా పెట్టుకుంటే క్రిమినల్ కేసులు తప్పవు
- బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే 1098, డయల్ 100కు సమాచారం అందించండి
- 50 మంది పిల్లలను గర్తించిన ఆపరేషన్ ముస్కాన్
- తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లలను పాఠశాలలో చేర్పించాం
- వనపర్తి జిల్లా వ్యాప్తంగా 7 కేసులు నమోదు
- సంబంధించి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన ఎస్పీ రావుల గిరిధర్





**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి 24: వనపర్తి జిల్లా :**పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సమావేశం ఏర్పాటు చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జూలై 1 నుండి పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా టీమ్ లు ఏర్పాటు చేసి ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హొటల్లు నందు, ఇటుక బట్టీల నందు, నిర్మాణ పనుల నందు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారి ని తల్లిదండ్రులకు గాని సంరక్షణ గృహాలకు కానీ చేర్చి యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల బాల్యం బడులకు అంకితం కావాలని, కార్మికులుగా కర్షకులుగా కొనసాగరాదని సూచించారు. ఇప్పటివరకు వనపర్తి జిల్లాలో 50 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు సంరక్షణ స్థలాలకు చేర్చి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలలో చేర్పించారు జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 కేసులను నమోదు చేసినట్లు, తెలిపారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హొటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంభందిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవని హెచ్చరించారు.
నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న 1098 గాని, డయల్ 100కి గాని వారికి సమాచారం ఇవ్వాలని బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఇంకా వారం రోజులు అన్ని శాఖల సమిష్టి కృషితో కొనసాగాలని ప్రతిరోజు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను గ్రామాలను సందర్శిస్తూ బాల కార్మికులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ముస్కాన్ ఎస్సై, రాము , ఏ.హెచ్.టి.యు ఎస్సై అంజద్, లేబర్ ఆపిసర్ రఫీ, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్ రవిరాజు, నరేందర్ హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ అధికారులు ఆపరేషన్ ముస్కాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- భారీగా పాల్గొన్న బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు



**సిరిసిల్ల టౌన్ జూలై 24(తెలంగాణ పత్రిక) :**సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అత్యంత ఘనంగా జరుపుకున్నారు.
బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముందుగా తెలంగాణ భవన్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. జిల్లా శాఖ అధ్యక్షులు తోట ఆగయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. అనంతరం సిరిసిల్ల గాంధీ చౌక్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆ తర్వాత స్థానిక జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. తరువాత మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా మంత్రిగా కేటీఆర్ సిరిసిల్ల ప్రాంతానికి చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. అభివృద్ధికి నమూనాగా నిలిచారన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కళా చక్రపాణి, మాజీ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సిస్ డైరెక్టర్ డి లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు, బొల్లి రామ్మోహన్, కోడి అంతయ్య, గజబిన్ కార్ రాజన్న, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భార్యగా పాల్గొన్నారు. అడుగడుగునా భారీగా వెలిసిన కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షల కటౌట్లు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం గురువారం గులాబీ శోభిత వర్ణమైంది. కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా వాడవాడలా ప్రధాన రహదారులతో సహా కేటీఆర్ కటౌట్లతో నిండిపోయింది. గాంధీ చౌక్ చుట్టూరా కేటీఆర్ కటౌట్లే సర్వత్ర దర్శనమిచ్చాయి. ప్రధాన రహదారిపై అడుగడుగునా కటౌట్లు ఏర్పాటు చేశారు. ప్రతి వార్డు జంక్షన్లో కేటీఆర్ ఫ్లెక్సీలతో వీధులన్నీ నిండిపోయాయి. మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రధాన బాధ్యులు, నాయకులు ఫ్లెక్సీలు, కటౌట్ ల ద్వారా కేటీఆర్ పై ఉన్న తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు విడుదల చేయాలి

- పిఆర్సిని వెంటనే అమలు చేయాలి
- అన్ని రకాల పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలి
- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు కనకరాజు



**చిన్న కోదూరు/సిద్దిపేట, జూలై 24 (తెలంగాణ పత్రిక):** అన్ని రకాల క్యాడర్లో ఉపాధ్యాయుల బదిలీల, పదోన్నతుల షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు కనకరాజు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మొదటి దశ పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండల తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మండల నాయకులు మహేందర్ గౌడ్, కనకరాజు, దేవ ఋషి, ఎల్లం, వేణులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రకాల క్యాడర్లలో ఉన్న ఉపాధ్యాయుల బదిలీల, పదోన్నతుల షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారి 2 సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సీ ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, పిఆర్సీ నివేదికను వెలువరించి జూలై 2023 నుండి వెంటనే పిఆర్సి ప్రకటించాలనీ కోరారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలనీ అన్నారు. 5571 ప్రాథమిక పాఠశాలల హెచ్ఎం పోస్టులు ప్రకటించాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలని, జీవో నెంబర్ 25ను సారించాలన్నారు. ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు, 40 మంది పిల్లలు దాటితే 5 మంది టీచర్లు ఉండేలాగా పాఠశాలలను బలోపేతం చేయాలని, పెండింగ్లో ఉన్న 5 డిఏలలో కనీసం 2 ఇవ్వాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని కోరారు. రెసిడెన్షియల్ పాఠశాలల టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని, బేసిక్ పే ప్రకటించాలని, మోడల్ స్కూల్ టీచర్ 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సుడిగాలి పర్యటన చేశారు జేఎన్టీయూ కళాశాలలో కేజీబీవీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్ ల నిర్మాణాలకు స్థల పరిశీలన









**తెలంగాణ పత్రిక ప్రతినిధి రవి జులై 24 అందోల్ చౌటకూర్ మండలాలలో:** సుడిగాలి పర్యటన చేశారు ఈ సందర్భంగా అందోల్, చౌటకూర్ మండలాలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. చోటకూర్ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణాలకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన చేశారు. అనంతరం సుల్తాన్ పూర్ జేఎన్టీయూ కళాశాలలో ప్రహరీ గోడ నిర్మాణం పనులు తనిఖీ చేశారు. కళాశాలలో అతని ఆడిటోరియం 200 అడుగుల టవర్, సైన్స్ ల్యాబ్ లు నిర్మాణంలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి సహకారంతో విద్యార్థులకు అందించిన 100 సైకిళ్లను మంత్రి పరిశీలించారు. మంత్రి స్వయంగా సైకిల్ నడిపి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం జోగిపేటలో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల పనులను పరిశీలించారు పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చౌటకూర్ మండలంలోని ఒక హొటల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యారు ఈ సందర్భంగా మంత్రి హొటల్ వంటగదిని ఆకస్మికంగా పరిశీలించారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు తప్పకుండా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ఆర్డిఓ పాండు, మండల రెవెన్యూ అధికారులు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# ఊరుకొండలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ఊరుకొండ జూలై 24 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా :**ఊరుకొండ మండలంలో మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా గురువారం రోజున బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో అర్చన పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అలాగే ఊర్కొండపేట గుడి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం ఊర్కొండ మండల కేంద్రం స్టేజి దగ్గర కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమ ంలో ఊర్కొండ మండల పరిధిలోని భారత రాష్ట్ర సమితి ప్రజాప్రతినిధులు , మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అన్ని గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు , అభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

- బిజెపి కిసాన్ మోర్చా



**కామారెడ్డి ,జూలై 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ కిస్సాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విక్టరికి వినతి పత్రం అందజేశారుఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతులకు 2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలనీ, పది రకాల పంటలకు వరిధాన్యం, మొక్కజొన్న, కందులు, సోయాబీన్స్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరుకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలనీ, రైతులకు ప్రతి ఎకరానికి పదిహేనువేల రూపాయలు ప్రతి సంవత్సరానికి రైతు భరోస చెల్లిచాలనీ, రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ భీమాను అమలు చేయాలనీ, నకిలి విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకొనుటకు ప్రతి జిల్లాలో ఒక పిఎస్ స్థాయిలో అధికారి స్థాయిలో విజిలెన్స్ లో మానిటేరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలనీ, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను అందించాలని డిమాండ్ చేశారు. అలాగే పండ్ల తోటల రైతులను ఆదుకోవాలనీ విజ్ఞప్తి చేశారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎస్సై దోమ సుజిత్





**తెలంగాణ పత్రిక జులై 24 న్యాల్కల్ మండలంలోని:** రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతుందనీ ఎస్సై దోమ సుజిత్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు అత్యవసరం ఉంటే తప్పా వర్షాల సమయంలో రైతులు, ప్రజలు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారురైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకుఅన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే 100 నంబర్ గానీ పోలీస్ స్టేషన్ నంబర్కు ఫోన్ చేయాలని ఎస్సై దోమ సుజిత్ న్యాల్కల్ మండల ప్రజలను కోరారు

# పొట్ట చేతుల పట్టుకొని బ్రతుకుతున్న మాకు భయాందోళనకు గురి చేస్తున్నారు



**బి గుట్టలపై విద్యుత్ విజిలెన్స్ దాడులు అరికట్టాలి :**ఊరుకొండ జూలై 24 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఊరుకొండపేట శివారులోని గుట్టలపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ నయాబ్ తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. గుట్టలపై పని చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న తరుణంలో ఆధునిక టెక్నాలజీ అయినటువంటి విద్యుత్ తో నడిచే యంత్రాల ద్వారా రాతి కడిలు కట్టింగ్ చేసుకొని జీవిస్తున్నామని అన్నారు. వాటిపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల దాడులు చేయడం సమంజసం కాదని వారు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ కొమ్ము రాజయ్య, వడ్డెర ప్రతినిధులు ఉన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పూర్తికాని గొల్లపల్లి కల్వర్టు

- వరద తాకిడితో మరో మారు తెగిపోయిన తాత్కాలిక రోడ్డు
- కరీంనగర్ జమ్మికుంట ప్రధాన రహదారిపై నిలిచిపోయిన రాకపోకలు



**వీణవంక ప్రతినిధి, జులై 24( తెలంగాణ పత్రిక) :**వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ పరిధిలోని గొల్లపల్లి లో ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు అధికంగా ప్రవహించడంతో తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు తెగిపోయి జమ్మికుంట– కరీంనగర్ పట్టణాలకు రాకపోకలు స్తంభించాయి. గత రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన రోడ్డు పనులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల, గత సంవత్సరం అధికంగా నీరు రావడంతో మామిడాల పల్లి వయా ఊటూరు నుండి కరీంనగర్ కు మార్గాన్ని మార్చారు. ఆ సమయంలో కాంట్రాక్టర్ కొంత పనులు మొదలుపెట్టిన, ఈ సంవత్సరం వర్షాకాలం వరకు కూడా పూర్తి చేయకపోవడం ఇప్పుడు మళ్లీ తెగిపోయిన తాత్కాలిక రోడ్డే నిదర్శనం గా కనబడుతుంది. వర్షాకాలం వచ్చిందంటే ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవడం ప్రయాణికులకు ఇక్కట్లు తెచ్చి పెడుతుందని, ఆర్టీసీకి ఎంతో లాభాలు చేకూర్చే ఈ మార్గంలో కల్వర్టు పనులు పూర్తి చేయకపోవడం, కాంట్రాక్టర్ ఇంత నిర్లక్ష్యంగా ఉండడం పై ప్రజా ప్రతినిధులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు, వాహనదారులు, మండల ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర అసహనాన్ని వ్యక్తపరుస్తున్నారు.

# మా కామాఖ్య అమ్మవారి ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట జులై 24 తెలంగాణ పత్రిక :**అస్సాం రాష్ట్రం గుహవాటిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మా కామాఖ్య అమ్మవారి దేవాలయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులతో కలసి గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు ఘనమైన స్వాగతం పలికారు అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, వానలు బాగా కురిసి పంటలు పండి నియోజకవర్గం ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారికి పూజలు నిర్వహించానని తెలిపారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

■ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్



దుబ్బాక, జూలై24 (తెలంగాణ పత్రిక):ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు సుంచు నరేందర్, శ్రీధర్, గోవర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపైన రాయపోల్ మండల తహసీల్దార్ కృష్ణ మోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచినప్పటికి ఉపాధ్యాయ, విద్యరంగ సమస్యలు పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యం చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతి షెడ్యూల్ విడుదల చేసి ఈనెల చివరిలోగా పూర్తి చెయ్యాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చెయ్యాలన్నారు. ప్రాథమిక పాఠశాలలకు 5571 ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చెయ్యాలన్నారు. డిఎడ్, బిఎడ్ అర్హతలు ఉన్న ప్రతి ఎస్జిటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి అవకాశం కల్పించాలన్నారు. వీటితో పాటు గురుకుల పాఠశాలల టైమ్ టేబుల్ సవరించాలనీ, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాళ్ల రాములు గౌడ్, దూలం నర్సింలు గౌడ్, మెట్రాములు, నాయకులు శ్రీకాంత్, నాగస్వామి, అమరేందర్, కరుణాకర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## 26న కేంద్రమంత్రి చేసైకిళ్ల పంపిణీ



హుస్నాబాద్, జులై 24 (తెలంగాణ పత్రిక) : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఈ నేల26 శనివారం రోజున హుస్నాబాద్ మార్కెట్ యార్డులో సైకిల్ పంపిణీకి సంబంధించి హుస్నాబాద్ మార్కెట్ యార్డు ను కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు సందర్శించారు.అనంతరంఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బండి సంజయ్ జన్మదిన సందర్భంగా మోడీ గిఫ్ట్ పేరిట 20 వేల సైకిల్ పంపిణీకి శ్రీకారం చుట్టి కరీంనగర్ అసెంబ్లీ మరియు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మరియు హుజురాబాద్ అసెంబ్లీలో పంపిణీ విజయవంతంగా ముగించడం జరిగిందని, అలాగే శనివారం రోజున హుస్నాబాద్ అసెంబ్లీకి సంబంధించి హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వేదికగా హుస్నాబాద్ అసెంబ్లీలో సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జిల్లా ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభిస్తారని ప్రవీణ్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, ఫిలిం సెంట్రల్ సెన్సార్ బోర్డ్ మెంబర్ శ్రీమతి లక్కిరెడ్డి తిరుమల బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట స్వరూప ,బిజెపి నాయకులు దొడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ప్రభుత్వం



జన్నారం భోజనపు సురేందర్ జూలై 24 (తెలంగాణ పత్రిక) :బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని జన్నారం మండల మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య అన్నారు. మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో అకాల వర్షానికి మేకల భాగ్య ఇల్లు కూలిపోయింది. దీంతో కాంగ్రెస్ నాయకులతో కలిసి కూలిపోయిన భాగ్య ఇంటిని పరిశీలించి ఆర్థిక సహాయంతో పాటు బియ్యం బస్తాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గోపిచంద్ నాయక్, కిష్టాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద నాయక్, ఉపాధ్యక్షులు వాసాల భాస్కర్, జనరల్ సెక్రెటరీ మూగల సుధాకర్, జాయింట్ సెక్రెటరీ రేణి గుంట బాపూరావు, కోశాధికారి బండారి వినయ సాగర్, నాయకులు గంగారపు మల్లేష్, చిందం లచ్చన్న, మేకల కొమురయ్య, కొప్పుల రాము, మూగల పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ





గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండల కేంద్రంలోని ఎరువులదుకాణాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి దేవేందర్ రావు గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి
పలు సూచనలు సలహాలు చే శారు.అనంతరం మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులను, విత్తనాలు అందించాలని అన్నారు.

## ఘనంగా కే టీ ఆర్ జన్మదిన వేడుకలు






శే ర్లి ం గ ం ప ల్లి ని యో జ క వ ర్గ ం తెలంగాణ పత్రిక జూలై 24 :ఈరోజు అనగా24/07/2025 న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి శాఖ మంత్రివర్యులు, సిరిసిల్ల శాసనసభ్యులు శ్రీ కల్వకుంట్ల తారక రామ రావు పుట్టినరోజు స ం ద ర్భ ం గా శే రి లి ం గ ం ప ల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ మరియు మధురానగర్ కాలనీ లలో గల అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి శ్రీ కేటీఆర్ కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా . కార్యక్రమం లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల లోని పిల్లలకు పలకలు,నోట్ బుక్స్, పెన్సిల్స్ మరియు క్రాయన్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నం రాజు, రాగం జంగయ్య యాదవ్, దార్గుపల్లి నరేష్, అంజమ్మ, బాలమణి, మాధవి,నారాయణ, నరేష్ సింగ్, బిక్షపతి, ప్రభాకర్, పొన్నయ్య,పరమేష్, ఖాదర్ ఖాన్, మక్ బూల్, తాహెర్ తదితరులు పాల్గొనడం జరిగింది

## యూరియా జిల్లాకు సరిపడా అందుబాటులో ఉంది జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలి

■ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించా





నల్లబెల్లి జులై 24 తెలంగాణ పత్రిక :జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాలో యూరియా పంపిణీ మిడ్డెమిల్స్ లో పిల్లలకు మేను ప్రకారంగా పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారా లేరా అనే దానిపై నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ పిఎసిఎస్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల , రుద్రాగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోల్లోని పల్లె లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేశారు.నల్లబెల్లి మండలంలో అదనంగా పిఎసిఎస్ సెంటర్లు ప్రారంభించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు గుండ్లపహాడ్ లో ప్రారంభించిన సెంటరు ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ యూరియాను ఎకరానికి ఒక బస్తా మాత్రమే వేయాలని, ఎక్కువగా యూరియా వేసినట్లు అయితే యూరియా నత్రజని శాతం తగ్గుతుందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు మీరు పండించే పంటలలో మెలుకువలు చెప్పుటకు ప్రతి శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారని జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు.రైతులకి సరిపడ యూరియా అందుబాటులో ఉందని,ఎవరు ఆధైర్య పడకూడదని ,యూరియా ఎక్కువగా నిలువలు ఉండకూడదని, ఇంట్లో నిలువ చేయడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయని , అదే కాకుండా యూరియా నత్రజని శాతం తగ్గి పోతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం నల్లబెల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,తో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించుటలో ప్రభుత్వ పాఠశాలల పని తీరు పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా తనికి చేశారు.
ఈ తనిఖీలో గుండ్లపహాడ్ ప్రైమరీ స్కూల్ పరిశీలించి వర్షాకాలంలో శుభ్రత పరిశుభ్రత పాటించాల్సిందిగా పిల్లలకు సూచించారు.రుద్రాగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ క్లాస్ రూమ్ లను , కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించారు. అక్కడి విద్యార్థుల విద్య బోధన ఎలా ఉంది అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పిల్లల మేధా శక్తిని పరిశీలించుటకై హిందీ,తెలుగు ఇంగ్లీష్ ను పిల్లలతో చదివింది వారి ప్రజ్ఞను గుర్తించి వారికి కంపాస్ బాక్స్ ను గిఫ్ట్ గా అందించారు. అందుకు పిల్లలు జిల్లా కలెక్టర్ కి థాంక్స్ చెప్పగా...పిల్లల్లోని ఆనందాన్ని చూసి ఇలాంగే గుడ్ మార్క్స్ తెచ్చుకుంటే మీకు మంచి మంచి గిఫ్ట్స్ వస్తాయని పిల్లల్లో ఉత్సాహాన్ని నింపారు.పిల్లల చదువు లో నాణ్యతా ప్రమాణాలను పెంపొందించేలా ఏ ఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఉపయోగించి) డిజిటల్ క్లాసుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందించాలని ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుకు, టీచర్లకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, నల్లబెల్లి తహసిల్దార్ కృష్ణ , మండల వ్యవసాయ అధికారి బి రజిత వ్యవసాయ విస్తరణ అధికారులు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర, తదితరులు ఈ సందర్శనలో ఉన్నారు.

## ఐటి మాజీ మంత్రి వేడుకలను ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

■ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం భవిష్యత్ బిఆర్ ఎస్ దే
■ యువత బిఆర్ ఎస్ కు మద్దతుగా నిలబడాలి
■ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తడాఖా చూపెట్టాలి
■ నల్లబెల్లి బస్టాండ్ సెంటర్ లో బిఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ బర్త్ డే సంబరాలు
■ టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసిన మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాని



నల్లబెల్లి జులై 24 తెలంగాణ పత్రిక :బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మాత్యులు తెలంగాణ భవిష్యత్ కు సూచిక, వర్తమాన రాజకీయాలకుఅతీతుడు తారక రామారావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నల్లబెల్లి బస్టాండ్ సెంటర్ లో మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే విఫలం చెందిందని రాబోయే ప్రభుత్వం బిఆర్ ఎస్ పార్టీ దే అన్నారు.. ఇందుకు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు గట్టి బుద్ది చెప్పాలన్నారు.. కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇళ్లు మంజూరులో అవకతవకలపై ధర్నా

■ అర్హులను గుర్తించి 2వ విడతలో
■ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలి
■ ఎండీవోకి వినతిపత్రం అందించిన
■ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు



చర్ల జులై 24(తెలంగాణ పత్రిక) :చర్ల మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ ఐనవోలు పవన్ ఆధ్వర్యంలో ఎండీవో ఆఫీసు ముందు ఇందిరమ్మ ఇళ్లు మంజూరులో అవకతవకలపై ధర్నా నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు లో లోపాలు ఉన్నాయని, అవినీతి జరిగిందని, సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ నాయకులే బహిరంగంగా పత్రిక ప్రకటన కూడా ఇచ్చారని, కాబట్టి మంజూరైన 881 లో అనర్హులను గుర్తించి వారి పేర్లు తీసీ వేయాలని, అట్టి ఇళ్లను అర్హులైన పేద వారికి మంజూరు చేసి, మళ్లీ సర్వే చేయాలని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ ఐనవోలు పవన్ అన్నారు. ఇందిరమ్మ కమిటీ లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉండుట వలన వారి ఇష్టానుసారంగా ఇళ్లు ఉన్న వారికి ఇళ్లు, దాబాలు ఉన్న వారికి కూడా ఇళ్లు వచ్చాయని, ఒకే కుటుంబానికి 3 ఇళ్లు, గతంలో ఇందిరమ్మ పథకం ద్వారా వచ్చిన వారికి కూడా మంజూరు చేశారని, అర్హులైన బీద వారికి, గడ్డి గుడిసెలు ఉన్నవారికి, చాలా మందికి న్యాయం జరగలేదని, వారి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మంజూరు చేసారని, పార్టీలకు అతీతంగా బీద వారికి న్యాయం చేయాలన్నదే మా పార్టీ అభిప్రాయమని, ఎమ్మెల్యే ఫార్వర్డ్ చేసిన వారి పేర్లు మాత్రమే మంజూరు చేసినట్లు తెలిసిందని అన్నారు. ఇకనైనా అర్హులను గుర్తించి వారికి 2 వ విడతలో న్యాయం చేయగలరని, ఈ సమస్యపై ఎండీవోకి వినతిపత్రం ఇచ్చారు. వారు కలెక్టర్ కి పంపిస్తాను అని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, బీసీ సెల్ అధ్యక్షులు గోరంట్ల వెంకటేశ్వరరావు, డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్, నెర్రిబోయిన చంద్రశేఖర్, ఎస్ సీ సెల్ అధ్యక్షులు ఎడ్ల రామదాసు, రాట్నాల శ్రీరామ్మూర్తి, కొంబత్తిని రాము, కట్టం కన్నారావు, తడికల బుల్లేబాయి, చందు, కెప గణేష్, సిద్ది రాజు, పాగా రాంప్రసాద్, సంతపూరి సతీష్, మైపా ఈశ్వరరావు, వెంకటేశ్వర్లు, బట్ట కొమరయ్య, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మపురి సర్కిల్ వాలీబాల్ విజేతగా వెల్గటూర్

■ రన్నర్ గా గొల్లపల్లి జట్టులి
■ విజేతలకు బహుమతి ప్రధానం చేసిన సిఐ రాం నర్సింహ రెడ్డి, ఎస్సై ఉమాసాగర్







జగిత్యాల జిల్లా :ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో వెల్గటూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన వాలీబాల్ టోర్నీలో వెల్గటూర్ జట్టు విజేతగా నిలిచింది. రన్నర్ గా గొల్లపల్లి జట్టు నిలిచింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ రాం నర్సింహారెడ్డి హాజరై విజేతలకు నగదు బహుమతి తోపాటు, ట్రోఫీలను ప్రధానం చేశారు.సీఐ రాంనర్సింహారెడ్డి మాట్లాడుతూ,"యువత మేలుకో గంజాయి మానుకో" నినాదంతో మాదకద్రవ్యాల నిర్మూలన ధ్యేయంగా పోలీస్ శాఖ ఈ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. యువతను చెడు ఆలోచనల నుంచి దృష్టి మళ్లించడానికి క్రీడలు ఒక రకంగా ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, లేనిచో ఇబ్బందులు తప్పు అన్నారు.
స్థానిక ఎస్సై ఉమాసాగర్ వెల్గటూర్ వాలీబాల్ క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. కార్యక్రమంలో ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్,జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. నందయ్య, ఇంచార్జ్ కొండల్ రెడ్డి,పద్మలతా మేడం, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ బుచ్చిరెడ్డి, తాజుద్దీన్,క్రీడాకారులు కాంపల్లి సతీష్, మూగల సంతోష్, నక్క సురేష్, మేకల వికాస్, మూగల రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సబ్సిడీ ద్వారా అందిస్తున్న ఫర్టిలైజర్ యూరియాను తరలించే క్రమంలో ఈ నెల జూలై 8న నమోదైన కేసులో ప్రధాన నిందితుడు అరెస్టు జైనథ్ సిఐ డి సాయినాథ్

■ ఈ నెలలో విశ్వసనీయ సమాచారం మేరకు రెండు వాహనాలలో 150 బ్యాగుల ఫర్టిలైజర్ను మహారాష్ట్రకు తరలించిన ముఠాలో కీలక నిందితుడు అరెస్టు.
■ జులై 8 తారీఖున ఐదుగురిపై బేల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు




(తెలంగాణ పత్రిక ) అదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం జూలై 24 : నిందితుడు సునీల్ (హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీ) ప్రోప్రైటర్ అరెస్ట్. ఈ నెల 8 వ తారీకున బేలా పోలీస్ స్టేషన్ నందు విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా పోలీసులు 150 సంచుల్లో ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న ఫర్టిలైజర్ను అక్రమంగా తరలిస్తున్న ముఠాలోని కీలక సభ్యుడిని హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రోప్రైటర్ ఏ వన్ సునీల్ ను ఈరోజు అరెస్టు చేయడం జరిగిందని జైనథ్ సిఐ డి సాయినాథ్ తెలియజేశారు. ఈ కేసు నందు రెండు వాహన లను సీజ్ చేసి ఇద్దరు డ్రైవర్లను సంఘటన స్థలంలో అదుపులోకి తీసుకుని, మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని, అందులోని మొదటి సభ్యుడు %ూ%-1 సునీల్ ను ఈరోజు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 8వ తారీఖున జరిగిన ఈ వాహన స్వాధీనం సందర్భంలో దాదాపు 150 బ్యాగుల్లో 67.5 క్వింటల్లా ఫర్టిలైజర్ ను మహారాష్ట్రకు తరలించకుండా జిల్లా పోలీసులు అడ్డుకొనడం జరిగిందని నిర్వాహకులకు పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు ఈ కేసులో మొదటి నలుగురిని అరెస్టు చేయడం జరిగిందని, ప్రస్తుతం ప్రధాన నిందితుడు ఒక్కరిని అరెస్టు చేయడం జరిగిందని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, రైతుల సంక్షేమం కొరకు నకిలీ విత్తనాలు అమ్మిన వారిపైన కూడా కఠిన చర్యలు తీసుకున్నట్లు జిల్లా పోలీసులు ప్రజల రక్షణకై అనుక్షణం ఎల్లవేళలా కృషి చేస్తూ ఉంటారని తెలిపారు.

## నిరుపేద విద్యార్థులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చేయూత



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలలో భాగంగా బహదూర్ పల్లి లోని కెఎం.పాండు మెమోరియల్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సౌజన్యంతో ఘనంగా నిర్వహించారు. "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకుల ద్వారా వొకేషనల్ విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందించారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో కేక్ ను కట్ చేసి, కళాశాల ఆవరణలో చెట్లను నాటి కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ ను కేంద్ర బిందువుగా అభివృద్ధి పరిచి పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చి ప్రపంచపటంలోనే హైదరాబాద్ కు బ్రాండ్ ఇమేజ్ తెచ్చిన నాయకులు కేటీఆర్ అని, కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, నాయకులు సగ్గిడి పద్మా రావు, సత్యనారాయణ, మురళీ, దామోదర్, నారాయణ రావు,
వొకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ మైమూన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పుల్కల్లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**పుల్కల్ జులై 25 (తెలంగాణ పత్రిక న్యూస్ ) ప్రతినిధి రవికుమార్:** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల బి,ఆర్,ఎస్, పార్టీ అధ్యక్షులు మాచర్ల విజయకుమార్ ఆధ్వర్యంలో కే,టీ,ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు , కేటీఆర్ జన్మదిన సందర్భంగా పార్టీ కార్యకర్తలతో కలిసి ఓ ఫంక్షన్ హాల్ లో పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాటుచేసిన కేటీఆర్ కు జన్మదిన వేడుకలు తెలిపారు, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని మాచర్ల విజయ్ కుమార్ ఆకాంక్షించారు ,ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బేగరి విష్ణయ్య, మహేష్ బాబు
,శ్రీనివాస్ చారి, రాజా గౌడ్ ,పెద్ద గొల్ల అంజయ్య, తాడుమన్నూర్ మనయ ,చిట్టెపు వీరారెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి, మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు,

## చలో హైదరాబాద్ ఆగస్టు 13న వికలాంగుల భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయండి

- పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ



**కొత్తగూడెం ఆర్ సి జూలై 24 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: కొత్తగూడెం క్లబ్ జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వికలాంగుల జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల కోసం మేనిఫెస్టో పెట్టిన డిమాండ్లను అమలు చేయాలని మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా చేయూత పింఛన్దారుల సదస్సును హైదరాబాద్ రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఆగస్టు 13 వికలాంగుల గర్జన సభను జయప్రదం చేయటం కోసం జిల్లాల వారిగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు వృద్ధులు వికలాంగులు వితంతువులను హైదరాబాద్ తరలించడానికి సమాజం చేశారు ఈ కార్యక్రమంలో బుట్టి నరేష్ వికలాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి, దామెర్ల సర్వే శ్, జిల్లా ఇన్చార్జిలు ములకలపల్లి రవి మాదిగ వెంకటేశ్వర మంద వెంకటేశ్వర్లు మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య మాదిగ, చెంగల గురునాథం, ఇసంపల్లి కృష్ణ, నల్ల గట్ల వెంకన్న, దాసరి శ్రీను, ఎమ్మార్పీఎస్ లక్ష్మీదేవి పల్లి మండల ఇంచార్జ్. కొప్పుల రమేష్ మాదిగ. తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి జన్మదిన వేడుకలు



**గుండాల, తెలంగాణ పత్రిక:** గుండాల మండల కేంద్రంలో బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి, సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద యువజన విభాగం మండల అధ్యక్షులు అట్ల రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తారక రామారావు కు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎండి. ఖలీల్, మాజీ జడ్పిటిసి మండడి రామకృష్ణ రెడ్డి, రాంమల్లు, చెన్నారెడ్డి, గిరి కత్తుల శ్రీనివాస్ కొమ్ము గళ్ళ దయాకర్, జటంగి రాజు, వెల్మనేటి నాగరాజు, నాగెల్లి రమేష్,పి.లింగస్వామి, ఉదయ్,కే. సాయి కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి మున్సిపల్ కమిషనర్ శశిధర్



**వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక జూలై 24 :**ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం ఐదవ వార్డులో కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి వీరి వీధిలో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని రోడ్లపై చెత్తాచెదారం వేయకుండా తడి చెత్త పొడి చెత్త చెత్తబుట్టిల్లో ఉంచుకొని మున్సిపాలిటీ బండి వచ్చినప్పుడు వాటిలో వేయాలని ప్రతి ఒక్కరు మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితోపాటు ఐదవ వార్డు కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తిప్పడం పల్లి గ్రామంలో చౌడేశ్వరిమాత మహోత్సవాల లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జులై 24:** ఆత్మకూర్ మండల పరిధిలోని తిప్పడం పల్లి గ్రామంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు చౌడేశ్వరి మాత ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమలు నిర్వహించారు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీలు బంగారు శ్రీనివాసులు వీరేష్ లింగం మాజీ వైస్ ఎంపీపీ కోటేష్ తిప్పడంపల్లి మాజీ సర్పంచ్ బుచ్చన్న యాదవ్ లక్ష్మీకాంత్ , విష్ణువర్ధన్ రెడ్డి , వేణుగోపాల్ రెడ్డి భీమన్నలు నాయకులను శాలువతో సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా వేడుకలను జరుపుకున్నారు

## రిజర్వేషన్ల కోసం నిరీక్షణ సమీపిస్తున్న స్థానిక ఎన్నికలు

- ఖరారు కాని రిజర్వేషన్లు ఆశావాహుల్లో ఉత్కంఠ

**కామారెడ్డి, జూలై 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండ టంతో ఆశావావుల్లో ఉత్కంఠ కొనసాగుతుంది. ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయకపోవడంతో అవకాశం ఎవ రికి వస్తుంది? ఎవరికి చేజారుతుందోనని ఆందోళన వ్యక్తమవుతుంది. స్థానిక సంస్థల ప్రభుతం షెడ్యూల్ ప్రకటించిన వారంరోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్న విషయం తెలుసుకుంటున్న ఆశావాహుల్లో రిజర్వేషన్ల ఖరారు టెన్షన్ పట్టుకుంది. కామారెడ్డి జిల్లాలో 532 గ్రామ పంచాయతీలు ఉండగా 862 ఎంపీటీసీ స్థానాలు, జడ్పీటీసీ స్థానాలు 25, 25 ఎంపీపీ లకు ఎన్నికలు జరగనున్నాయి. గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలలో తమ అదృష్టాన్ని పరిక్షించు రిజర్వేషన్ కలిసి వస్తేనే పోటీకితమకు రిజర్వేషన్లు కలిసి వస్తేనే పోటీ చేసేందుకు అవకాశం ఉంటుం దని పలు వురు ఆశావహులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేయకపో వడంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. రిజర్వేషన్లు కలిసి వస్తేనే పోటీకి సిద్ధంగా ఉంటామని కొందరు చెప్తుండగా.. తమకుగ్రామపంచాయితి అనుకూలంగా రిజర్వేషన్లు వచ్చే విధంగా చూడాలని స్థానిక ఎమ్మెల్యేల వద్ద ఆశావాహులు మొరపెట్టుకుంటున్నారు. తమకు రిజర్వేషన్ అనుకూలంగా వస్తే గెలిచి తీరు తామని, లేదంటే తమ ఆశలు గల్లంతేనని అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. మద్దతిచ్చేలా ఒప్పందాలు
త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వస్తుం దని భావిస్తున్న నేపథ్యంలో పలువురు ఆశావహులు గందరగోళానికి గురవుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు అయ్యేవరకు పోటీపైన ఎటూ తేల్చుకోలేక పోతున్నారు. రిజర్వేషన్లు కలిసి వస్తే తమకు మద్దతు ఇవ్వా లని లేకుంటే మీకు అనుకూలంగా రిజర్వేషన్లు కలిసి వస్తే మద్దతు ఇస్తామంటూ ఒప్పందాలు చేసుకుంటున్నారు. పార్టీలు పక్కన పెట్టి గ్రామ అభివృద్ధికి, తమకు రాజ కీయ అవకాశం కలిసి వచ్చేందుకు రాజకీయాల్లో ఓనమాలు నేర్చుకునేందుకు పోటీ ఏకైక మార్గమని భావిస్తున్నారు. పోటీకి కొత్త వాళ్ళు తహతహస్థానిక సంస్థల ఎన్నికలకు దూరంగా ఉండాలని పాత వారు చూస్తుండగా, కొత్త వారు మాత్రం తాము పోటీలో ఉంటామంటే తాము పోటీలో ఉంటా మంటూ ప్రకటించుకుంటున్నారు. కుల సంఘాలలో మద్దతు కోసం చర్చించుకుం టున్నారు. గ్రామాల్లో ఏ కార్యక్రమం నిర్వహించినా పాల్గొంటూ పోటీలో ఉంటే తమకు అవకాశం ఇవ్వాలని మాట తీసుకుం టున్నారు. గెలిపిస్తే అండగా నిలుస్తానని కుల సంఘాలకు హామీలు కూడా ప్రకటించే స్తున్నారు.

## రోడ్లను డ్రైనేజీలను మరమ్మత్తులు చేయాలి అంటు వ్యాధులు లేకుండా చర్యలు తీసుకోవాలి



**(తెలంగాణ పత్రిక జులై 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**రోడ్డు పక్కన ఉన్న నీళ్లను తొలగించాలి. అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి.సిపిఐ మహమ్మద్ సలాం . ఖమ్మం నగరంలో చిన్నపాటి జల్లు పడితే చెరువుల మారిపోతున్న డ్రైనేజీలో మరియు రోడ్లు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ వాహనా ధారులు సైతం తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు ఎప్పుడు ఏం జరుగుద్దో భయంతో వాహనదారులు పాదాచార్యులు తీవ్ర ఇబ్బందులు పడుతూ భయపడుతున్నారు.డ్రైనేజీ వ్యవస్థ అద్వానంగా ఉంది నీళ్లు వచ్చే పరిస్థితి ఉంది అండర్ డ్రైనేజీ అమలు చేస్తామని చెప్పి ఇంతవరకు పాడుబడిన వ్యవస్థ నుంచి పూర్తిగా అద్వానంగా తయారయింది. ఒక పక్కన రోడ్లు గుంటలుగా మారి నీళ్ళు నిలిచి ఇరువైపున దుర్వాసన వస్తుంది రోడ్ల పరిస్థితి అయితే మరి ఇబ్బందికరంగా మారింది ఏదో నామ్ కే వాస్తు బస్టాండ్ రోడ్డు బస్టాండ్ ఇరువైపున ఏదో డాంబర్ చల్లి చేతులు దులుపుకున్నారు అది కూడా ఎక్కడికి అక్కడ పేచ్చులు ఊడి వేసిన చూర అంతా రోడ్డుపై ఊడి వచ్చేసింది ముఖ్యంగా ప్రధాన రహదారి అయిన కాలువడు సెంటర్ పాత బస్టాండ్ మయూరి సెంటర్ నూతన బస్టాండు పక్కన ఉన్న మసీదు పక్క రోడ్డు కి డ్రైనేజీ నీరు నీరు నిండి రోడ్డు మీదకు వస్తున్నాయి ఇప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఈ చినుకులకి నిలిచిపోయిన నీరు అధ్వానంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ వల్ల అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నాయి ఇప్పటికే జరాలు జలుబులు దగ్గులు డెంగ్యూ తో జనాలు బాధపడుతున్నారు అందుకే తక్షణమే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈరోజు అనేక సెంటర్లలో సిపిఐ ప్రతినిధి బృందం సందర్శించింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివరెడ్డి, డాక్టర్ ఖాసీం పాషా, జాల. నరసింహారావు, మహమ్మద్. మజీద్, షేక్ చానా, దుర్గానాథ్ తదితరులు పాల్గొన్నారు.

## థెరిస్సా మానసిక దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో అన్నదాన కార్యక్రమం





**(తెలంగాణ పత్రిక జులై 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**థెరిస్సామానసిక దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో, దివంగత తుమ్మల వెంకట సాయి లీల మరియు తుమ్మల వాసుదేవ భగవం తరావు తల్లిదండ్రుల వర్ధంతిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులైన పులిపాటి శ్రీనివాసరావు ఆదిలక్ష్మి (అల్లుడు, కూతురు), తుమ్మల వెంకటేష్ నిత్య సౌజన్య (కొడుకు, కోడలు), మరియు మనవరాళ్లు గాయత్రి భవ్యశ్రీ, జ్ఞానశ్రీ భగవతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు గన్నోజు గోవిందమ్మ తాడోజు వెంకటాచారి జుజ్జూరి వెంకటాచారి ఈ సందర్భంగా కేంద్రంలోని దివ్యాంగులకు స్వచ్ఛమైన ఆహారం వడ్డించబడింది. కార్యక్రమంలో పాల్గొన్నవారంతా మానవతా మక్కువతో సదాశయంతో పాల్గొనడం గమనార్హం.థెరిస్సా మెంటల్లీ చాలెంజ్డ్ రిహాబిలిటేషన్ సెంటర్ సెక్రటరీ పరుచూరి వనజ కుమారి చీఫ్ సెక్రటరీ పరుచూరి నాగేశ్వరరావు హెచ్ఆర్ ఆర్ సి స్టేట్ చైర్మన్ బి కే రవీందర్ రెడ్డి కేంద్ర సిబ్బంది, నివాసితులు, మరియు స్థానికులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఈ సేవ కార్యక్రమం మా తల్లిదండ్రుల ఆత్మలకు శాంతి చేకూరాలన్న మనస్సుతో నిర్వహించాం. మానవతా భావనకు ఇది ఒక చిన్న దాహం," అని పులిపాటి శ్రీనివాస రావు ఆదిలక్ష్మి తెలిపారు.అన్నదానం అనంతరం కేంద్రంలోని పిల్లలతో ముచ్చటిస్తూ, వారికి అవసరమైన వస్తువులు అందించారు. ఈ కార్యక్రమం లో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు గన్నోజు గోవిందమ్మ తాడోజు వెంకటాచారి జుజ్జూరి వెంకటాచార పులిపాటి సతీష్ పులిపాటి వినయ్ మరికొందరు పాల్గొన్నారు.

## వర్షంలోనూ వాహనాల తనిఖీలు



**ఏన్కూర్ (తెలంగాణ పత్రిక )జూలై 24 :** మండల పరిధిలో గురువారం సాయంత్రం ముమ్మరంగా వాహనాలు తనిఖీలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వాహనదారులు డ్రంక్ అండ్ డ్రైవ్ హెల్మెట్ ధరించకుండా రూల్స్ కి విరుద్ధంగా డ్రైవింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రఫీ ,పోలీస్ సిబ్బంది కూడా వాహనాలు తనిఖీలు చేశారు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలన తప్పకుండా పాటించాలని, వాహనాలపై పెండింగ్ ఉన్న చలానాలు వెంటనే చెల్లించాలి లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలియజేశారు.

## సాయి మందిరంలో ప్రత్యేక పూజలు మహా అన్నదానం

- అన్నదాత గంటా సత్యనారాయణ భారతి
- సాయి మందిరం చైర్మన్ నల్లపాటి నరసింహారావు



**కోదాడ : జూలై 24 :**కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం సాయి మందిరంలో గంటా సత్యనారాయణ భారతి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి వారి చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా సాయి మందిరం చైర్మన్ నల్లపాటి నరసింహారావు మాట్లా డుతూ ప్రతి గురువారం దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదానానికి దాతలు సహక రించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముంద్ర రంగారావు, ఏదులాపురం శ్రీనివాస్ రావు, శరబయ్య, అర్చకులు సాయి శర్మ, కోళ్లూరి శేషు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన

- శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు
- మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ



**జహీరాబాద్ ప్రతినిధి జులై 24(తెలంగాణ పత్రిక ) :**జహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు12 చెక్కులను గాను ?4,30,000విలువ గల చెక్కులను క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మరియు ప్యాక్స్ చైర్మన్ మచ్చేందర్ కలిసి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఝరసంఘం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం మాజీ కేతకీ ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్ మాజీ ముగడంపల్లి సర్పంచ్ ఫోరమ్ మాజీ అధ్యక్షులు సురేష్ మండల బీసీ సెల్ అధ్యక్షులు అమిథ్ కుమార్ ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాతోడ్ మాజీ సర్పంచ్ లు విజయ్ చిన్న రెడ్డి, జగదీష్ అబ్రహం,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు సహీద్, పెంట రెడ్డి చెంద్రకాంత్ రెడ్డి, పర్వేజ్ పటేల్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయకులు బస్వారాజ్ కె కిష్టయ్య ప్రభాకర్ వీర్ శెట్టి శ్రీనివాస్ రాజు అభిషేక్ రెడ్డి రాతోడ్ భీమ్ రావు నాయక్ లక్ష్మయ్య అశోక్ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు ఈ సంధర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు

## ఘనంగా కెటీఆర్ జన్మదిన వేడుకలు



**జహీరాబాద్ ప్రతినిధి జూలై 24 (తెలంగాణ పత్రిక) :**తెలంగాణ ఆశాకిరణం పాలక ప్రభుత్వానికి ముచ్చేమటలు పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం పురస్కరించుకొని గురువారం రోజు ఎమ్మెల్యే గారి క్యాంపస్ కార్యాలయం లో శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కెటిఆర్ తెలంగాణకు ఆశాకిరణం కెసిఆర్ ప్రభుత్వం లో మంత్రి గా తెలంగాణ బ్రాండ్ ని విశ్వావ్యాప్తం చేసిన కెటిఆర్ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకొని ప్రజలు మరింత సేవ చేసేందుకు ఆ భగవంతుడు వారికి శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తూ వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమం లో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం పిఎసిఎస్ చైర్మన్ మచ్చేందర్ ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ మాజీ పట్టణ అధ్యక్షులు మోహిద్దీన్ మాజీ కేతకీ ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్ బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు రాకేష్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాతోడ్ బి సి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ మాజీ కోహీర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవి కిరణ్ మాజీ మొగుడంపల్లి మండల ఫోరం అధ్యక్షులు సురేష్ మాజీ సర్పంచ్ లు చిన్న రెడ్డి అబ్రహం విజయ్ జగదీష్ నాయకులు పర్వేజ్ పటేల్ సాయిద్ శంకర్ వీర్ శెట్టి చంద్ర కాంత్ రెడ్డి రాతోడ్ భీమ్ రావు నాయక్ అభిషేక్ రెడ్డి బి ఆర్ ఎస్వి నాయకులు పర్శురామ్ అశోక్ రెడ్డి ఫయాజ్ లావణ్ సందీప్ ప్రవీణ్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన ఎస్సై కి సన్మానం



**జహీరాబాద్ ప్రతినిధి జూలై 24( తెలంగాణ పత్రిక) :**జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నరేష్ కు బుధవారం నాడు పైడిగుమ్మల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ కి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పైడిగుమ్మల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చీమల ప్రశాంత్ ఉపాధ్యక్షుడు నేరేడు మహేష్ అనిల్ కుమార్ అంబేద్కర్ యువజన యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం



**జహీరాబాద్ ప్రతినిధి జూలై 24(తెలంగాణ పత్రిక) :**బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి రామారావు జన్మదినం సందర్భంగా మొగుడంపల్లి మండల కేంద్రంలో ఈ రోజు జరిగిన కార్యక్రమంలో వై నరోత్తం పాల్గొని పార్టీ నాయకులతో కలిసి జన్మదిన కేక్ ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది మరియు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో బీఆర్ఎస్ నాయకులు శికారి గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు వై నరోత్తం పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వై నరోత్తం మాట్లాడుతూ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రాష్టానికి బీఆర్ఎస్ పార్టీ ఎంతో అవసరమని అన్నారు పాఠశాలలో మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి అటు తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు శికారి గోపాల్ బి రాములు కె వెంకట్ చల్లా శ్రీనివాస్ రెడ్డి యం జైపాల్ జేట్టప్ప కృపాకర్ శికారి శ్రీనివాస్ విఠల్ బాల్ రాజ్ బి దిలీప్ జి విజయ్ నాగన్న సంతోష్ నర్సింలు రాజు అంజన్న అనంత్ రామ్ సంజీవ్ పాఠశాల హెచ్.యం.యం.డి.మక్సూద్ అలీ టీచర్ ధన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం కలెక్టర్

- నాణ్యమైన వైద్య సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారానే సాధ్యం కలెక్టర్‌జి
- ఇందిరమ్మ గృహ నిర్మాణాలు వేగం పెంచాలి
- బీసీ సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థుల నాణ్యమైన మెనూ అందించాలి
- ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య నాణ్యమైన భోజనం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్, 24 (తెలంగాణ పత్రిక):**ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పర్యటించారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎరువుల విక్రయాల షాప్ ను ఆయన సందర్శించి ఎరువుల నిలువలు, పలు రికార్డులను తనిఖీ చేశారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు, మందుల నిలువలు, స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వ్యాధుల నివారణకు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుతుందని అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారి విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. హాజరు శాతాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 100% ఉత్తినత లక్ష్యంగా విద్యాబోధన చేపడుతున్నామని తమ పిల్లలు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాన్ని పరిశీలిస్తూ విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని, , కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల మౌలిక వసతులతో ప్రభుత్వం విద్యాసంక్షేమానికి విశేష కృషి చేస్తుందని మంచిగా చదువుకుని విద్యను అభ్యసించే పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అనంత రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ ,మండల విద్యాధికారి యాదగిరి, వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, మరియు వివిధ శాఖల అధికారులు నాయకులు రైతులు విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎఈ తరుణ్

- విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- టీజీఎన్పిడిసీఎల్ ఎఈ తరుణ్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జులై 24 (తెలంగాణ పత్రిక):-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని అన్నపురెడ్డిపల్లి ఎఈ తరుణ్ స్పష్టం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ రైతులు, వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని తెలిపారు. తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదని, ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి టీజీ ఎన్పీడీసీల్ టోల్ ఫ్రీ1912 ద్వారా తెలియచేయగలరన్నారు. ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెం, వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని, తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. పశువుల యాజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు, స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు. ఒక వేళా కరెంట్ వైర్లు కింద పడి ఉంటె కాపరి వాళ్ళు గమనించి పశువులను వాటిని తాకకుండా అప్రమత్తం చేయాలని కోరారు. ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు మరియు సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించాలన్నారు. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరారు ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారమన్నారు. వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు, మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయన్నారు. రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదన్నారు. వ్యవసాయ పంపుసెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయని, ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వు తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చున్నారు. రైతులు, వినియోగదారులు స్వయంగా చిన్న మరియు పెద్ద కరెంట్ పనులను సొంతంగా చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని , అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారని, విద్యుత్ కంచె ల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, రైతులు అప్రమతంగా ఉండాలని , ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరారు. విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం చట్ట రీత్యా నేరం అని ఆయా రైతులకు తెలుపగలరన్నారు. విద్యుత్ సిబ్బంది చేయదగిన పనులు, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరు చేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరమన్నారు. మోటారు రిపేరు అర్హత గల ఎలక్ట్రీషియన్ తో రిపేర్లు చేయించాలని, వ్యవసాయ మోటార్లకు మరియు గృహాలలో నాణ్యత గల,అతుకులు (జాయింట్స్ ) లేని సర్వీసు వైరును మాత్రమే ఉపయోగించాలని, గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్లను సంప్రదించి వారి సేవలను పొందాలన్నారు.

# అత్యవసర సమయాలలో తప్ప బయటికి రాకూడదు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



**ఆదిలాబాద్ జిల్లా, జులై 24 :-** 3 రోజులపాటు జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రంగా పూర్తి అప్రమత్తత.(తెలంగాణ పత్రిక) అదిలాబాద్ జిల్లా జులై 24

24/7 అందుబాటులో అత్యాధునిక సదుపాయాలతో డిడిఆర్ఎఫ్ (డి డి ఆర్ఎఫ్) బృందం. యువత జలపాతాల వద్ద ప్రత్యేక శ్రద్ధ వహించి ఉండాలని సూచన. ఎటువంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలి. కల్వర్టులపై, బ్రిడ్జిల పైనుండి నీరు ప్రవహించే క్రమం లో దాటకుండా ఉండాలి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్ర వాతావరణ శాఖ మూడు రోజుల పాటు భారీ వర్షాలు సూచించిన దృష్ట్యా జిల్లా ప్రజలకు ఎటువంటి ప్రమాదం తలెత్తకుండా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సూచనల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం, జిల్లా పోలీసు అధికారులు ఎల్లవేళలా అప్రమత్తతతో విధులను నిర్వర్తిస్తుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రత్యేక టెలి కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి జిల్లా పోలీసు అధికారులకు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అత్యవసర సమయాలలో తప్ప బయటకి రాకూడదని సూచించారు. ఎటువంటి సమస్యలు ఉన్న అత్యవసర సమయంలో డయల్ 100 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని సూచించారు. నూతనంగా శిక్షణ తీసుకున్న డిడిఆర్ఎఫ్ బృందం జిల్లాలో 24 గంటలు అందుబాటులో ఉంటుందని, ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా కాపాడతారని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని పోలీస్ స్టేషన్ల నందు అప్రమత్తతతో ఉంటుందని తెలిపారు. భారీ వర్షాలు పడి వరదలు సంభవించినప్పుడు కల్వట్ల ను, బ్రిడ్జిలను, గమనిస్తూ ఉండాలి. బ్రిడ్జిలపై నుండి నీరు ప్రవహించే సమయాలలో ప్రజలు వాటిని దాటకుండా ఉండాలని సూచించారు.
యువకులు అత్యుత్సాహంతో ఉధృతంగా ప్రవహిస్తున్న జల పాతాలు, వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్ళరాదు.జలాశయాలు, చెరువులు, వాగుల వద్ద మత్స్యకారులు, ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. వర్షం భారీగా ఉన్నప్పుడు పొలాలలో రైతులు విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకుండా ఉండాలని సూచించారు. చెట్ల కింద, పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల పక్కన ఉండకుండా చూడాలి. ముఖ్యంగా విద్యార్థులు, పిల్లలు పాత భవనాలలో ఉండకుండా చూడాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జలపాతాలు, చెరువులు, కుంటలు, అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకలు దగ్గర నీటి ప్రవాహం స్థితిగతులపై ముందస్తు సమాచారం తెలుసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పోలీస్ అధికారులు పర్యవేక్షించాలని తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజల రాకపోకలను గమనించాలని సూచించారు. వాహనదారులు రోడ్లపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, నీటి ప్రవాహం, వర్షం వల్ల ఏర్పడిన గుంతలు వాహనదారులకు
కనిపించక ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉందని జాగ్రత్తగా వాహనాలని నడపాలని సూచించారు. ఇలాంటి ప్రదేశాలలో ప్రత్యేకంగా పోలీసు సిబ్బంది సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మృతి

**గుండాల, తెలంగాణ పత్రిక:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాల బిందెల రాములు అనారోగ్యంతో మృతిచెందగా బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి. ఖలీల్, మాజీ జెడ్పిటిసి మందడి.రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, పిట్టల పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి యూఎస్పిసి డిమాండ్



**కూసుమంచి, జూలై 24 (తెలంగాణ పత్రిక న్యూస్ ) :**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం దశలవారి పోరాటాల్లో భాగంగా కూసుమంచి మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో తాసిల్దార్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది. విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని జీవో నెంబర్ 25 ను సవరించాలని 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను సత్వరమే విడుదల చేయాలని పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర 30 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి కి అందజేయడం జరిగింది.

## గ్రామ సమస్యలు తెలియచేసిన గ్రామ ప్రజలు



**గరిడేపల్లి (తెలంగాణ పత్రిక) జులై 24:**సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో సర్వారం గ్రామంలో వర్షాకాలం శీతాకాలం సీజన్ వచ్చింది గ్రామ పంచాయతి కార్యదర్శి కొత్తపల్లి నాగరాజు ను గ్రామ ప్రజల కలిసి మాట్లాడడం జరిగింది. ఆరోగ్యం, పారిశుద్ధ్యం, వ్యాధుల నివారణ చర్యలు, సమస్యలు దృష్టి లో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.గ్రామం లో మురికినీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు డెంగ్యూ మరియు సీజనల్ వ్యాధులు, దోమల పొగ నివారణ మందు చెత్త బండి, వీధి దీపాలు లాంటి సమస్యలు తెలియచేయడం జరిగింది ప్రత్యేక వనరులు కోసం గ్రామం లోని సమస్యలు మండల జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిమని గ్రామ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో చింతకాయల నాగేశ్వరావు, కొమరాజు భాస్కర్,రమేష్, బాలకృష్ణ,బాలసైదులు,వీరబాబు, కోటయ్య, జయమ్మ, చంద్రకళ,పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి



**కామారెడ్డి, జూలై 24,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**ప్రజలు మధ్య బిజెపి కార్యకర్తలు ఎల్లప్పుడూ గుంటూరు బిజెపి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని బిజెపి దోమకొండ మండల ఇన్చార్జ్ కుంట లక్ష్మారెడ్డి కార్యకర్తలకు సూచించారు కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామంలో భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో గురువారం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.
మండల ఇన్చార్జ్ కుంట లక్ష్మారెడ్డి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ
కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజలలో వుంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ స్థానిక సంస్థలలో ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు

## లబ్దిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి

- దుబ్బాక ఎంపీడీవో భాస్కర్ శర్మ



**దుబ్బాక, జూలై24(తెలంగాణ పత్రిక) :**దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను గురువారం దుబ్బాక ఎంపీడీఓ భాస్కర్ శర్మ సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నిర్మాణ పనులను త్వరగా త్వరగా చేపట్టాలన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలు చెల్లించాలని వినతి



**ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) జులై 24 :**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల పెండింగ్ వెంటనే వేతనాలు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్రంలో ని 32 జిల్లాల్లో ని 1579 ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు మండల స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు కాగా వీరికి గత నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదు వీరికి జనవరి 2025 నుంచి వేతనాలు కమిషనర్ కార్యాలయం హైదరాబాదు ద్వారా పొందుతున్నారు గతంలో పొందిన వేతనం అనగా 22,750 కి బదులుగా 19500 ఖాతాలో జమ చేశారు ఇలా వేతనాలు తగ్గించడం వల్లన ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా 2015 నుంచి విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం మాకు ఇంతవరకు ఉద్యోగ భద్రత మరియు ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు ఇప్పటికైనా మా చిరు ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని గత 10 సంవత్సరాల నుండి మాకు హెచ్ ఆర్సి పాలసీని వెంటనే అమలయ్యే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపాలని వెంటనే పెండింగ్ లో ఉన్న నాలుగు నెలలు వేతనాలు వెంటనే చెల్లించాలని మా సమస్యలు ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని ఎంపిడిఓ, జి.వి.యస్ నారాయణ, ఎంపిడిఓ, ఏన్కూర్ గారికి వినతి పత్రం అందజేసి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడానికి ఆపరేటర్ల సంఘం తరఫున విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

## తల్లాడ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూలై 24 :**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు. బిఆర్ఎస్ అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,దుగ్గి దేవర వెంకట్ లాల్. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు తల్లాడ మండల కేంద్రంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ మండల నాయకులు, యువజన నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువతీ,యువకులు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పెంచారుకార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రానికి దిక్సూచిగా కేటీఆర్ పని చేశారని గడచిన దశాబ్ద కాలంలో ఎన్నో వినూత్నమైన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకొచ్చారని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కేటీఆర్ ప్రధాన భూమిక పోషించారని,రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపించడంలో యువకుల్లో నూతన ఉత్తేజాన్ని తీసుకురావడంలో ఆయనొక రోల్ మోడల్ గా ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు..ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డశ్రీనివాసరావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్,మండల నాయకులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,బీసీ నాయకులు కోడూరి వీర కృష్ణ,పెరికే చిన్నబ్బాయి, బిఆర్ఎస్ పార్టీ తల్లాడ టౌన్ అధ్యక్షులు జివిఆర్, నాయకులు బద్దం కోటిరెడ్డి, కేతినేని చలపతిరావు,దగ్గుల శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, కటిక నరసింహారావు, నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
శుక్రవారం, జూలై 25, 2025
కరీంనగర్



# మానవత్వాన్ని చాటుకున్న భాను

కామారెడ్డి, జులై 24,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో రక్తహీనతతో చికిత్స పొందుతున్న రామవ్వ అను మహిళకు అత్యవసరంగా చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం కాగా పేషెంట్ కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించగా ఏబీవీపీ కార్యకర్త భానుప్రసాద్ స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.భాను వారం క్రితమే తనది బి పాజిటివ్ రక్తం అని ఎవరికైనా అవసరం ఉంటే ఫోన్ చెయ్యమని చెప్పారు. ఈరోజు రక్తం అత్యవసరం అని ఫోన్ చేయగానే వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వెంటనే స్పందించి రక్తం ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంతో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన భాను ప్రసాద్ని సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన నోడల్ ఆఫీసర్'



ఎల్లారెడ్డి, జులై24(తెలంగాణ పత్రిక ) :సదాశివనగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం కామారెడ్డి జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి షేక్ సలాం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే విధంగా ఎక్కువగా శ్రమపడి వాటి ఫలితాలను సాధించి మీ తల్లిదండ్రులకు మీ ఊరికి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.వార్షిక పరీక్షలకు అందరూ సన్నద్ధమై ఇష్టపడి కష్టపడాలని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. సమయాన్ని ఏమాత్రం వృధా చేయకుండా ప్రతి నిమిషం సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.కళాశాలలో విద్యార్థుల సంఖ్యలను పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## సుప్రీమ్ కోర్టు న్యాయవాదిని కలిసిన మద్దిశెట్టి సామేలు



సత్తుపల్లి, జులై 24 (తెలంగాణ పత్రిక) :న్యూ ఢిల్లీ లోని విశ్వ హిందూ పరిషత్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, సుప్రీమ్ కోర్టు న్యాయవాది అలోక్ కుమార్ ని ఎన్సీపీ పార్టీ ఎన్డీయే కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు మర్యాద పూర్వకంగా కలిశారు.

## యువకులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి
## వాంకిడి ఎస్సై ప్రశాంత్ కుమార్

వాంకిడి జూలై 24 (తెలంగాణ పత్రిక):-వాంకిడి మండలం లోని సర్కేపల్లి గ్రామంలో గురువారం పోలీసులు "పోలీసు మిత్ర" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ గారు మాట్లాడుతూ.. యువకులు, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, దాని వల్ల కలిగే దుష్ప్రభావాల పై అవగాహన కల్పించారు. విద్యార్థులు రోజు పాఠశాల మరియు కళాశాలకు వెళ్ళి శ్రద్ధగా చదివి , ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్సై గారు ఆకాంక్షించారు. మరియు ఆ సాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రశాంత్ గారు గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమం



(తెలంగాణ పత్రిక జులై 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యం లో ఈరోజు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్నోజు గోవిందమ్మ తాడోజు వెంకటాచారి జుజ్జురి వెంకటాచారి విశ్వబ్రాహ్మణ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు పాల్గొనడం జరిగింది.

## 36 గంటలు గడిచిన లభించని మృతదేహం

■ పార్టీ కార్యకర్తలు అధికారులకు సహకరించండి మంత్రి సీతక్క





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం రాయి తొట్టి వాగులో ఆగబోయిన నరేష్ గల్లంతయి 36 గంటలు కావస్తున్న, అతని ఆచూకీ ఇంతవరకు లభించలేదు. రెవెన్యూ అధికారులు పోలీసులు తనిఖీలు ముమ్మరం చేసిన ఫలితం లేకుండా పోతుంది. గల్లంతయిన నరేష్ విషయంపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. రిస్కీని ఛేదించేందుకు 60 మంది దాకా శ్రమిస్తుండడం. సీతక్క అధికారులను ఎప్పటికప్పుడు ఫోన్లలో సంభాషిస్తూ నరేష్ విషయం ఆరా తీస్తున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా కంప్యూటర్ ఆపరేటర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి



ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) జులై 24 :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల పెండింగ్ వెంటనే వేతనాలు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్రంలో ని 32 జిల్లాల్లో ని 1579 ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు మండల స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు కాగా వీరికి గత నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదు వీరికి జనవరి 2025 నుంచి వేతనాలు కమిషనర్ కార్యాలయం హైదరాబాదు ద్వారా పొందుతున్నారు గతంలో పొందిన వేతనం అనగా 22,750 కి బదులుగా 19500 ఖాతాలో జమ చేశారు ఇలా వేతనాలు తగ్గించడం వల్లన ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా 2015 నుంచి విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం మాకు ఇంతవరకు ఉద్యోగ భద్రత మరియు ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు ఇప్పటికైనా మా చిరు ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని గత 10 సంవత్సరాల నుండి మాకు హెచ్ ఆర్సి పాలసీని వెంటనే అమలయ్యే విధంగా ప్రభుత్వానికి
నివేదిక పంపాలని వెంటనే పెండింగ్ లో ఉన్న నాలుగు నెలలు వేతనాలు వెంటనే చెల్లించాలని మా సమస్యలు ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని ఎంపిడిఓ, జి.వి.యస్ నారాయణ, వినతి పత్రం అందజేసి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడానికి ఆపరేటర్ల సంఘం తరఫున విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

# నేటి నుండి పవిత్ర శ్రావణ మాసం ప్రారంభం

■ కవి,లెక్చరర్ ఉమాశేషారావు







కామారెడ్డి ,జూలై 24,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :నేటి నుంచి శ్రావణ మాసం ప్రారంబం,ఆధ్యాత్మిక శోభితం శ్రావణమాసం. హిందూ పం చాంగం ప్రకారం సాధారణంగా జూలై ఆగస్టు నెలలో వస్తుంది హరిహర దేవుళ్లకు ప్రీతికరమై నదిగా ప్రతి సోమవారం శివుని ఆరాధించడంఎంతోఫలదాయ కమని పురాణాలు చెప్తాయి. శ్రావణ సోమవారం శివుడికి ఎంతో ప్రీతికరమైనదిశక్తిస్వరూ పిణులకు కూడా ఈ మాసం చాలా ప్రాముఖ్యమైనది. అస లుకు శ్రావణమాసం అనే పేరు ఎలా వచ్చింది ?అని మనం గమనిస్తే హిందూసంప్రదాయం ప్రకారం ప్రతి నెలకు నక్షత్రాన్ని బట్టి ఆ పేరు వస్తుంది. శ్రావణ మాసంలో పౌర్ణమి రోజు పూర్తి చంద్రుడుని ఆకారంతోచూస్తాం కనుక శ్రావణమాసం అనే పేరు వచ్చింది. దీనికి చంద్ర మాస పద్ధతిలో ఒక నక్షత్రం ఆధారం గా హిందూ నెలలకు పేర్లు నిశ్చయించబడతాయి. ఈ నెలలో వచ్చే ముఖ్యమైన పండుగలు వరలక్ష్మీ వ్రతం, నాగపంచమి, కృష్ణ జన్మాష్టమి, మొదలైనవి .ముఖ్యమైనవి ఈ మాసంలో సోమవారవ్రతలు, శుక్రవారం వ్రతాలుఆచరిస్తారు. చాలామంది మాంసాహారానికి దూరంగా ఉండి తమ శక్తి కొల ది దైవారాధనలో పాల్గొంటారు. వాతావరణ పరిస్థితులనుబట్టి కూడా వర్షాకాలం పునరుత్ప త్తికి ఎక్కువ అవకాశంఉంటుం ది దీనితో శీతోష్ణస్థితిలో వచ్చి న మార్పుల వల్ల జీర్ణక్రియ కూడా అంతా సులభం గా ఉండదు. అందు చేతఉపవాస ప్రక్రియ ఎంతో మేలు చేస్తుంది మానసిక శుద్ధి శారీరక శుద్ధి తో కూడి న మానసిక వృద్ధి కోసం భక్తి మార్గంలో ప్రయాణించడం శ్రావణమాసం యొక్క ప్రత్యేక త శివలింగ పూజలు అభిషే కాలు శివనామస్మరణ తులసి పూజలు మొదలగునవి చేస్తా రు.ప్రతిశుక్రవారం ముత్తయి దువలు పసుపుకుంకుమలుపంపి ణీ చేసుకుంటారు. దానధర్మా లకు తపస్సుయాగాలు,జపాల మాసంగాప రిగణిస్తా రుసంస్కృ తి తో పాటు ఆరోగ్యాన్ని ప్రసా దించే శ్రావణం ఎంతో ఫలప్ర దం. విష్ణు ఆలయాలు శివాల యాలు కూడాభక్తులతోకిటకిట లాడుతాయి కొన్ని కుటుంబాల వారు కొత్తగా పెళ్లయిన తర్వా త ఐదు సంవత్సరాల పాటు మంగళ గౌరీ వ్రతాలు మంగళ వారంఅనుసరిస్తారు.శ్రవణంలో అన్ని రోజులు శుభాన్ని సూచిస్తాయి.విష్ణువు జన్మ నక్షత్రం శ్రావణి.ఎడ్ల పొలాల అమావాస్య తో శ్రావణ మాసం ముగుస్తుంది.శ్రవణం లో పెట్టె నైవేద్యాలు ఆరోగ్యాన్ని ప్రోది చేసి,శ్రావణ శుక్రవారం రోజు పెట్టుకునే పసుపు, గంధం రోగ నిరోధక శక్తిగా పనిచేస్తుంది. నానపెట్టిన శనిగెలు ఎంతో ఆరోగ్యకరం.శ్రావణం లో వచ్చే రాఖీపండుగసోదరత్వానికి,నాగుల పంచమి విష సర్పాలను సైతం ప్రకృతి పరిరక్షణ లో అవశ్యం ఆధ్యాత్మిక ఆరోగ్య సమ్మేళనం శ్రావణం.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి వినతి పత్రం అందజేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై24 :వైరాలోని అయ్యప్ప స్వామి దేవస్థానం పక్కన గల శబరి గార్డెన్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తల్లాడ రైతు సోదరులు. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తల్లాడ రైతు సోదరులు తుమ్మల నాగేశ్వరరావు కి వినతి పత్రం ఇచ్చి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వైరా మార్కెటింగ్ పరిధిలోని తల్లాడ మండల పరిధిలోను ఆరు శీతల గిడ్డంగులు, రెండు కాటన్ కార్పొరేషన్ కొనుగోలు కేంద్రాలు, పది ప్రైవేట్ పత్తి కొనుగోలు కేంద్రాలు, 12 రైస్ మిల్లులు, రెండు దాల్ మిల్లులు కలవు అని మరియు తల్లాడ మండలంలో రైతు సోదరులు ప్రధానంగా పండించే పంటలు మిర్చి, వరి, పత్తి , మొక్కజొన్న పంటలు ఎక్కువ సాగులో తల్లాడ మార్కెట్ చెక్ పోస్ట్ భారీ ఎత్తున మార్కెట్ ఫీజు వసూల్ అవుతుందని సుమారుగా రెండు కోట్ల రూపాయలు పైగా రాష్ట్రాలు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో ఎక్కువ మార్కెట్ ఫీజు వసూలు చేయబడుతున్నాయని తుమ్మల నాగేశ్వరరావు కి విన్నవించడం జరిగింది. తల్లాడ పరిధిలో రైతు సోదరులకు కనీసమైన రైతు మార్కెటు వసతులు లేకపోవడం వలన రైతన్నలు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. కావున తల్లాడ నందు నూతన మార్కెట్ ఏర్పాటు చేసి రైతులకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు షెడ్లు, గోదాములు, అంతర్గత సిసి రోడ్లు, వే బ్రిడ్జి, విద్యుత్తు డ్రైనేజీ మొదలగు మౌలిక వసతులు కల్పించి నూతన మార్కెట్ త్వరగా ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రైతు సోదరులందరూ తుమ్మల నాగేశ్వరావు కి విన్నవించడం జరిగింది. రైతు సోదరులు మాటలు విన్న తుమ్మల నాగేశ్వర రావు సానుకూలంగా స్పందించి ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తారని మంత్రి , తుమ్మల రైతులకు హామీ ఇవ్వటంతో రైతు సోదరులు సంతోష్ వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈ క్రమంలో కాపా సుధాకర్, దగ్గుల రఘుపతి రెడ్డి, జక్కంపూడి కిషోర్, భూక్య అంజి ,వెంకటేశ్వర్లు, రామ్ అప్పారావు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు యువకులు తదితరు కాంగ్రెస్ పార్టీ నాయకులు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జననేత కేటీఆర్ జన్మదిన వేడుకలులి







బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావులి :
తెలంగాణ పత్రిక (న్యూస్)జులై24:ఆళ్లపల్లి మండలం: మండల పరిధిలోని మర్కోడు గ్రామంలోని బొడ్రాయి సెంటర్లో బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి మండల ప్రాథమిక హాస్పటల్లో పేషెంట్లకు బ్రెడ్ ప్యాకెట్లు పండ్లు పంపిణీ కార్యక్రమం.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు మాట్లాడుతూ గత పది సంవత్సరాల పరిపాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఐటీ శాఖ మంత్రిగా సేవలందిస్తూ వచ్చారని తెలిపారు ఇప్పుడు కూడా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సేవలందిస్తూ కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ పార్టీ కార్యకర్తలకు నేనున్నానంటూ ధైర్యం అందిస్తూ జరగబోయే స్థానిక ఎన్నికలకు కొదమ సింహంలా ముందుకు నడుస్తూ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన పై పోరాటం చేస్తూ ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను ఎండగడుతు నిలదీస్తున్న కేటీఆర్ పై తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచి ఉన్న మా మహానేత జన్మదిన వేడుకలు సందర్భంగా ఆళ్లపల్లి మండల ప్రభుత్వ ఆస్పటల్ దగ్గర బ్రెడ్ ప్యాకెట్లు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మర్కోడు సెంటర్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి,మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు,పార్టీ నాయకులు యాసారపు బాబు, ఆదాం,వేమూరి రాంబాబు,వేమూరి సత్యం,కీసరి రమేష్,దొడ్డి రాము, కంచర్ల వెంకన్న,జగన్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే జర్నలిస్టుల సంక్షేమం

■ ప్రభుత్వం ఏర్పాటు లో జర్నలిస్టుల భాగస్వామ్యం అభినందనీయం

వైరా/సత్తుపల్లి, జూలై 24 (తెలంగాణ పత్రిక) :కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జర్నలిస్టుల సంక్షేమం సాధ్యపడుతుందని సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు.. శుక్రవారం వైరా శబరి గార్డెన్ లోనిర్వహించిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మహాసభలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన జర్నలిస్టుల భాగస్వామ్యం అభినందనీయమన్నారు.. గత ప్రభుత్వం జర్నలిస్టుల సేవలను వినియోగించుకొని ఒడ దాటిన తర్వాత బోడ మల్లయ్య సామెతల వ్యవహరించిందన్నారు..
సమాచార శాఖ మంత్రి కూడా మన జిల్లా వాస్తవ్యులే కాబట్టి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ తీసుకుంటారన్నారు.. సత్తుపల్లి
జర్నలిస్టుల సంక్షేమాన్ని కోరుతూ ఏడాదికి ఐదు లక్షల చొప్పున బ్యాంక్ డిపాజిట్ చేస్తున్నట్లుగా తెలిపారు.. తద్వారా వచ్చిన వడ్డీతో పిల్లల చదువులు ఇతరత్రా కార్యక్రమాలు చేసుకునే అవకాశం ఉందన్నారు.. ఇండ్లు, ఇండ్ల స్థలాల విషయాల్లో కూడా ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని, అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.. సుదీర్ఘకాలంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇస్తున్న చరిత్ర మాకే ఉందన్నారు.. సత్తుపల్లి జర్నలిస్టులు మట్టా కుటుంబ సభ్యులన్నారు.. వాళ్ల సంక్షేమం
విషయంలో ఎక్కడా వెనుకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఖమ్మం
జిల్లా ఐజయు,టియుడబ్ల్యూజే జర్నలిస్టులు తదితరులు హాజరయ్యారు,

## ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద సెల్ఫీల కోసం ప్రమాదాల బారిన పడకూడదు

■ కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి, జులై 24,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :వర్షం కారణంగా ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాల వద్ద సెల్ఫీల కోసం ఎగబడి ప్రమాదాలు తెచ్చుకోవద్దని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు. గురువారం ఆయన పాల్వంచ మండల కేంద్రంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును పరిశీలించారు.రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి..
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ప్రవహించి వంతెనల పైనుంచి నీరు ప్రవహించే అవకాశం ఉందని తెలిపారు. కాలి నడకన, వాహనాలతో ప్రజలు వాగులు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి సమయంలో జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్లకూడదన్నారు. పశు వులను కాపలా కు నదులు, వాగుల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని సూచించారు.భద్రత ఏర్పాట్లు చేస్తున్నాం..జిల్లా పోలీసు యంత్రాంగం ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు, చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టిందన్నారు. ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24 గంటలు తమ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా అలర్ట్? చేశామని చెప్పారు. ఎవరికైనా విపత్కర పరిస్థితులు ఎదురైతే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసుల సేవలను పొందాలని కోరారు.

# సీఎంఆర్ చెక్కులను పంపిణీ



**మంగపేట,జూలై 24 (తెలంగాణ పత్రిక) :** రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు బుధవారంమంగపేట మండల కేంద్రం లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రి లో చికిత్స పొందిన 24మందికి వారికీ మందుల బిల్లు ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ )సుమారు 11లక్షల 86500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఈ కార్యక్రమంలోజిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, కారం రామ్ పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి, జులై 24 (తెలంగాణ పత్రిక) :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గురువారం నియోజకవర్గం సీనియర్ నాయకులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు
డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు ముఖ్య అతిదులుగా హాజరై కేక్ కట్ చేసి చెన్నారావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమ ఆనంద్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, పింగుల సామ్యూల్ ,కమల్ పాషా, నరుకుళ్ళ అప్పారావు, మానుకోట ప్రసాద్, కంటే అప్పారావు, గఫార్, మట్టా చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం చేతుల శుభ్రపరచుకోవడంపై అవగాహన కార్యక్రమం



**మల్లాపూర్ జూలై 24 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ :** మండలంలోని వివి రావు పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థిని విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో చేతుల హ్యాండ్ వాష్. పరిస రాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఎల్ హెచ్ పి శైలజ. ఏఎన్ఎం కోమల మాట్లాడుతూ చేతుల మీద ఉండే క్రిములు బ్యాక్టీరియా ఆహారం ద్వారా శరీరంలోకి ప్రవేశించి వివిధ రకాల వ్యాధులను కలిగిస్తాయని కాబట్టి చేతులను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఈ వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని అన్నారు చేతులను సబ్బు మరియు నీటితో కనీసం 20 సెకండ్లు పాటు శుభ్రంగా కడుక్కోవాలన్నారు చేతుల. పరిసర పరిశుభ్రత. ఆరోగ్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి జలపతి రెడ్డి. ఉపాధ్యాయ బృందం రాజశేఖర్. వెంకటరమణ. ఉమారాణి. ఆశ కార్యకర్త జమున రాణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యుత్ ఉప కేంద్రాల పనుల ప్రక్రియను వేగవంతం చేయండి

- విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ తో చర్చించిన ఎమ్మెల్యే



**నిర్మల్ జిల్లా బైంసా (లోకేశ్వరం) జులై 24 (తెలంగాణప పత్రిక):** విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సాలియా నాయక్ గురువారం ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ను బైంసా పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ నియోజకవర్గం లోని వివిధ విద్యుత్ సమస్యల గురించి ఆయనతో చర్చించారు. ఇటీవలే ప్రభుత్వం ముధోల్ నియోజకవర్గానికి మూడు విద్యుత్ ఉప కేంద్రాలను మంజూరు చేయడం జరిగిందని ప్రక్రియను వేగవంతం చేయాలని ఎస్.ఇ. కి సూచించారు. వర్షాలు కురుస్తున్న తరుణంలో విద్యుత్ సరాఫరాకు ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా వంగిన విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న విద్యుత్ తీగలు మర మ్మత్తులు చేయాలన్నారు. ప్రజానికానికి, మూగజీవాలకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట బైంసా విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ డిప్యూటీ ఇంజనీర్ ఆదిత్య పటేల్ ఉన్నారు.

# అమావాస్య పర్వదినం సందర్భంగా శ్రీబగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

- అమ్మవారి దగ్గరికి వచ్చిన భక్తులకు
- అన్నదాన కార్యక్రమం నిర్వహించినవారు
- పబ్బా రమేష్ గుప్త కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో



**శివ్వంపేట/ తెలంగాణ పత్రిక 23 :** అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో గురువారం అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు కమలేష్ పండిత్ చేతులమీదుగా బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. అమావాస్య పర్వదినం కావడంతో ఉమ్మడి తెలుగురాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం అమ్మవారి నామస్మరణతో మార్మోగిపోయింది.
లి పబ్బ రమేష్ గుప్త కుటుంబసభ్యుల అన్నదానం లి
అమావాస్య పర్వదిన సందర్బంగా అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరికి బగలాముఖీ శక్తిపీఠం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త, స్వరూప, పబ్బ మహేష్ గుప్త, స్వాతి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

# ఘనంగా అమ్మవారి పూజా కార్యక్రమాలు

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం:** గాజులరామారం డివిజన్, పరిధిలోని ఆలయ కమిటీ శ్రీరామ్ నగర్ (ఏ) లో గల శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ, నాగదేవత ఆలయం లో దేవేందర్ నగర్ పెద్దమ్మ అమ్మవారి ఆలయంలో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీరామ్ నగర్ ఏ ఆలయ చైర్మన్ నేమూరి సతీష్ గౌడ్, వైస్ చైర్మన్ నేమూరి రమేష్ గౌడ్, ఆలయ ధర్మకర్త నేమూరి నరేష్ గౌడ్, సలహాదారులు ఈశ్వరయ్య, బాలయ్య, లక్ష్మణ్ గౌడ్, జనరల్ సెక్రెటరీ నేమూరీ శ్రీనివాస్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ బీవీ రమణయ్య, అర్రస్ మహేష్ కుమార్ , అమర్ దేవేందర్ నగర్ ఆలయ కమిటీ సభ్యులు దుర్గయ్య మధు స్వామి రాజు మహేష్ హేమంత్ శ్రీకాంత్ తిమ్మప్ప సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**కోదాడ : జూలై 24 :** టిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల హయాం లో అన్ని రంగాలను రికార్డు స్థాయిలో అభివృద్ధి చేసిందని ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేసిందని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేశామని ప్రజలు ఇప్పటికే అవగతం చేసుకున్నారని పేర్కొన్నారు. స్థానికంలో నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక స్థానిక సంస్థలు. పిఎసిఎస్ తదితర ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు ఏకగ్రీవం చేసిన ఘనత మనదేనన్నారు. అన్ని వర్గాలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించే ందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి మెజార్టీ స్థానాలు గెలిపించుకోవడమే మాజీ మంత్రి కేటీఆర్ కు మనమిచ్చే పుట్టినరోజుకు మనమిచ్చే కానుక కానుకన్నారు. పార్టీలో లబ్ధి పొంది కాంగ్రెస్ లో చేరిన కొంతమంది స్వార్థపరుల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకల తయారైందని ఎందుకు పార్టీ మారామా అని తలలు బాదుకుంటున్నారని తెలిపారు. భవిష్య త్తులో జెండా మోసిన వారికి సము చిత ప్రాధాన్య లభిస్తుందని ఈ అంశ ంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేని వారికి ఓట్లు అడిగే అర్హత లేదని ఎక్కడికి అక్కడ కాంగ్రెస్ నేతలను నిలదీయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె. నయీమ్, మాజీ కౌన్సిలర్లు చంద్రశేఖర్ లలిత, వెంకట్, టిఆర్ఎస్ నాయకులు భూపాల్ రెడ్డి, చింత కవిత, భాగ్యమ్మ,కర్ల సుందర్ బాబు, ఇమ్రాన్ ఉపేందర్ కాసాని మల్లయ్య గౌడ్ ఉపేందర్ గౌడ్ శ్రీనివాస్ చలిగంటి వెంకట్ గోపాల్ దొంగరీ శ్రీనివాస్ రాజేష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.లికేటీఆర్ జన్మదిన వేడుకలు అమెరికాలో ఆస్టిన్ లో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను అమెరికాలోని ఆస్తిలో కోదాడ వాసి టిఆర్ఎస్ నేత జలగం సుధీర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్, పొన్నాల శ్రీనివాస్, వివేక్ రెడ్డి, శివ గౌడ్ రమేష్ గౌడ్ చరణ్ యాదగిరి అరుణ్ పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండల కేంద్రంలోనీ స్మశాన వాటికను పరిశీలించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ త్వరలో రహదారి సమస్యకు పరిష్కారం చేస్తాను







**గొల్లపల్లి జూలై 24 తెలంగాణ పత్రిక :** గొల్లపల్లి మండల కేంద్రంలో స్మశాన వాటికకు సరైన రహదారి లేక గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే శవాలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు దారి లేక మట్టిలోనూ, పొలాల్లోనూ మోసుకెళ్లే దుస్థితి నెలకొనగా, ఈ సమస్య పట్ల గత పదేళ్లుగా పాలనలో ఉన్న నేతలు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహ ంచారని స్థానికులు ఆరోపించారు.
ఈ నేప థ్యంలో గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గొల్లపల్లి మండ లాన్ని సందర్శించి సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానికనాయ కులు ,ప్రజాప్ర తినిధులు, గ్రామస్తులు, అధికా ులతో కలిసి స్మశాన వాటిక స్థితిని, రహదారి లేదని ఎదురయ్యే సమస్యలను వివరంగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూఒక గ్రామంలో స్మశాన వాటికకు కూడా రహదారి లేకపోవడం బాధాకరమని,ఇది మన పౌరుల మౌలిక హక్కులకు వ్యతిరేకమని,ఈ సమస్యను ఇకమీదట ఇలాగే వదిలిపెట్టే ప్రసక్తే లేదని,అవసరమైన నిధులు మంజూరు చేయించి, త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్, మార్కెట్ చైర్మన్ భీమసంతోష్, వైస్ ఛైర్మన్ పుర పాటి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ తాసిల్దార్ కటకం వరంధన్, ఎంపీడీవో రాంరెడ్డి,నాయకులు మార్కెట్ డైరెక్టర్ కొక్కుల జలంధర్, రాపల్లి గంగన్న, బుచ్చిరెడ్డి కార్యకర్తలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది -మంత్రి తుమ్మల

**తెలంగాణ పత్రిక: జులై 24 ఖమ్మం స్టాపర్ /వైరాబీ :** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో టి యు డబ్ల్యుజె ఐజేయు నాల్గవ జిల్లా మహాసభను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ ప్రారంబి ంచారు ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తుందని మంత్రి తుమ్మల అన్నారు జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని జర్నలిస్టుల వ్రాసే వార్తల వలన ప్రజా సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నా రు ప్రజాహితం కోసం పని చేసినప్పుడు కొంత ఇబ్బంది ఉంటుంది అయిన సరే వాటిని భరించక తప్పదని అన్నారురాజకీయాల్లో నాకు సంతృప్తి ఉంది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వల్లనే నేను రాజకీయాల్లోకి వచ్చాను జిల్లా అభివృద్దే లక్ష్యం గా పని చేస్తామని అన్నారు నేను సీఎం ల తో దెబ్బలాడి అభివృద్ధి చేస్తున్నాను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించి లక్షలాది ఎకరాలు సాగులోకి తీసుకొచ్చామని అన్నారు నా మార్గం సన్మార్గంప్రజాహితం కోసమే పని చేస్తున్నాను ఖనిజ వనరుల కేంద్రం ఖమ్మం జిల్లా అని అన్నారు ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే ఐ జేయు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ
జిల్లా అధ్యక్షు డు వనం వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు వైరా జర్నలిస్టులు పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు






**వాంకిడి జూలై 24 (తెలంగాణ పత్రిక):-** వాంకిడి మండల కేంద్రంలో గురువారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పిటిసి అజయ్ కుమార్, మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ జాబోరె పెంటయ్య, వాంకిడి మాజీ సర్పంచ్ బండే తుకారం, పార్టీ నాయకులు వినోద్, అశుతోష్, రాకేష్, సంతోష్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.

# డెంగ్యూ జ్వరంతో మృతి



**మంగపేట,జూలై 24 (తెలంగాణ పత్రిక) :** మండలంలో చేరుపెల్లి (కొత్తపేట)గ్రామంలో డెంగ్యూ జ్వరంతో వ్యక్తి మృతి కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం పూర్తి వివరాలు చేరుపెల్లి గ్రామానికి చెందిన ముత్తినేని సదశివారావు తండ్రి రాజయ్య వయస్సు 45 సంవత్సరాలు జ్వరంతో నాలుగు రోజుల నుండి ఒక ప్రయివేట్ ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటుండగా డెంగ్యూ జ్వరంతో ప్లేట్స్ లెట్స్ పడిపోయి లివర్ ఇన్ఫెక్షన్ కాగా కుటుంబసభ్యులు అత్యవసరంగా హన్మకొండ లో ఆదిత్య ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం అందించు చుండగా డెంగ్యూ జ్వరం విషమించి బుధవారం 23 తేదీన సుమారు అర్ధరాత్రి 2 గంటల సమయంలో మృత్యువాత పడ్డాడు విషయం తెలియగానే కుటుంబసభ్యులలో గ్రామంలో విషాదచాయాలు అలుముకున్నాయి మృతునికి భార్య శ్రావణి కూతురు అమృత ఉన్నారు.

## కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి షారుక్



**(తెలంగాణ పత్రిక జులై 24 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** ఈరోజు %దీ=వా% పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు స్థానిక ఖమ్మం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. %ఖు=% జన్మదిన వేడుకలలో షారుక్ %దీ=వా% పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మరి కొంతమంది పాల్గొన్నారు.ద

# వైరాలో జరిగే టీయూడబ్ల్యూజే (ఐజేయు) మహాసభకు తరలి వెళ్లిన తల్లాడ జర్నలిస్టులు

- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండి బహదూర్..



**తెలంగాణ పత్రిక తల్లాడ, జూలై, 24 :** వైరాలో జరిగే టియుడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా సభకు గురువారం తల్లాడలో జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ర్యాలీని తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి బహదూర్, గౌరవాధ్యక్షులు టీకే ప్రసన్నన్ ప్రారంభించారు. తొలుత జర్నలిస్టులు తల్లాడ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి.. ఐజేయు నాయకత్వం వర్ధిల్లాలి.. అంటూ నినాదాలు చేశారు. అనంతరం బైక్ ర్యాలీతో వైరాలో జరిగే సభలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బాధ్యులు దాసరి శ్రీనివాసరావు, సురేందర్ రెడ్డి, దేవబత్తిని సీతారాములు, గొడ్ల బాబురావు, ఇటుకల చలపతి గౌడ్, ఇనపనూరి కుటుంబరావు, విసనపల్లి శ్రీనివాస్, పిరోజ్, కొత్తపల్లి విజయ్, గొల్లమందల ప్రేమ్ కుమార్, కంపాటి రవి, నారపోగు ప్రసాద్, బోనాసీ శ్రీనివాసరావు, గొడ్ల నరసింహారావు, వేము విజయ్, రేగల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**నర్సంపేట జులై 24 తెలంగాణ పత్రిక :** దుగ్గొండిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు దుగ్గొండి మండల కేంద్రంలో గురువారం రోజు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సుఖినే రాజేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ లు, పాల్గొని కార్యకర్తల




మధ్య కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అల్పెరుగని పోరాటం చేసి తెలంగాణ పునర్నిర్మాణంలో పాల్పంచుకున్న కేటీఆర్ అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేశారని తెలిపారు. ఐటీ శాఖ మాజీ మంత్రి కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంగేటి అశోక్ కుమార్, పెండ్యాల రాజు, క్లస్టర్ ఇంచార్జిలు రంగారావు, శంకేసి కమలాకర్, మెరుగు రాంబాబు, మండల యూత్ ప్రెసిడెంట్ నాగనబోయిన తిరుపతి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,

# పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తే సహించేది లేదు

■ సైబర్ క్రైమ్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మంచిర్యాల జిల్లా, తుడుం జితేందర్, తెలంగాణ పత్రిక జులై 24:** శాంతి భద్రతల, నేరాల నియంత్రణ విషయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో అనుభవం, నిబద్ధత, క్రమశిక్షణ తో పనిచేయాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్. పోలీస్ అధికారులకు సూచించారు.నేరా సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు కమిషనరేట్ కార్యాలయములో అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గత ఆరు నెలల కాలంలో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ క్రైమ్స్ పై శ్రద్ద పెట్టాలి. ప్రజలు అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తు కు సిద్ధంగా ఉండాలి. ఇతర కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని, అనవసరమైన ఇష్యూ లలో ఎవ్వరిని పోలీస్ స్టేషన్ కు పిలిపించకూడదు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు తప్పక వీడియోగ్రాఫి తప్పక చేపించాలి. ఈ సాక్ష్యంలో వీడియో, ఫోటో గ్రాఫి అప్లోడ్ చేయాలి. అప్పుడు అవి నేరా దర్యాప్తు మరియు నిందితుల పై నేరా నిరూపణ లో బలమైన సాక్ష్యం అవుతుంది దానిని మార్చే అవకాశం ఎవ్వరికి ఉండదు అన్నారు. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజల తో మంచి సత్సంబంధాలు పెరుగుతాయి, ప్రజలకు అందుబాటులో ఉంటూ విషబుల్ గా ఉంటాం, ఆ ప్రాంతం లో ఉన్న సమస్యలు తెలుస్తాయి. కొత్త విషయాలు తెలుస్తాయి, సమస్యలు ముందే తెలిస్తే నేరం జరగకుండా, సమస్య పెద్దగా అవ్వకుండా ముందస్తు చర్యలు చేయవచ్చు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సీనియర్ పోలీస్ అధికారులు, సిబ్బంది అనుభవాలాను తెలుసుకోవడం, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ను మెరుగు పరుచుకోవడం, ఏదైనా సమస్య సమయంలో ఎలా ప్రవర్తించాలి, ఎలా కంట్రోల్ చేయాలి నూతన అధికారులకు, సిబ్బంది శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి టబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరంచాలని, దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, నేరాల నియంత్రణ కు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, సేవించడంపై నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు. పోలీస్ శాఖకు, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్ ఐపిఎస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, కమీషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సిసి హరీష్ పాల్గొన్నారు.

# గాంధారి మండలంలో సుడిగాలి పర్యటన చేసిన జిల్లా కలెక్టర్







**కామారెడ్డిజులై 24 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ గాంధారి మండలంలో విస్తృతంగా పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ తో పాటు ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి పాల్గొన్నారుతిప్పారం వాగుపై గల లో లెవెల్ బ్రిడ్జిని అధికారులతో కలిసి పరిశీలించారు. గత సంవత్సరం అధిక వర్షాలు కురిసినప్పుడు లో లెవల్ బ్రిడ్జి పై నుండి వరద నీరు ప్రవహించి రాకపోకలకు ఇబ్బంది అయినా దృశ్య ఈసారి ముందు జాగ్రత్తగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలపై అధికారులకు ఆదేశించారు. వాగులో ఉన్న చెత్త చెదారం, బురదను తొలగించి వాగులో పైనుండి వచ్చే వర్షం నీరు కిందికి సాఫీగా వెళ్లేలా చూడాలని అన్నారు. అదేవిధంగా అధికంగా వర్షాలు కురిసినప్పుడు జిల్లాలో గుర్తించిన 38 ప్రాంతాలు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 12 ప్రాంతాలు ఉన్నాయని వాటితో పాటు బ్రిడ్జిలు, రోడ్లపై నుండి వరద నీరు ప్రవహించే ప్రాంతాలను గుర్తించి ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేసి వాగులకు ఇరువైపులా బారికేడింగ్ చేయాలని అన్నారు. రెవెన్యూ పంచాయతీ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ పోలీస్ శాఖ వారు బృందం ఏర్పాటు చేసుకొని కోఆర్డినేషన్తో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారుగాంధారి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ఆకుల బాలయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలోపరిశీలించారు.పిల్లర్స్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయినందున మిగతా నిర్మాణం కూడా వేగవంతం చేయాలని లబ్ధిదారుకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఎక్కడ కూడా ఇసుక మరియు మొరం సమస్య లేదని ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యతగా ఇండ్లను నిర్మించుకొని త్వరగా గృహప్రవేశాలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను ప్రారంభించడానికి డబ్బులు ఇబ్బందిగా ఉన్న నిరుపేద లబ్ధిదారులకు ఐకెపి ద్వారా ముందస్తు రుణం అందించాలని లబ్ధిదారులు ఐకెపి గ్రూపులో లేకపోతే గ్రూపులో చేర్చి మరీ రుణాలను అందించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా జరిగేలా పర్యవేక్షించాలని హౌసింగ్ పీడీ విజయపాల్ రెడ్డి మరియు ఏఈ హౌసింగ్ స్వర్ణలతను ఆదేశించారుగాంధారి ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ రిజిస్టర్ ను, ఆసుపత్రిలో పారిశుద్ధ్యం తీరును పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు.ఈ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలు చేస్తున్నందుకు వైద్యాధికారులను అభినందించారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి గైనకాలజిస్ట్ డాక్టర్ ను నియమించినట్టు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇది వ్యాధులు అధికంగా వ్యాపించే సమయమని సాధారణంతో పోలిస్తే ఈ సమయంలో 20% అధికంగా రోగులు ఈ ఆస్పత్రికి వస్తున్నారు కాబట్టి వైద్యాధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సమయంలో జ్వరం వాంతులు విరేచనాలతో ఎక్కువమంది రోగులు వస్తారని అవసరమైన అన్ని మందులను ముందస్తు స్టాక్ పెట్టుకోవాలని అన్నారు. ఆస్పత్రి మరియు ఆస్పత్రి ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన వారికి రక్త మూత్ర పరీక్షలు నిర్వహించి వైద్యం అందించాలని అన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ను ఆసుపత్రికి అనుసంధానించి శుద్ధమైన నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ ఏఈ ని ఆదేశించారు, ఆస్పత్రి ఆవరణలో గల పిచ్చి మొక్కలను చెత్త చెత్తారం తొలగించి శుభ్రపరచాలని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించారు. టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా అదే విధంగా ఆసుపత్రి ఆవరణ చాలా విశాలంగా ఖాళీగా ఉన్నందున వెంటనే వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలను నాటి వాటి సంరక్షణ చేపట్టాలని ఎంపీడీవో రాజేశ్వర్ ను ఆదేశించారు.గాంధారి సామాజిక ఆసుపత్రిలో వైద్యులు, మందులు అందుబాటులో ఉన్నాయని ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని వైద్య సేవలు పొందాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ విజయలక్ష్మి, వైద్యులు సంగీత్ కుమార్, ప్రసన్న, సుదీప్ తదితరులు ఉన్నారు.జిల్లా కలెక్టర్ గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో కలిసి వనమహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటారు. కళాశాల ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వర్షపు నీటి గుంట నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాల మరమ్మత్తులు, పెయింటింగ్, విద్యుత్ మరమ్మతు, త్రాగునీరు ఏర్పాటు కోసం 22 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని వెంటనే వాటితో పనులు ప్రారంభించి నాణ్యతగా పనులు పూర్తి చేయాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అధిక సంఖ్యలో విద్యార్థులు అడ్మిషన్ పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కళాశాలకు వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు రావడానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం సరిగా లేదని విద్యార్థులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా విద్యార్థులు ఏయే గ్రామాల నుండి కాలేజీకి వస్తున్నారో వివరాలను అందించాలని కాలేజ్ ప్రిన్సిపాల్ గంగాధర్ ను ఆదేశించారు. టీఎస్ ఆర్టీసీ వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ జిల్లా అధికారి షేక్ సలాం, డిఆర్డీఓ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ గాంధారి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్టోర్ రూమ్ ను, మెనూ షార్టును పరిశీలించి ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని వేడివేడిగా వండి వడ్డించాలని విద్యాలయ ప్రత్యేక అధికారి శిల్పను ఆదేశించారు. వర్షాకాలం కాబట్టి విద్యాలయ ఆవరణలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలు ఉంటే పాములు తేళ్లు వచ్చే విద్యార్థులకు హాని చేసే అవకాశం ఉంటది కాబట్టి పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన ఉచిత విద్య భోజన వసతి ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు.చివరిగా మండలంలో గల రెవెన్యూ ఫారెస్ట్ వివాదంలో ఉన్న భూములను రెవెన్యూ మరియు ఫారెస్ట్ అధికారులతో కలిసి సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసుకొని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ రేణుక చౌహన్ ను ఆదేశించారు.

## ఆ ప్రక్రియ ఆపకపోతే బీహార్ ఎన్నికలను
## బహిష్కరిస్తాం తేజస్వియాదవ్ వార్నింగ్



**బీహార్:** అసెంబ్లీ ఎన్నికల కు కేవలం కొన్ని రోజుల ముందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరిస్తుండటంపై అభ్యంతరాలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. బీహార్‌లో, జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలు ఈసీ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. బీహార్ అసెంబ్లీ లో, పార్లమెంట్ ఉభయసభల్లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆర్జేడీ అగ్రనేత, బీహార్ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తేజస్వియాదవ్ మరోసారి ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా తన గళం వినిపించారు. గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పేరుతో అధికార బీజేపీ తమకు వ్యతిరేకంగా ఉన్న లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు.లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు వేసింది, మోదీని ప్రధానిగా ఎన్నుకున్నదని ఇప్పటి జాబితాలో ఉన్న ఓటర్లేనని, అప్పుడు కరెక్టుగా ఉన్న జాబితాకు ఇప్పుడు ఏమైందని తేజస్వి ప్రశ్నించారు. ఓటర్ల జాబితా సవరణపై ఎన్నికల సంఘం వెనక్కి తగ్గకపోతే తాము బీహార్ అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# కూలిన రష్యా విమానం



**రష్యా:** అదృశ్యమైన రష్యన్ ప్యాసింజర్ విమానం కుప్పకూలినట్లు తెలిసింది. 43 మంది ప్రయాణికులతో టిండా బయలుదేరిన ఏఎన్-24 విమానం చైనా సరిహద్దుల్లోని అముర్ ప్రాంతంలో కుప్పకూలింది. ప్రమాద సమయంలో విమానంలో 43 మంది ప్రయాణికులు, 6 మంది సిబ్బంది ఉన్నట్లు సమాచారం. రష్యాలోని అంగారా ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానం టిండా నగరానికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది.అంగారా ఎయిర్‌లైన్స్ ఏఎన్-24 విమానం.. చైనా బోర్డర్ సమీపంలోకి వెళ్లగానే ఉన్నట్టుండి తో సంబంధాలు కోల్పోయింది. టిండా చేరడానికి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉండగా.. ఈ ఘటన చోటు చేసుకుంది. విమానం అదృశ్యమవగానే అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే విమానం కోసం గాలింపు చర్యలు చేపట్టగా.. గమ్యస్థానానికి 15 కిలోమీటర్ల దూరంలో కూలిపోయినట్లు తెలిసింది. ఘటనా స్థలంలో మంటలు ఎగిసి పడుతున్నాయి ప్రమాద స్థలానికి చేరుకున్న రెస్క్యూ సిబ్బంది.. మంటలను అదుపు చేస్తున్నారు. విమానం ల్యాండింగ్ చేస్తుండగా వాతావరణం అనుకూలించలేదని తెలిసింది. రెండోసారి ప్రయత్నించే క్రమంలో రాడార్ నుంచి అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ప్రమాదంలో మొత్తం 49 మంది ఉండగా.. వారిలో 5 మంది చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఎంత మంది చనిపోయారనే వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. దీని వెనుక కుట్రకోణం ఏమైనా ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# హృదయ స్పందన రేటులో తేడాలు
## సీఎం స్టాలిన్ ఆరోగ్యంపై బులెటిన్ విడుదల



**చెన్నై:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఉదయం మార్నింగ్ వాక్ సమయంలో సీఎంకు తలతిరగడంతో కుటుంబ సభ్యులు అన్నా సలైలోని గ్రీమ్స్ రోడ్డులోని అపోలో హాస్పిటల్ కు తరలించారు. మూడు రోజులుగా సీఎం అక్కడే చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో సీఎం ఆరోగ్యంపై అపోలో వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. సీఎంకు నిర్వహించిన వైద్య పరీక్షల్లో హృదయ స్పందన రేటులో వేరియేషన్స్ కనిపించిందని పేర్కొన్నారు. వాటిని సరిచేసేందుకు చికిత్స చేసినట్లు వెల్లడించారు.'సీఎంకు గ్రీమ్స్ రోడ్డులోని అపోలో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించాం. ఈ పరీక్షల్లో సీఎం తలతిరుగుడుకు హృదయ స్పందన రేటులో కొన్ని తేడాలే కారణంగా తేలింది. దీనిని సరిచేసేందుకు ఇవాళ ఉదయం కార్డియాలజిస్ట్ డాక్టర్ జి. సెంగుట్టువేలు నేతృత్వంలోని వైద్య నిపుణుల బృందం సలహా మేరకు చికిత్స జరిగింది. ఈరోజు నిర్వహించిన యాంజియోగ్రామ్ పరీక్ష కూడా సాధారణమే. ప్రస్తుతం సీఎం క్షేమంగా ఉన్నారు. రెండు రోజుల్లో ఆయన తన సాధారణ విధులను తిరిగి ప్రారంభిస్తారు' అని అపోలో వైద్యులు బులెటిన్‌లో తెలిపారు.

# హిమాచల్ లోయలో పడిన బస్సు
## అయిదుగురు మృతి, 20 మందికి గాయాలు



**న్యూఢిల్లీ:** హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో ఇవాళ ఉదయం బస్సు ప్రమాదం జరిగింది. హెచ్‌ఆర్టీసీకి చెందిన బస్సు లోయలో పడింది. ఈ ప్రమాదంలో అయిదుగురు మృతిచెందగా, 20 మంది గాయపడ్డారు. సుమారు 25 మీటర్ల లోతుకు బస్సు దూసుకెళ్లింది. సర్కాఘాట్ నుంచి దుర్గాపూర్‌కు ఆ బస్సు వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. సర్కాఘాట్ పోలీసు స్టేషన్ పరిధిలో ప్రమాదం జరిగినట్లు మండి ఎస్పీ సాక్షీ వర్మ తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. అయిదుగురు మృతిచెందారు. గాయపడ్డవారిని సివిల్ ఆస్పత్రికి తరలించారు. క్రిటికల్‌గా ఉన్న ప్యాసింజెర్లను బిలాస్‌పూర్ ఎయిమ్స్‌కు తీసుకెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 31 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల కారణాలను ఇంకా వెల్లడించలేదు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతున్నది. అవసరమైన చర్యలు తీసుకుంటామని, బాధితుల సంఖ్యను వెల్లడించనున్నట్లు ఎస్పీ సాక్షీ వర్మ తెలిపారు.